Downloaded from https:// www.studiestoday.com

కర్నాటక ప్రభుత్వం

# సమాజ విజ్ఞానం

# Social Science

(పరిష్కృత ప్రతి)

7

ఏడవ తరగతి

## Seventh Standard

## భాగం – 1

©KTBS Not to be republished

కర్నాటక పాఠ్యపుస్తక సంఘం (రి)
100 అడుగుల రింగ్ రోడ్డు, బనశంకరి 3వ స్టేజి,
బెంగళూరు – 560 085.

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## Preface

The Textbook Society, Karnataka, has been engaged in producing new textbooks according to the new syllabi which in turn are designed on NCF - 2005 since June 2010. Textbooks are prepared in 12 languages; seven of them serve as the media of instruction. From Standard 1 to 4 there is the EVS, mathematics and 5th to 10th there are three core subjects, namely, mathematics, science and social science.

NCF - 2005 has a number of special features and they are:

- connecting knowledge to life activities.
- learning to shift from rote methods.
- enriching the curriculum beyond textbooks.
- learning experiences for the construction of knowledge.
- making examinations flexible and integrating them with classroom experiences.
- caring concerns within the democratic policy of the country.
- making education relevant to the present and future needs.
- softening the subject boundaries-integrated knowledge and the joy of learning.
- the child is the constructor of knowledge.

The new books are produced based on three fundamental approaches namely, Constructive approach, Spiral approach and Intergrated approach.

The learner is encouraged to think, engage in activities, master skills and competencies. The materials presented in these books are integrated with values. The new books are not examination oriented in their nature. On the other hand they help the learner in the all round development of his/her personality, thus help him/her become a healthy member of a healthy society and a productive citizen of this great country, India.

Mathematics is essential in the study of various subjects and in real life. NCF 2005 proposes moving away from complete calculations, construction of a framework of concepts, relate mathematics to real life experiences and cooperative learning. Many students have a maths phobia and in order to help them overcome this phobia, jokes, puzzles, riddles, stories and games have been included in textbooks. Each

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

concept is intoduced through an activity or an interesting story at the primary level. The contributions of great Indian mathematicians are mentioned at appropriate places.

We live in an age of Science and Technology. During the past five decades man has achieved great things and realized his dreams and reached pinnacle of glory. He has produced everything to make life comfortable. In the same way he has given himself to pleasures and reached the stage in which he seems to have forgotten basic sciences. We hope that at least a good number of young learners take to science in higher studies and become leading scientists and contribute their share to the existing stock of knowledge in order to make life prosperous. Ample opportunity has been given to learners to think, read, discuss and learn on their own with very little help from teachers. Learning is expected to be activity centered with the learners doing experiments, assignments and projects.

7th standard Social Science Textbook has been prepared based on the prescribed syllabus. And all the features of NCF 2005 and KCF 2007 have been included in the Text Book. This new Text Book has given importance to enhance the creativity of students by including activities. Many projects are included to help students to gain knowledge. This Text Book has been written in such a way that students need not memorise historical dates and other information.

The Textbook Society expresses grateful thanks to the Chairpersons, Writers, Scrutinisers, Artists, Staff of DIETs and CTEs and the Members of the Editorial Board and Printers in helping the Textbook Society in producing these textbooks.

**Prof. G.S. Mudambadithaya**
Co-ordinator
Curriculum Revision and Textbook Preparation
Karnataka Textbook Society®
Bengaluru, Karnataka.

**Nagendra Kumar**
Managing Director
Karnataka Textbook Society®
Bengaluru, Karnataka.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## Chairperson's Note

'Yesterday, today and tomorrow are inseparable parts of the present' so says great Allamaprabhu. History flows like an invisible river. Now and then it shows itself in its mortal and sometimes in an infinite form. It may appear as individuals, happening or in the form of certain values. The entire social fabric of the world is split into factions such as religions, colour, gender, language, the rich, the poor and raise its ugly heads in different identities. People have begun creating history of their own through various forms of conflicting details. As a result of this tendency history is not allowed to grow in all its true realities. Being a part of history, man has been trying to create new branches of this great tree of history. On the other hand history is like a chain in which every link represents a generation and these generations go on adding to the existing ones. As a result of this, we have to recognize that history has become a complex discipline. Basically history is a continuum. We can master our competence to understand History only by constant and deep study.

History is as vast as Time. In this book we deal with the continents of Asia, Europe and America. We have yet to study the various features of Africa, South America and Australia. A lot of research works have been going on in different fields of human endeavor and it is a challenge at least to give a bird's-eye-view of the results of these research works in our textbooks. Though we follow the spiral approach, our course becomes highly scientific and intricate.

The VII syllabus deals with Asia and Europe. We have made an earnest effort to acquaint the learners with the details of special geographical features of these continents. Indian History has been dealt with in greater detail keeping in mind the latest research findings in various aspects of history. As the syllabus is vast, naturally the pages have become more. It was a problem for writers to decide the depth and extent of details of the materials to be presented in the book.

We faced another problem while designing the book. It was how to present the sensitive issues such as religions, castes and gender. Ours is a multifaceted society. The learners at this level are sensitive to such issues. Therefore we have made a sincere and an objective effort to help learners realize the learning objectives to the best of our ability.

We would like to share the following points with classroom teachers

- The VII textbook is a continuation of V and VI standard textbooks. Therefore teachers have to keep in mind the portions covered in classes V and VI
- Portion to be covered is indicated using icons at the beginning and end of each chapter. Information given in the boxes is not to be tested in the examination. Box items come under the 'going beyond the syllabus', part of the curricular.
- At the beginning of each chapter a list of competencies to be master by the studentis given. It is for the guidance of teachers. They have to see that learners have to master the competencies.
- Teachers are expected to bring to the notice of the chief coordinator, the good points and deficiencies well in time so that deficiencies may be set right in the next edition of the textbook. We welcome such suggestions from parents as well.
- Our grateful thanks to all those who have helped us in preparing this textbook.

**Dr. Aswathanarayana**
Chairperson
Textbook Preparation Committee

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## Textbook Committee

**Chairperson** : ***Dr. Aswathanarayana,*** Associate Professor, History Dept., Gnanabharathi Campus Bengaluru Universcity , Bengaluru 560056.

**Members** : ***Sri M.N. Katti,*** Lecturer In Geography, Govt P.U. College, B.P.Vadiya Road, Basavanagudi, Bengaluru-560026

***Sri N. Ningaraju,*** Lecturer, Govt P.U.College, Yalahanka, Bengaluru

***Sri Y. Ramakrishna Rao,*** Lecturer In Political Science, Govt. P.U.College, Ermalu Bada Post, Udupi Dist-574119

***Sri S.B. Kadakoladavar,*** Asst. Teacher, Vidyaranya P.U. College,High School Section, Dharawad-1

***Smt K.V. Shilpa,*** Asst. Teacher, Higher Primary School, Channaiahna Kote, Viraj Pet Taluq, Madikeri(D)

**Artist** : ***Sri Taranath Kairangal,*** Drawing Teacher, Govt. High School, Manchikolnad, Bantwal Tq. D.K. Dist.

**Scrutinizers** : ***Sri Raghavendra Prabhu M.,*** Associate Professor, History (Retd.), Dambel, Ashoknagar, Mangaluru.

***Sri K.R. Manjunath,*** Principal, M.E.S. P.U.College, T.T.M Layout,Bengaluru

**Editorial Committee** : ***Dr. M.V.Srinivas,*** Professor of History (Retd.), H.Road, Rajarajeshwarinagar, Bengaluru.

***Dr. R.L.M. Patil,*** Professor of Political Science (Retd.). 1105 Poornaprajnanagar, Uttarahalli, Bengaluru.

***Dr. Eshwarappa,*** Head of Dept. of Geography, Bengaluru University, Bengaluru.

**Telugu Translation Committee** : ***Sri G. Ravindra Reddy.,*** HM., Govt. Telugu H.P.S. OPH Road, Shivajinagar, Bengaluru.

***Sri B. Sreeramulu,*** A.M., Govt Telugu High School, Doddaballapur, Bengaluru Rural (Dist).

***Sri V. Chiranjeevi,*** A.M., Govt Telugu H.P.S. OPH Road, Shivajinagar, Bengaluru.

**Chief Co-ordinator** : ***Prof. G.S. Mudambadithaya,*** Co-ordinator, Curriculum Revision and Textbook Preparation, Karnataka Textbook Society, Bengaluru.

**Guidance** : ***Sri Nagendra Kumar*** Managing Director, Karnataka Textbook Society, Bengaluru.

***Smt C. Nagamani,*** Deputy Director, Karnataka Textbook Society, Bengaluru.

**Programme Co-ordinator** : ***Smt S.N. Leelavathi,*** Senior Asst. Director, Karnataka Textbook Society, Bengaluru.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## Textbook Revision Committee

**Chairman-in-Chief :**

**Prof. Baraguru Ramachandrappa**

State Textbook Revision Committee, Karnataka Textbook Society, Bengaluru.

**Chairperson :**

**Dr. T.R. Chandrashekar**

Consultant, 4th Finance Commission, 3rd Floor, Kaneuja Bhavan, Race course Road, Bengaluru-1.

**Members :**

**Dr. Basavaraj**

Assistant Professor (Department of Political Science) University of Tumakuru, Tumakuru.

**Dr. N.R. Hadapada**

Lecturer in Geography, Sri Channabasaveshwara Pre-university College, B. Aralikatte, Hubballi Taluk, Dharwad District.

**Sri. H.G. Rajesh**

Lecturer, Govt. Pre-university College, Dodderi, Bengaluru South Taluk.

**Sri. P.M. Kaginkar**

Assistant Master, Govt. High School, Changavara, Sira Taluk, Tumakuru District.

**Smt. Rajalakshmi. S.**

Assistant Mistress
Govt. Pre-university College (High School Section), Srirampuram, Bengaluru North District.

**Smt. Shahina Begum**

Assistant Mistress
Stree Samaja, Sheshadripuram Highschool, Bengaluru North District.

**Artist :**

**Sri. D.N. Venkatesh**

Drawing Teacher, GHS, Uramara, Kasalagere, Mandya District.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## High Power Revision Committee

**Dr. M.S. Talwar**
#777, 'Jenugudu'
5th Block, Banashankari 6th Stage,
Metkalpalya, Bengaluru-60.

**Dr. Amaresh Yatagal,**
Assistant Professor,
Dept. of History and Archaeology,
Rani channamma University,
P.G. Centre, Toravi, Vijayapura - 586105

**Dr. N. Nandeeshwara**
Principal
S.M.R. P.U College,
Kallambella, Sira Taluk,
Tumakuru Dist - 572125.

**Sri. Manjunath Ayli**
History Lecturer,
Government Pre-University College,
Police Colony, Raichur - 584101.

## Telugu Translation Committee

**Sri G. Ravindra Reddy**
A.M., Govt. Telugu and Kannada H.P.S.
OPH Road, Shivajinagar, Bengaluru.

**Smt. R.S. Usharani,**
H.M., Govt. Telugu and Kannada H.P.S.
OPH Road, Shivajinagar, Bengaluru.

**Smt. T. Parijatha Pushpam**
A.M., Govt. Telugu H.P.S.
Marphi Town, Halasuru, Bengaluru.

**Smt. V. Kavitha,**
A.M., Govt. Telugu H.P.S.
Marphi Town, Halasuru, Bengaluru.

©KTBS Not to be republished

## Chief Advisors :

**Sri. Narasimhaiah**
Managing Director,
Karnataka Textbook Society,
Bengaluru.

**Smt. C. Nagamani**
Deputy Director,
Karnataka Textbook Society,
Bengaluru.

**Programme Co-ordinator :**

**Smt. S. N. Leelavathi**

Senior Asst. Director,
Karnataka Textbook Society,
Bengaluru.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## About the Revision of Textbooks

Honourable Chief Minister Sri Siddaramaiah who is also the Finance Minister of Karnataka, in his response to the public opinion about the new textbooks from standard I to X, announced, in his 2014-15 budget speech of constituting an expert-committee, to look into the matter. He also spoke of the basic expectations there in, which the textbook experts should follow: "The textbooks should aim at inculcating social equality, moral values, development of personality, scientific temper, critical acumen, secularism and the sense of national commitment", he said.

Later, for the revision of the textbooks from class I to X, the Department of Education constituted twenty seven committees and passed an order on 24-11-2014. The committees so constituted were subject and class-wise and were in accordance with the standards prescribed. Teachers who are experts in matters of subjects and syllabi were in the committees.

There were already many complaints, and analyses about the textbooks. So, a freehand was given in the order dated 24-11-2014 to the responsible committees to examine and review text and even to prepare new text and revise if necessary. Eventually, a new order was passed on 19-9-2015 which also gave freedom even to re-write the textbooks if necessary. In the same order, it was said that the completely revised textbooks could be put to force from 2017-18 instead of 2016-17.

Many self inspired individuals and institutions, listing out the wrong information and mistakes there in the text, had sent them to the Education Minister and to the Textbook Society. They were rectified. Before rectification we had exchanged ideas by arranging debates. Discussions had taken place with Primary and Secondary Education Teachers' Associations. Questionnaires were administered among teachers to pool up opinions. Separate meetings were held with teachers, subject inspectors and DIET Principals. Analytical opinions had been collected. To the subject experts of science, social science, mathematics and languages, textbooks were sent in advance and later meetings were held for discussions. Women associations and science related organisations were also invited for discussions. Thus, on the basis of inputs received from various sources, the textbooks have been revised where ever necessary.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

Another important aspect has to be shared here. We constituted three expert committees. They were constituted to make suggestions after making a comparative study of the texts of science, mathematics and social science subjects of central schools (NCERT), along with state textbooks. Thus, the state text books have been enriched based on the comparative analysis and suggestions made by the experts. The state textbooks have been guarded not to go lower in standards than the textbooks of central schools. Besides, these textbooks have been examined along side with the textbooks of Andhra Pradesh, Kerala, Tamil Nadu and Maharashtra states.

Another clarification has to be given here. Whatever we have done in the committees is only revision, it is not the total preparation of the textbooks. Therefore, the structure of the already prepared textbooks have in no way been affected or distorted. They have only been revised in the background of gender equality, regional representation, national integrity, equality and social harmony. While doing so, the curriculum frames of both central and state have not been transgressed. Besides, the aspirations of the constitution are incorporated carefully. Further, the reviews of the committees were once given to higher expert committees for examination and their opinions have been inculcated into the textbooks.

Finally, we express our grateful thanks to those who strived in all those 27 committees with complete dedication and also to those who served in higher committees. At the same time, we thank all the supervising officers of the Textbook Society, who sincerely worked hard in forming the committees and managed to see the task reach it's logical completion. We thank all the members of the staff who co-operated in this venture. Our thanks are also to the subject experts and to the associations who gave valuable suggestions.

©KTBS Not to be republished

**Narasimhaiah**
Managing Director
Karnataka Textbook Society (R)
Bengaluru.

**Prof. Baraguru Ramachandrappa**
Chairman-in-Chief
State Textbook Revision Committee (R)
Bengaluru.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## విషయ సూచిక

### భాగం – 1


| క్ర.సం. | అధ్యాయం పేరు | పుట సంఖ్య |
|---|---|---|
| | **చరిత్ర** | |
| 1 | విజయనగర సామ్రాజ్యం | 1 |
| 2 | బహమని ఆదిల్ షాహీలు | 13 |
| 3 | భక్తి మార్గాలు మరియు సూఫి పరంపరలు | 27 |
| 4 | నాయకులు, పాలేగార్లు (సామంతులు) మరియు నాడ ప్రభువులు | 37 |
| 5 | మైసూరు ఒడెయార్లు | 45 |
| 6 | ఢిల్లీ సుల్తానులు | 59 |
| 7 | మొగల్ సామ్రాజ్యం | 66 |
| 8 | మరాఠులు | 73 |
| | **పౌరనీతి** | |
| 9 | మనరాజ్యాంగం | 76 |
| 10 | ప్రాథమిక హక్కులు మరియు విధులు | 82 |
| 11 | రాష్ట్ర నిర్దేశనా సూత్రాలు | 89 |
| | **భూగోళ శాస్త్రం** | |
| 12 | ఉత్తర అమెరికా – పశ్చిమ బయళ్ళ ప్రదేశం | 94 |
| 13 | దక్షిణ అమెరికా – ఆండీస్‌ల ప్రదేశం | 116 |


©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



| పాఠం 1 | విజయనగర సామ్రాజ్యం |
| --- | --- |

## పాఠం పరిచయం

13 వ శతాబ్ధంలో డిల్లీ సుల్తాన్ అయిన అల్లా ఉద్దీన్ ఖిల్జీ దక్షిణ భారత దేశం పై దండయాత్ర ప్రారంభించి 14 వ శతాబ్ధం వరకు ముందుకు సాగించాడు దీని వలన దక్షిణ భారత దేశంలో దేవగిరి యాదవులు, ద్వార సముద్ర హొయ్సళులు, వరంగల్ కాకతీయులు, మధుర పాండ్యులు మొదలగు రాజకుటుంబాలన్నీ అల్లా ఉద్దీన్ ఖిల్జీ దాడులకు నశించాయి ఇలాంటి సన్నివేశాలు విజయనగర సామ్రాజ్య స్థాపనకు నాంది పలికాయి ఇది మూడు శతాబ్ధాల వరకు దృఢంగా నిలిచింది.

ఈ పాఠంలో విజయనగర సామ్రాజ్య వంశాలు, పరిపాలించిన రాజుల గురించి వివరించారు. ఈ రాజుల రాజకీయం, సమాజిక, ఆర్థిక, సాహిత్యం, కళలు మరియు వాస్తుశిల్పాలు మొదలైన వాటి గురించి, వాటి సేవలను చర్చించబడింది. అంతేకాక మతాల కారణంగా ప్రారంభ మైన తాళికోట (రక్కస తంగడి) యుద్ధం దాని పరిణామాలను ఇందులో వివరించబడింది.

## సామర్థ్యాలు

1] విజయనగర రాజుల సాధనలను అర్థం చేసుకోవడం.

2] విజయనగర రాజుల కాలంనాటి పరిపాలన, సామాజిక స్థితి, ఆర్థిక స్థితి, సాహిత్యం మొదలైనవి అవగాహన చేసుకోవడం.

3] విజయనగర కాలంలోని కళ, వాస్తుశిల్పాల స్వరూపాన్ని అర్థం చేసుకోవడం.

4] విజయనగర రాజులు అనుసరించిన మత సామరస్యాలను తెలుసుకోవడం.

5] భూపటంలో విజయనగర సామ్రాజ్య సరిహద్దులు మరియు ప్రముఖ స్థలాలను గుర్తించడం.

©KTBS Not to be republished

విజయనగర సామ్రాజ్యం సంగమ వంశ పుత్రులైన హరిహర, బుక్కరాయ, కంపణ, మారప్ప మరియు ముద్దప్పల నుండి క్రీ.శ. 1336 లో తుంగభద్రా నది దక్షిణ తీరాన స్థాపించబడింది. బళ్ళారి జిల్లాలోని హంపి వారి రాజధాని, వరాహము రాజముద్ర గా ఉండేది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



రాజముద్ర వరాహం

©KTBS Not to be republished

క్రీ.శ. 1336 నుండి 1646 వరకు పరిపాలించిన విజయనగర సామ్రాజ్యాన్ని సంగమ వంశస్థులు (క్రీ.శ 1336-1485), సాళువ వంశస్థులు (క్రీ.శ. 1485 - 1505), తుళువ వంశస్థులు (క్రీ.శ. 1505-1567), అరవీడు వంశస్థులు (క్రీ.శ 1570-1646) అనే నాలుగు వంశాలు పాలించాయి.

## సంగమ వంశం (క్రీ.శ 1336-1485)

**హరిహర, బుక్కరాయలు** : హరిహర (క్రీ.శ 1336-57) ఈ వంశానికి మొదటి రాజు. ఇతడు తుంగభద్రా నది ప్రదేశంమీద పట్టు సాధించాడు తన రాజ్యాన్ని పశ్చిమంలో కొంకణ్ తీర ప్రదేశం వరకు తూర్పున నెల్లూరు మరియు కడప వరకు, ఉత్తరంలో కృష్ణానది వరకు, దక్షిణంలో కావేరి నది వరకు విస్తరింపచేశాడు. ఈ విధంగా ఆరంభంలోనే రాజ్యానికి భద్రమైన పునాది వేశాడు.

హరిహరకు పుత్ర సంతానం లేని కారణంగా అతని మరణం తరువాత సహోదరుడయిన బుక్కరాయలు (క్రీ.శ 1357 - 1377) అధికారానికి వచ్చాడు. అతని కాలంలో మదురై సుల్తాన్‌లను ఓడించిన బుక్కరాయల పుత్రుడు కంపణుడు సామ్రాజ్యాన్ని విస్తరించాడు ఈ దిగ్విజయాన్ని కంపణుని రాణి గంగాదేవి రచించిన 'మధురవిజయం' అనే సంస్కృత గ్రంథంలో వివరించబడింది బుక్కరాయలు కోండవీటి రెడ్లను ఓడించి పెనుకొండ. ప్రాంతాన్ని బుక్కరాయలు విజయనగరం లో చేర్చాడు ఇతడు జైనులు మరియు శ్రీవైష్ణవుల మధ్య ఏర్పడిన మత కలహాలను పరిష్కరించి సర్వమత సమానత్వ ధర్మాన్ని పాటించాడని క్రీ.శ 1368 లో ఏర్పడిన శ్రావణ బెళగొళ శాసనం వివరిస్తోంది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

బుక్కరాయల అనంతరం రెండవ హరిహర (క్రీ.శ 1377-1404) ఇమ్మడి బుక్క, ఇమ్మడి విరుపాక్ష (క్రీ.శ 1404-1406) ఒకటవ దేవరాయలు (క్రీ.శ 1406-1422), వీర విజయరాయలు (క్రీ.శ 1422 - 1424) పాలించారు.

## రెండవ (ప్రౌఢ) దేవరాయలు (క్రీ.శ. 1424 - 1446)

సంగమ వంశంలో మిక్కిలి ప్రసిద్ధి చెందిన రాజు. ఇతని పరిపాలన విజయనగరంలో ప్రముఖ కాలం. అధికారానికి వచ్చాక నిపుణులైన బిలుగారులను (బాణం వేయుటలో ప్రవీణులు) గుర్రపుస్వారి చేయు ప్రవీణు లైన ముస్లింలను సైన్యం లో చేర్చుకున్నాడు. ఈ సైన్య సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లోని కొండవీడు ప్రదేశపు రెడ్డి నాయకులను ఓడించాడు బహమని సుల్తాన్ అహ్మద్ షా తో యుద్ధం చేసి ప్రసిద్ధ మైన ముదుగళ్ కోట, రాయచూరు మరియు బంకాపురం లను రక్షించాడు. ఇతని వీర సేనాని అయిన లక్కణ్ణ దండేశ్ కేరళ, శ్రీలంక రాజుల పై విజయం సాధించి, వారి నుండి కప్పం, కానుకలను సేకరించాడు.

సర్వమత సహిష్ణుడైన ప్రౌఢ దేవరాయలు రాజధానిలో జైన, వైష్ణవ దేవాలయాలను నిర్మించాడు. అతేకాక మసీదులను నిర్మించడానికి అవకాశం కల్పించాడు. ఇతని ఆస్థానంలో తెలుగుకవి శ్రీనాథుడు, సంస్కృత విద్వాంసుడైన డిండిమ మరియు కన్నడ కవి, మంత్రియైన లక్కణ్ణ దండేశుడు మొదలగువారు ఆశ్రయం పొందారు. ప్రౌఢ దేవరాయల కాలంలో వీరశైవ మతం పునరుజ్జీవనం పొందింది.

> పర్షియాదేశ రాయబారి అబ్దుల్ రజాక్ ప్రౌఢదేవరాయల కాలంలో 'విజయనగరాన్ని సందర్శించి "విజయనగరం లాంటి సుసంపన్నమైన రాజధాని నాకన్నులతో మొదటి సారి చూస్తున్నాను. నగరానికి ఏడు కోటల ఆవరణం ఉంది రాయల సైన్యం లక్షల సంఖ్య లో ఉండేది'' అని వర్ణించారు.

ప్రౌఢ దేవరాయల కు'గజవేంటెగార', ' చతు సముద్రాధీశ్వర', 'అరిరాయవిభాడ' అని బిరుదులు ఉన్నాయి క్రీ.శ 1446 లో ప్రౌఢ దేవరాయలు మరణానంతరం అతని కుమారుడైన మలికార్జున (క్రీ.శ 1446-1465) 3వ విరుపాక్షుడు (క్రీ.శ 1365-1385) రు పరిపాలించారు. వీరు బలహీనులు కావడం వలన బలవంతుడయిన సేనానాయకుడు సాళువ నరసింహుడు రాజధానిని వశపరచుకొన్నాడు, దీనివలన సంగమ వంశ పరిపాలన క్రీ.శ 1485 లో అంతమైంది.



©KTBS Not to be republished

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

### సాళువ వంశం (క్రీ.శ 1485-1505)

క్రీ.శ 1485 లో అధికారంలోనికి వచ్చిన సాళువ నరసింహుడు 6 సంవత్సరాలు పరిపాలన చేసి క్రీ.శ 1491 లో మరణించాడు అప్పుడు అతని పిల్లలు చిన్నవాళ్ళు కావడం వలన క్రీ.శ 1491 నుండి క్రీ.శ 1503 వరకు పరిపాలన తుళువ నరసనాయకుడు అనే సేనానాయకుడి రక్షణలో జరిగింది.

### తుళువ వంశం (క్రీ.శ 1505 - 1567)

క్రీ.శ 1505 లో తుళువ నరసనాయకుని కుమారుడైన వీర నరసింహుడు తుళువ వంశం పరిపాలన మొదలైంది ఇతను 1509 లో మరణం పొందిన అనంతరం అతని సోదరుడైన శ్రీ కృష్ణదేవరాయలు అధికారంలోనికి వచ్చాడు.

### శ్రీ కృష్ణదేవరాయలు (క్రీ.శ 1509-1529)

శ్రీ కృష్ణదేవరాయలు విజయనగర చక్రవర్తుల లో చాలా ప్రసిద్ధ చెందిన రాజు అతడు అధికారంలోనికి వచ్చిన క్రొత్తలో అనేక తిరుగుబాట్లు ఎదుర్కొనాల్సివచ్చింది.

**శ్రీ కృష్ణదేవరాయలు ఎనలేని పరాక్రమశాలి చతురంగ బలాలను నడిపించే మహాదండనాయకుడు, రాజకీయ నిపుణుడు అన్ని యుద్ధాలలో గెలిచి దక్షిణంలో విజయనగర సామ్రాజ్యంను విస్తరించాడని చరిత్రకారుడు రాబర్ట్ సివెల్ చెప్పాడు.**


క్రీ.శ 1510లో ఉమ్మత్తూరు పాలేగారుడు గంగారాజును ఓడించి, శివనసముద్రం కోటను వశపరచుకొన్నాడు అనంతరం రాయచూరు కోటను గెలుచుకొన్నాడు బీజాపూర సుల్తాన్ నుండి గోవాను వశపరచుకొనుటరు పోర్చుగీసు వాళ్ళకు సహాయం చేశాడు. క్రీ.శ 1513లో ఉదయగిరి కోటను క్రీ.శ 1518 కళింగ రాజు గజపతి ప్రతాపరుద్రున్ని ఓడించి, రాజధాని కటక్‌ను వశపరచుకొన్నాడు. అలాగే గజపతి కుమార్తె అయిన జగన్మోహినిని వివాహం చేసుకొన్నాడు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

క్రీ.శ 1522 లో ఆదిల్ షాహి రాజు ఇస్మాయిల్ ఆదిల్‌ఖాన్ నుండి రాయచూరును వశపరచుకొన్నాడు అనంతరం కలబురగి బీదర్ కోటలను వశపరచుకొన్నాడు శ్రీకృష్ణ దేవరాయలు బహమని రాజ్య ప్రధాని బంధించిన రాజు పుత్రున్ని బీదర్‌లో విడిపించి బహమని సింహాసనం మీద కూర్చోచెట్టాడు దానికొరకు శ్రీ కృష్ణ దేవరాయలు"యవన రాజ్య ప్రతిష్టాపనాచార్యుడు" అనే బిరుదును ధరించాడు క్రీ.శ 1529 లో శ్రీ కృష్ణదేవరాయలు మరణించే నాటికి సామ్రాజ్యం నాలుగు దిక్కులలో విస్తరించి వుండేది, ఇతని ఆస్థానానికి వెళ్ళిన డొమింగొ పెయస్ "శ్రీ కృష్ణదేవరాయలు సౌమ్య స్వభావ వ్యక్తిత్వం కలిగి దృఢమైనవాడని" కీర్తించారు.

## విజయనగర సామ్రాజ్య పతనం

శ్రీ కృష్ణదేవరాయల తరువాత అచ్యుత రాయలు (క్రీ.శ 1530-1542) మరియు సదాశివరాయలు (క్రీ.శ 1543 -1565) పరిపాలించారు సదాశివరాయలు చిన్నవాడు కావడం వలన పరిపాలన జవాబ్దారి శ్రీ కృష్ణదేవరాయల అల్లుడు అరవీడు వంశపు రామరాయలు వహించుకొన్నాడు ఇతని పరిపాలనలో చేసిన యుద్ధాలు సామ్రాజ్య గౌరవమును పెంచినప్పటికీ, ఇది విజయనగరానికి అనేక శత్రువులను సృష్టించడానికి కారణమయింది.

దక్కన్ సుల్తాను రాజ్యాలు అప్పుడప్పుడు చేసి దాడులకు ప్రతీకారంగా రామరాయలు విజయపురం మరియు గోల్కొండ రాజ్యాం ప్రదేశాలను వశపరుచుకోవడం యుద్ధానికి దారి తీసింది. విజయనగర సామ్రాజ్యాభివృద్ధితో కూడిన సంపదలపై పగ, ద్వేషాలు పెంచుకొన్న దక్కన్ సుల్తానులు మతం పేరు తో తమ రాజకీయ భిన్నాభిప్రాయాలను మరచి ఏకమయ్యారు.

క్రీ.శ 1565 జనవరి 23 న దఖ్ఖన్ సుల్తానుల కూటమి సైన్యానికి మరియు విజయనగరం సైన్యానికి కృష్ణానది తీరంలో నడిచిన రక్కస తంగడి యుద్ధంలో రామరాయలు హత్యచేయబడ్డాడు విజయం సాధించిన దక్కన్ సుల్తానుల సైన్యాలు విజయోత్సాహంతో సిరిసంపదలతో కూడిన విజయనగర సంపదను కొల్లగొట్టారు రణరంగం నుండి పరారు అయిన రామరాయల పిల్లలైన తిరుమల మరియు వెంకట పెనుకొండకు పారిపోయారు. తరువాత పెనుకొండ చంద్రగిరి చివరిలో వెల్లూరులను రాజధానిని చేసుకొన్న అరవీడు వంశస్థులు క్రీ.శ 1570 నుండి 1646 వరకు పరిపాలించారు ఈ యుద్ధం పరిణామం వల్ల కర్ణాటక లోని మైసూరు, కెళది, చిత్రదుర్గ, యలహంక మరియు సురపురం మొదలైన నాయకులు మరియు పరిపాలకులు స్వతంత్రులైనారు.

## విజయనగర సామ్రాజ్య సాంస్కృతిక సేవలు

**పరిపాలన :** విజయనగర సామ్రాజ్యం బలమైన కేంద్ర పరిపాలన పొంది, వికేంద్రీకృత అధికారపద్ధతి పొందివుండేది పరిపాలనలో రాజుకు సహాయంగా వివిధ మంత్రులు వివిధ ప్రాంతాల నాయకులు ఉండేవారు. పరిపాలనను దృష్టి లో ఉంచుకొని సామ్రాజ్యాన్ని, ప్రాంత్యాలుగా, ప్రాంత్యాలను రాష్ట్రాలుగా, రాష్ట్రాలను నగరాలుగా నగరాలను పల్లెల సమూహాలుగా విభజించారు. రాజ్యాలకు రాజప్రతినిధులు గ్రామాలలో వంశపారంపర్యంగా వచ్చిన అధికారులు పరిపాలనను నిర్వహించేవారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

రాజు న్యాయ వ్యవస్థ పూర్తి అధికారం పొందివుండేవాడు ప్రాంత్యాలలో ప్రాంత్యాధికారి న్యాయ తీర్మానం చేసేవాడు, ప్రముఖ ఆదాయం భూమి పన్ను 1/6 వంతు సంగ్రహించేవారు. దీనితోపాటు వాణిజ్య పన్ను, వృత్తి పన్ను, రోడ్డుపన్ను, సంతపన్ను ఎగుమతి దిగుమతిపన్ను సామంతుల నుంచి వచ్చే కానుకలు రాజ్యానికి వచ్చే ఇతర ఆదాయ మార్గాలు.

విజయనగర కాలంలో కాల్దళం, అశ్వదళం, గజదళం, మరియు ఫిరంగి సైన్యం ప్రముఖ భాగాలు అరబ్ దేశాల గుర్రాలు విజయనగర సైన్యంలో మిక్కిలి ఆకర్షణీయంగా వుండేవి.

**సామాజిక స్థితి** విజయనగర కాలపు సమాజంలో బాల్యవివాహాలు, సతీసహగమన పద్ధతి మరియు దేవదాసి పద్ధతులు రూఢీలో ఉండేవి సామాన్యంగా ఒక భార్యతో కూడిన పద్ధతి వాడుకలో వున్ననూ రాజులు, ధనికులు బహుభార్యత్వం అనుసరించేవారు. స్త్రీలకు గౌరవం ఇచ్చేవారు దీపావళి, దసరా పండుగలు మిక్కిలి వైభవంగా జరిపేవారు దసరా పండుగ రాజాశ్రయంలో జరిపేవారు.

**ఆర్థిక వ్యవస్థ** : వ్యవసాయం ముఖ్య వృత్తి, వరి, జొన్న, చెరకు, ప్రత్తిముఖ్యమైన పంటలు విజయనగర రాజులు బావులు కట్టలు, చెరువులు నిర్మించడం ద్వారా వ్యవసాయం, నీటి పారుదలకు ప్రోత్సహించారు విదేశాలతో వాణిజ్య సంబంధాలు పెట్టుకొన్నందునవరి, పత్తి, బట్టలు, ఇనుము, వజ్రాలు, చక్కెర, కస్తూరి, శ్రీగంధం, సాంబారు పదార్థాలు మొదలైనవి ఎగుమతి చేసేవారు గుర్రాలు పట్టుబట్టలు, మఖమల్ బట్టలు, దిగుమతి చేసుకొనేవారు విజయనగరం వజ్రాల వ్యాపారానికి అంతర్జాతీయ వ్యాపార కేంద్రంగా వుండేది. బట్టలు నేయుట ప్రముఖమైన చేనేత పరిశ్రమ. భట్కళ, హొన్నావర, మంగళూరులు ప్రముఖ ఓడ రేవు పట్టణాలు, హొన్ను లేదా వరాహం బొమ్మఉన్న బంగారు నాణేలు ఉండేవి. నాణేల మీద దేవుళ్ళ చిత్రాలుండేవి.

**సాహిత్యం** : విజయనగర రాజుల కాలంలో సంస్కృతం, తెలుగు, కన్నడ భాషా సాహిత్యం విశేషంగా అభివృద్ధి చెందింది. సంస్కృత భాషలో విద్యారణ్ణుడు 'శంకర విజయం' మరియు 'సర్వ ధర్శన సంగ్రహం' గ్రంథాలు రచించారు. ఇతని సోదరుడైన నారాయణాచార్యుడు 'వేదార్థ ప్రకాశ' మరియు 'ఆయుర్వేద సుధానిది', గ్రంథాలను రచించారు విజయనగర రాజులు మరియు పరివారం కూడ సాహిత్యం రచించారు వాళ్ళలో గంగాదేవి 'మధురా విజయం' అనే గ్రంథాన్ని ప్రౌఢ దేవరాయలు మహా నాటకం 'సుధానిధి', శ్రీ కృష్ణదేవరాయలు 'జాంబవతి కళ్యాణం', 'మదాలస చరితం', 'రసమంజరి' అనే గ్రంథాలను రచించారు. కన్నడ భాషకు సంబంధించిన కుమార వ్యాసుని 'గదుగిన భారతం'.



©KTBS Not to be republished

Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

రత్నాకరవర్ణి రచించిన 'భరతేశ వైభవం', చామరసుడు రచించిన 'ప్రభులింగలీల' మొదలైనవి ప్రముఖమైనవి. లక్కణ్ణ దండేశుని 'శివ తత్వ చింతామణి, భీమ కవి యొక్క 'బసవ పురాణం' మొదలైన వీరశైవ సాహిత్యం అపారమైన ఖ్యాతిని పెంచాయి

శ్రీ కృష్ణదేవరాయలు తెలుగు భాషా సాహిత్యానికి ఇచ్చిన ప్రోత్సాహానికి అతనికి 'ఆంధ్రబోజుడు'అనే బిరుదు వచ్చింది. శ్రీ కృష్ణదేవరాయలు తెలుగులో 'ఆముక్త మాల్యద' ను రచించారు అంతే కాకుండా తన ఆస్థానంలో అష్ట దిగ్గజాలలో ప్రఖ్యాతిగాంచిన అల్లసాని పెద్దన్న, నంది తిమణ్ణ, శ్రీనాథుడు, సూరణ్ణ, తెనాలిరామకృష్ణ మొదలైన వారికి ఆశ్రయదాత అయ్యాడు..

**మత సామరస్యం :** విజయనగర రాజులు పరమత సహిష్ణులై ఉండిరి. వీరు రాజధాని లో మసీదు ను నిర్మించారు బుక్కరాయలు జైన, వైష్ణవ మధ్య ఏర్పడిన మతాభిప్రాయాలను నిర్మూలించినట్లు ఇతని క్రీ.శ. 1368 లో నిర్మించిన శ్రవణబెళగోళ శాసనం తెలుపుతోంది క్రిష్టియన్, యూదులు, ముస్లిం, హిందూవులు ఎవరైనా నిరంతరంగా విజయనగర సామ్రాజ్యంలో నివసించవచ్చు, రాజు అందరిని గౌరవిస్తారని కృష్ణదేవరాయల కాలంలో విజయనగరానికి వచ్చిన విదేశీ యాత్రికుడు బార్బోసా వివరించాడు.

**కళలు వాస్తు (శిల్ప) కళలు** : విజయనగర రాజుల కాలంలో వీరు కట్టించిన దేవాలయాలు, కట్టడాలు, నిర్మించిన ప్రతిమల ను చూసిన ప్రఖ్యాత చరిత్రకారుడు పర్సీబ్రౌన్ విజయనగర వాస్తుశిల్ప శైలిని ద్రావిడశైలి శ్రేష్ఠరూపం అని వర్ణించాడు.



**హజార రామస్వామి దేవాలయం, హంపి**

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఈ కాలంలోని దేవాలయాలు గట్టి కణశిల  రాతిని ఉపయోగించారు, హంపిలోని విరుపాక్ష దేవాలయంలోని కళ్యాణ మంటపం, హజార రామస్వామి దేవాలయం, వితలస్వామి దేవాలయం, కృష్ణస్వామి దేవాలయం, గారతో నిర్మించిన కమల మహల్, శృంగేరి విద్యాశంకర దేవాలయం ప్రముఖమైనవి, విశాలమైన ప్రాకారం, ఎత్తైన గోపురం, విశాలమైన కళ్యాణ మంటపం, సభా మంటపం మొదలైనవి విజయనగర దేవాలయాల లక్షణాలు.



**విద్యాశంకర దేవాలయం, శృంగేరి**

© KTBS Not to be republished

శ్రీకాళహస్తి, శ్రీశైలం, తిరుపతి, చిదంబరం, శ్రీరంగం, కుంభకోణం, కంచి మొదలైన ప్రదేశాలలో విజయనగర కాలంలోని వాస్తుశిల్పాలను చూడవచ్చును.

**శైవుల అజంతా అని ప్రసిద్ధపొందిన లేపాక్షి దేవాలయంలో విజయనగర కాలంలోని శివపురాణం చిత్రాలు ఉన్నాయి. హంపిలోని విరూపాక్ష దేవాలయంలోని కళ్యాణమంటపం పైన దశావతారం, గిరిజా కళ్యాణంకు సంబంధించిన చిత్రాలను చిత్రించినారు.**




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



సాసవ గింజ గణేశుడు, హంపి



ఉగ్ర నరసింహుడు, హంపి



రాతి రథం, హంపి

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

హంపిలోని రాతి రథం, నరసింహుడు మరియు గణపతి విగ్రహాలు విజయ నగరకాలం తో ఒకేరాతి లో చెక్కిన శిల్పాలు ఆకర్షణీయంగా ఉన్నాయి, కర్నాటక సంగీతం అని పరిచయ మైన దక్షిణాది సంగీతం ఈ కాలంలో సామాన్య ప్రజలకు చేరింది. పురందరదాసు, కనకదాసు కర్నాటక సంగీతానికి విశేషమైన సేవలు చేశారు.

**ముఖ్య సంవత్సరాలు (క్రీ.శ)**

| | | |
|---|---|---|
| విజయనగర సామ్రాజ్య పరిపాలన కాలం | - | 1336 - 1565 |
| సంగమ వంశం | - | 1336 - 1485 |
| హరిహరరాయలు | - | 1336 - 1357 |
| బుక్కరాయలు | - | 1357 - 1377 |
| రెండవ (ప్రౌడ) దేవరాయలు | - | 1424 - 1446 |
| సాళువ వంశం | - | 1485 - 1505 |
| తుళువ నరసనాయకుడు | - | 1491 - 1503 |
| తుళువ వంశం | - | 1505 - 1567 |
| శ్రీ కృష్ణదేవరాయలు | - | 1509 - 1529 |
| తాళికోట యుద్ధం (రక్కస తంగడి యుద్ధం) | - | 1565 జనవరి 23 |

**I కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. శ్రీలంక రాజును ఓడించి, వాళ్ళ నుండి కప్పం, కానుకలను వసూలుచేసిన రెండవ దేవరాయల సేనాని __________.
2. శ్రీ కృష్ణదేవరాయలు గణపతి ప్రతారుద్రుని కుమార్తె అయిన __________ ను వివాహం చేసుకొన్నాడు
3. విజయనగర సామ్రాజ్యం లో వరాహం __________ నాణ్యంగా ఉండేది.
4. అన్ని మతాల వారు విజయనగర సామ్రాజ్యంలో నిశ్చింతగా జీవించవచ్చు అని చెప్పిన విదేశీ పర్యాటకుడు __________.
5. విజయనగర వాస్తు శిల్ప శైలిని ద్రావిడ శైలి శ్రేష్ఠ రూపం అని వర్ణించిన చరిత్రకారుడు __________.

**II కింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యంలో సమాధాన మివ్వండి.**

1. విజయనగర సామ్రాజ్య స్థాపకుడు ఎవరు?
2. విజయనగర సామ్రాజ్యం ను పాలించిన వంశాలేవి?

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

3. సంగమ వంశం లో ప్రసిద్ధి పొందిన రాజు ఎవరు?
4. విజయనగర సామ్రాజ్య రాజులలో చాలా ప్రసిద్ధి పొందిన రాజు ఎవరు?
5. విజయనగర సామ్రాజ్యం పతనం ఎప్పుడు జరిగింది?
6. విజయనగర సామ్రాజ్య ఆదాయ మూలాలు ఏవి?
7. విజయనగర సామ్రాజ్యంలో ఆచరించు పండుగలు ఏవి?
8. విజయనగర సామ్రాజ్యంలో పండించిన ముఖ్య పంటలేవి?
9. శ్రీ కృష్ణదేవరాయల గ్రంథాలను తెల్పండి.
10. విజయనగరం ను సందర్శించిన విదేశి పర్యాటకులను పేర్కొనండి.
11. విజయనగర కాలంలోని ప్రముఖమైన దేవాలయాలు ఏవి?

**III ఈ క్రింది ప్రశ్నలకు గుంపులో చర్చించి, సమాధానమివ్వండి.**

1. శ్రీ కృష్ణదేవరాయలు గారి దిగ్విజయాలను వివరించండి.
2. విజయనగర కాలంలోని సాహిత్య గ్రంథాలను పట్టీ చేయండి.

**IV జతపరచండి**

| ఎ | బి |
|---|---|
| గంగాదేవి | ఆంధ్రబోజుడు |
| రెండవ దేవరాయలు | మధురా విజయం |
| శ్రీ కృష్ణదేవరాయలు | విద్యశంకర దేవాలయం |
| శృంగేరి | గజవేంటరుడు |

**కార్యాచరణాలు**

1. విజయనగరంలోని స్మారకాల చిత్రాలను సేకరించి, వివరాలు రాయండి.
2. విజయనగర కాలంలోని మూర్తి శిల్పాల చిత్రాలను సేకరించి, వివరాలు రాయండి.
3. పురందరదాసు, కనకదాసుల కీర్తనలు సేకరించి, గుంపులో పాడండి.
4. విద్యా విహార యాత్రలో హంపికి వెళ్ళి, మీ అనుభవాలను వ్యాసరూపంలో రాయండి.

★ ★ ★

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| పాఠం 2 | బహమని ఆదిల్ షాహీలు |
|---|---|

## పాఠం పరిచయం

కర్నాటక చరిత్రలో విజయ నగర సామ్రాజ్యం క్రీ.శ 1336లో స్థాపించినబడింది. అనంతరం క్రీ.శ 1347 ఆగస్ట్ 3న ఉనికిలోనికి వచ్చిన, ప్రథమ ముస్లిం వంశపు బహమని సామ్రాజ్య అయింది. అల్లావుద్దీన్ హసన్ గంగూ బహమన్ షా ఈ వంశ స్థాపకుడు బహమని సుల్తానులు మరియు విజయనగర రాజుల మధ్య నిరంతరం యుద్ధాలు జరిగాయి. కాలక్రమేణ అధికారం కోనం బహమని రాజ్యంలో అంతఃకలహాలు జరిగి, అది విభజించబడి క్రీ.శ 1527 నాటికి ఐదు షాహి వంశాలు ఉనికిలోనికి వచ్చాయి. వాటిలో విజయపురం ఆదిల్ షాహీలు ప్రముఖులు. ఈ వంశపు ప్రముఖ సుల్తానుల సాధనలను పరిచయం చేయబడింది. దీనితో పాటు సాహిత్యం, కళలు మరియు వాస్తుశిల్పాలకు అధిక ప్రాధాన్యతనిచ్చారు.

ఈ పాఠంలో బహమని రాజ్య సుల్తాన్ ఫిరోజ్ షా మరియు అతని ప్రసిద్ధ ముఖ్యమంత్రి మహమ్మద్ గవాన్ గారి సాధనలను వివరించడమైంది. దీనితోపాటు బహమని రాజ్యం మరియు ఆదిల్ షాహీల చిరస్మరణీయ సేవలను వర్ణించడమైంది.

## సామర్థ్యాలు

1 ఫిరోజ్ షా మరియు మహమ్మద్ గవాన్ గార్ల సేవలను తెలుసుకోవడం.

2 బహమని సుల్తానుల సాహిత్యం, కళలు మరియు శిల్పకళలకు చేసిన అమోఘ సేవలను గుర్తించడం.

3 భూపటంలో బహమని రాజ్యానికి సంబంధించిన ప్రముఖ చారిత్రాత్మక స్థళాలను గుర్తించడం.

4 విజయపురం ఆదిల్ షాహీలలో ప్రముఖ సుల్తానుల గురించి తెలుసుకోవడం

5. కళలు, సాహిత్యం, వాస్తుశిల్పాల గురించి తెలుసుకోవడం.

విజయనగర సామ్రాజ్యం ప్రారంభ కాలంలోనే వారి రాజ్యంలోని ఉత్తరభాగంలో బహమని సామ్రాజ్యయం 1347 లో స్థాపించబడింది దీనిని స్థాపించిన వారు 'అల్లావుద్దిన్ హసన్ గంగు బహమన్ షా'. బహమన్ షా ఇతను ముందు ఢిల్లీ సుల్తాన్ అయిన మహమ్మద్ బిన్ తుగ్లక్ సైన్యంలో పనిచేశాడు.




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## బహమని సుల్తానులు (క్రీ.శ 1347 నుండి 1527)

బహమని రాజ్యం ఇప్పటి కర్నాటక, మహారాష్ట్ర మరియు ఆంధ్రప్రదేశ్ భాగాలతో కూడుకొని ఉండేది. బహమని రాజ్యానికి దక్షిణ సరిహద్దు కృష్ణానది ఈ రాజ్యానికి రాజధాని ప్రారంభంలో కలబురగి, తరువాత బీదర్ రాజధాని అయింది కృష్ణానది ఉత్తరాన బహమని రాజ్యం దక్షిణమున విజయనగర సామ్రాజ్యం ఉండేది తాజుద్దీన్ ఫిరోజ్ షా బహమని సుల్తానులలో ప్రఖ్యాత సుల్తాన్.




Not to be republished ©KTBS



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

### తాజుద్దీన్ ఫిరోజ్ షా (క్రీ.శ 1397 - 1422)

ఇతడు ఫిరోజ్ షా బహమని వంశంలోనే శ్రేష్టమైన రాజు న్యాయమైన, ధారాళమైన మరియు దైవభక్తుడు. ఇతడు ఖురాన్ ప్రతులను తయారుచేసి, తన జీవితాంతరం సంపాధించేవాడు. రచయిత, బహుభాషా విశారదుడూ అయిన ఫిరోజ్‌షాకు జ్యామితి మరియు ధర్మ శాస్త్రాలలో పరిణితి ఉండేది. ఇతడు దౌలతాబాద్ (మహారాష్ట్ర)లో ఆకాశ వీక్షణాలయాన్ని స్థాపించాడు. ఇతడు తన రాజధాని కలబురగి సౌందర్యాన్ని మెచ్చుకోవడంతోపాటు భీమానది తీరంలో 'ఫిరోజాబాద్' అనుకొత్తనగరం స్థాపించాడు. ఇతని కాలంలో రాజ్యానికి వచ్చిన సూఫి సాదువు బందే నవాజ్‌కు చాలా గ్రామాలను మాన్యంగా ఇచ్చాడు. ఓడరేవుల వికాసానికి ప్రత్యేక శ్రద్ధ వహించాడు. అందువల్ల విదేశీ వ్యాపారులకు ప్రోత్సాహం లభించింది.

### మహమ్మద్ గవాన్ (క్రీ.శ 1463 - 1481)

బహమని రాజ్య చరిత్రలోనే పరిపాలించిన సుల్తానుల కంటే ఎక్కువ ప్రఖ్యాతి చెందినవాడు మహమ్మద్ గవాన్. పర్షియన్ మూలస్థుడైన ఇతడు మూడవ మహమ్మద్ సుల్తాన్ యొక్క ముఖ్యమంత్రిగా నిస్వార్థ సేవ చేశాడు.

| ప్రముఖ బహమని సుల్తానులు |
|---|
| అల్లావుద్దీన్  హసన్ గంగూ బహమన్ షా, ఫిరోజ్ షా,అహ్మద్ షా మరియు మూడవ మహ్మద్ షా మరియు 3వ మహమ్మద్ |

**సాధనలు**

- మహ్మద్ గవాన్ విజయనగర సామ్రాజ్యం నుండి హుబ్బళ్ళి, బెళగావి మరియు గోవా ప్రదేశాలను వశపరచుకున్నాడు
- పరిపాలన ముస్లి చట్టాల ఆధారంగా జరిగేది.
- శిస్తు మరియు తపాలా వ్యవస్థను పటిష్ట పరచాడు.
- భూసారవంతం, నీటిపారుదల సౌకర్యాలను గమనించి, భూమాపనం చేసి, భూశిస్తును నిర్దిష్ట పరచాడు. పన్నులను నగదు రూపంలో మాత్రమే సేకరించబడేది
- ప్రజలకు ఇబ్బంది పెట్టే పన్నులు రద్దు చేశాడు.
- స్వతహాగా విద్యాంసుడైనమహమ్మద్‌గవాన్‌బీదర్‌లో మదరసా(మహావిద్యాలయం)స్థాపించాడు. అది ముస్లిం మతం మరియు చట్ట విద్యను ప్రోత్సహించింది. అక్కడ ఖగోళ శాస్త్రం, గణిత శాస్త్రం, చరిత్ర మొదలగు వాటి అధ్యయనం కూడా జరుగుచుండేది. విద్యార్థులకు ఉచిత విద్య మరియు విద్యార్థి నిలయం సౌకర్యాలుండేవి. మదరసా గ్రంథాలయంలోసుమారు 3,000 హస్త ప్రతులుండేవి.
- మొత్తానికి బహమని రాజ్యం ముందుచూపుకు మహమ్మద్ గవాన్ విశిష్ట సేవలు చేశాడు. ఇలాగున్ననూ రాజ్య సరదారులు గవాన్ సాధనలను చూసి ఈర్ష్యపడి, లోలోపల ఒకటై గవాన్‌ను చంపేశారు. గవాన్ సమాధిపైన 'ముద్దు గవాన్‌ను నరకడమైనది' అను విషయం (ఉల్లేఖ) ఉంది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**సాంస్కృతిక సేవలు :**

**విద్య :** బహమని సుల్తానులు ఇస్లాం విద్యాభ్యాసాన్నికి ఎక్కువ ప్రోత్సాహం ఇచ్చారు. ఖురాన్ పఠనం విద్యలో ఒక భాగంగా ఉండేది వారి కాలంలో కలబురగి, బీదర్, ఎలిచపూర్ మరియు దౌలతాబాద్ మొదలైనవి ఇస్లాం విద్యాకేంద్రాలుగా ఉండేవి, ధార్మిక విద్యను మసీదులు మరియు మదరసాలలో చెప్పించేవారు. పేదలకు మరియు అనాథలకు మదరసాలలో ఉచిత భోజనం, మరియు వసతి సౌకర్యం, విద్యార్థి వేతనం కల్పించారు పాఠశాలలో ఖురాన్, తర్కశాస్త్రం మరియు సూఫి మార్గల తత్వాల గురించి బోధించబడేది.

**సాహిత్యం :** బహమని సుల్తానులు విదేశీ విద్యాంసులకు ఆశ్రయమిచ్చారు. సుల్తాన్ అయిన ఫిరోజ్ షా రెండవ మహమ్మద్ షా మరియు మహమ్మద్ గవాన్ రచయితలు మరియు మంత్రులుగా ఉండిరి వారి కాలంలో పర్షియన్, అరబిక్, ఉర్దూ సాహిత్యం అభివృద్ధి చెందింది. బందేనవాజ్ అను ప్రసిద్ధ సూఫి సాదుపు మరియు గ్రంథ కారుడు ఈ కాలం వారే. వీరు మరియు మిగతా విదేశీ విద్యాంసులు ఉపయోగించిన భాష దఖ్ఖన్‌గా ప్రసిద్ధి చెందింది. తరువాత ఇదే ఉర్దూ భాష అభివృద్ధికి కారణమైంది.

**శిల్ప కళలు :** బహమనీల చరిత్ర వాస్తు శిల్పానికి పేరుగాంచినది. వీరు కలబురగి, బీదర్ మరియు ఇతర స్థళాలలో వదిలివేయబడిన కట్టడాలు హిందూ - ముస్లింల శైలిలో ఉన్నాయి. ఇది దఖ్ఖన్ శైలిగా పరిచయమైంది. బహమనీల మొదటి నిర్మాణమేదనగా కలబురగిలోని జామియా మసీదు. ఇది మహమ్మద్ షా నిర్మాణం. చిన్న చిన్న గుమ్మటా (గోళాకార గోపురాలు) లతో కూడిన ఇక్కడి సభాంగణం ఆకర్షణీయంగా ఉంది. కలబురగి దగ్గర సుల్తానుల సమాధులున్నాయి. అవి బృహత్ పరిమాణంలో గుమ్మటాలు గల నిర్మాణాలు. బందే నవాజ్ సమాధి కలబురగిలోని మరొక ప్రముఖ నిర్మాణం.

బీదర్ లోని సోలాఖాంవ్ మసీదు మరియు కోటలోని అందమైన రాజమహలులు ప్రసిద్ధమైనవి. ఈ నిర్మాణాలు అలంకారం, చెక్కడం, కొయ్యలతో చేసిన నాజూకైన పనులు కల్గి ఉన్నాయి. బీదర్ సమీపంలోని అష్టూరులో పన్నెండు అందమైన సమాధులున్నాయి.


బహమని కాల నిర్మాణాలలో అత్యంత ప్రముఖ నిర్మాణమేదనగా గవాన్ కట్టించిన మదరసా. అది 242 అడుగుల పొడవు 222 అడుగుల వెడల్పు వుండి, 56 అడుగులు ఎత్తు ఉంది. మూడు అంతస్థుల నిర్మాణం. ఇది శతాబ్దం వెనుకటి మదరసా నిర్మాణం. అది తన వెనుకటి వైభవాన్ని చాటి చెప్పుతున్నట్లుంది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



కోట - బీదర్

©KTBS Not to be republished




జామియా మసీదు - కలబురగి




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



బందేనవాజ్ సమాధి - కలబురగి

©KTBS Not to be republished



గవాన్ మదరసా - బీదర్



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

### షాహి వంశస్థులు

మహమ్మద్ గవాన్ తరువాత బహమని రాజ్యం ఎక్కువ కాలం రక్షించబడలేదు. 13వ మహమ్మద్ తరువాత అధికారంలోనికి వచ్చిన సుల్తానులు చాలా అసమర్థులుగా ఉండిరి. అతని తరువాత ఉత్తరాధికారియైన మహ్మద్ చాలుడైనందున రాజ్యం ఐక్యతను కాపాడటంలో విఫలుడయ్యాడు. ఈ వంశపు చివరి సుల్తాన్ కాలిమల్లా షా. అతని మరణానంతరం బహమని రాజ్యం విభజించబడి ఐదు రాజ్యాలుగా అవతరించాయి. ఈ ఐదు రాజ్యాలేవనగా

1. విజయపురం (బీజాపుర్) ఆదిల్ పాషి.
2. బీదర్ బరీద్‌షాషి.
3. గోల్కొండ కుతుబ్ షాహి.
4. అహ్మద్ నగర్ నిజాం పాషి మరియు
5. బిరార్ ఇమద్‌షాషి.

### విజయపురం (బీజాపూర్) ఆదిల్ షాహీలు (క్రీ.శ.1489-1686)

| | |
|---|---|
| యూసూఫ్ ఆదిల్ షా ఖాన్ | (క్రీ.శ. 1489-1510) |
| ఇస్మాయిల్ ఆదిల్ ఖాన్ | (క్రీ.శ. 1510-1534) |
| ఒకటవ ఇబ్రహీం ఆదిల్ షా | (క్రీ.శ. 1535-1558) |
| ఒకటవ ఆలీ ఆదిల్ షా | (క్రీ.శ. 1558-1580) |
| రెండవ ఇబ్రహీం ఆదిల్ షా | (క్రీ.శ. 1580-1626) |
| మహమ్మద్ ఆదిల్ షా | (క్రీ.శ. 1626-1656) |
| రెండవ అలి ఆదిల్ షా | (క్రీ.శ. 1656-1672) |
| సికందర్ ఆదిల్ షా | (క్రీ.శ. 1672-1686) |

యూసూఫ్ ఆదిల్ షా ఖాన్ విజయపురపు ఆదిల్ షాహి వంశ స్థాపకుడయ్యాడు. అతడు మంచి పరిపాలకుడు మరియు మత సహిష్ణుడయ్యాడు. అతని అనంతరం రెండవ ఇబ్రహీం ఆదిల్ షా అధికారంలోనికి వచ్చాడు.

### రెండవ ఇబ్రహీం ఆదిల్ షా (క్రీ.శ. 1580-1626)

రెండవ ఇబ్రహీం విజయపురం రాజులలో శ్రేష్టుడు. వీరి కాలంలో రాజ్యం విస్తరించడమే కాకుండా, అది సమృద్ధి చెందింది. వ్యాపారం, వాణిజ్యం పెరిగింది. ఇబ్రహీం పరమత సహనం కల్గిన రాజుగా అనేకమంది హిందూ విద్వాంసులు, కవులు మరియు సంగీత కళాకారులకు

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఆశ్రయమిచ్చాడు. తన రాజమహలు కోటలోగల దత్త దేవాలయాన్ని మరమ్మతు చేయించి, పూజకు అవకాశం కల్పించాడు. హిందూ - ముస్లిం ఐక్యత కొరకు ఇబ్రహీం శ్రమించాడు ఉర్దూభాషలో 'కితాబ్ -ఇ- నవరస్' పుస్తకాన్ని రాసి, హిందూ సంగీతాన్ని ముస్లింలలో జనప్రియం చేయడానికి వీరు ప్రయత్నించారు. ఈ గ్రంథం హిందూ దేవతలైన సరస్వతి, వినాయకుడు, భైరవుడు మొదలగు వారి స్తుతితో ఆరంభమవుతుంది. స్వతహాగా, అతడు మంచి సంగీత కళాకారుడయ్యాడు. అక్కడి భవ్య కట్టడం ఇబ్రహీం రోజా ఇతనే నిర్మించాడు.



ఇబ్రహీం రోజా - విజయపురం

©KTBS Not to be republished

## బీదర్ బరీద్ షాహి (క్రీ.శ 1489 - 1619)

బహమని సామ్రాజ్యం పరిపాలించినప్పుడు దఖ్ఖన్ ప్రాంతాన్ని బీదర్ ప్రాంతాన్ని పరిపాలించినవారు బరీద్ షాహి వంశస్థులు ఖాసిం బరీద్ అనునతుడు ఈ వంశపు స్థాపకుడైనాడు ఇతని తరువాత బీదర్ పరిపాలన చేసిన ఇబ్రహీం మరియు అతని సోదరుడు ఖాసిమ్ అసమర్థులై నారు. వారి కలహాలవలన బరీద్ షాహి వంశస్థుల పతనానికి కారణమయ్యింది ఇలాంటి సమయంలో విజయపురం ఇబ్రహీమ్ ఆదిల్ షా బీదర్‌ను వశపరచుకొన్నాడు ఈ విధంగా బరీద్ షాహి రాజ్యం విజయపురం రాజ్యంలో విలీనమైంది.

## గోల్కొండ కుతుబ్ షాహి (క్రీ.శ 1512 - 1687)

**కులిఖుతుబ్ షా** : ఇతడు స్వతంత్ర గోల్కొండ రాజ్య స్థాపకుడయ్యాడు ఇతడు సుదీర్ఘకాలం ఉత్తమ పరిపాలన చేసి, క్రీ.శ 1543 లో తన ఒక కుమారుడు నుండి హత్య చేయబడ్డాడు.

### ఇబ్రహీమ్

ఇతడు హిందూమతం గురించి అత్యంత సహానుభూతి కల్గియుండేవాడు ఇతని ఆస్థానంలో హిందూవులే ఎక్కువ సంఖ్యలో అధికారులుగా ఉండేవారు. ఇతడు తన పాలనలో రాజధానిమైన



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

గోల్కొండను ఒక సుందరనగరంగా నిర్మించాడు. క్రీ.శ 1589 లో ఇబ్రహీమ్ తన రాజధానిని గోల్కొండ నుండి హైదరాబాద్‌కు మార్చాడు. ఇబ్రహీం తరువాత వచ్చిన అబ్దుల్లా కుతుబ్ షా అబుల్ హసన్ మొదలగు సుల్తానుల అసమర్థత వలన గోల్కొండ మొగలకు శరణు అయింది.

## అహ్మద్ నగర్ నిజామ్ షాహి (క్రీ. శ 1490 - 1636)

క్రీ.శ 1490 లో జున్నారి ప్రాంత్యాధికారి అయిన నిజామ్ షాహి రాజవంశపు మల్లిక్ అహ్మద్ స్వతంత్రమైన అహ్మద్‌నగర్ రాజ్యమును స్థాపించాడు. ఇతడు దౌలతాబాద్‌ను తన ఆధీనానికి తీసుకొని రాజ్యమును విస్తరించాడు, ఇతని తరువాత బుర్హాన, హుసేన్ నిజాంషా ముర్తు జా పేరుకుమాత్రం సూల్తానులుగా ఉండిరి. చాంద్ బీబి మరణంతో అహ్మద్‌నగర్ పతనమయ్యింది. చివరకు మొగల్ రాజైన షాజహాన్ కాలంలో అహ్మద్‌నగర్ సంపూర్ణంగా మొగల్ సామ్రాజ్యంలో క్రీ.శ 1637లో ఓవిలీనమైనది.

## బీరార్ ఇమాద్ షాహి (క్రీ.శ 1490 - 1580)

బహమని సామ్రాజ్యం పతనానంతరం వచ్చినవారు ఐదు దక్షిణ సుల్తాన్ రాజ్యాలలో బీరార్ ఇమాద్ షాహి వంశం ఒకటి ఇది బీదర్ కు ఉత్తరంలో వార్ధా, తపతి, పెన్నగంగా మరియు వైన్‌గంగా నదులమధ్య ప్రదేశం. క్రీ.శ. 1490లో ఫతా - ఉల్లా అనునతడు వంశాన్ని స్థాపించాడు. వారి రాజధాని ఎలిచపురం ఇమాద్ -ఉల్ - ముల్క్ అనునది ఫలాఉల్లా బిరుదు. క్రీ.శ 1540 లో ఇతని మరణాంతరం ఇతని కుమారుడు అల్లా - ఉద్దీన్-ఇమాద్ షా అధికారానికి వచ్చాడు. ఇతడు గొప్ప సుల్తాను కాలేకపోయాడు తరువాత అతని కుమారుడు దరియా ఇమద్ షా అధికారంలోనికి వచ్చాడు. అతని కాలంలో కూడా ఇరుగు పొరుగు రాజ్యాలతోబీరార్ యుద్ధం జరుగుతూనేవచ్చింది.

దరియా ఇమాద్ షా మరణం తరువాత అతని కుమారుడు బాలుడు బురుహాన్ షా అధికారానికి వచ్చాడు ఇతని కాలంలో అధికారియైన తుషాల్‌ఖాన్ కు రాజ్యం ఆధీనమయ్యింది తరువాత బీరార్ రాజ్యం విజయపురం సుల్తానుల వశంకావడం ద్వారా అంతమొందింది.

## ఆదిల్ షాహిల సేవలు :

విజయపురం ఆదిల్ షాహీలు సుమారు 200 సంవత్సరముల పరిపాలనలో విద్య, సాహిత్యం, సంగీతం, చిత్రకళ మరియు శిల్పకళ, వాస్తు శిల్పకళ రంగాలలో అద్భుత సేవలను అందించారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**విద్య :** ఆదిల్ షాహీలు విద్యా ప్రేమికులు పోషకులుగా మరియు యుండిరి. వారి విద్యా నీతి ఇస్లాం సంస్కృతిని పెంపొందించునట్లు ఉండేది. ముక్తాబ్ (మసీదు) మదరసా (కళాశాల) విద్యా కేంద్రాలుగా యుండేవి. ఇక్కడ జ్ఞానం, మతం, న్యాయశాస్త్రం, కావ్యాలు, అలంకారశాస్త్రాలను బోధించేవారు ఈ విద్యా సంస్థలు రాజాశ్రయం పొందాయి.

**సాహిత్యం :** ఆదిల్ షాహీలు సాహిత్య క్షేత్రంలో అనేక సేవలు అందించారు. కొందరు స్వతహాగా కవులుగా యుండిరి, అందువలన సాహిత్య క్షేత్రం గొప్ప అభివృద్ధిని సాధించింది పర్షియన్, అరబిక్, ఉర్దు, కన్నడ భాషలలో అనేక గ్రంథాలు రచించబడ్డాయి.

| | | |
|---|---|---|
| **పర్షియన్ కవి** | : | **ఫెరిస్తా ''తారిఖ్ - ఇ - ఫెరిస్తా'', మరియు గుల్‌శన్ - ఎ - ఇబ్రహీం** |
| **ఉర్దు కవులు** | : | **అబ్దుల్ '' ఇబ్రహీమ్ నామా''** |
| **ముల్లా నస్రతి** | : | **''అలినామ'',** |
| **కన్నడ కవి** | : | **తొరవెయ నరహరి కవి ''తొరవే రామాయణం'',** |

**సంగీతం :** యూసూఫ్ ఆదిల్ షా మరియు రెండవ ఇబ్రహీం ఆదిల్ షా గొప్ప సంగీత విద్యాంసులుగా ఉండిరి. ఇబ్రహీం ఆదిల్ షా ''కితాబ్ - ఇ - నవరస'' గ్రంథం సంగీత క్షేత్రంలో గొప్ప గ్రంథమైంది. ఇతడు సంగీత పాఠశాలను స్థాపించాడు. రాజవంశపు మరియు సంపన్నస్త్రీలు సంగీతంలో ఆసక్తులుగా ఉండిరి.

**వర్ణచిత్రాలు :** రెండవ ఇబ్రహీమ్ చిత్రకారుడుగా యుండేవాడు ఇతని ఆస్థానం అనేక పర్షియన్ కళాకారులను కల్గియుండేది ఇతని రాజమహల్, గోడలు పైభాగంలో పువ్వులు, చెట్లు, తీగలు మొదలైన ప్రకృతి చిత్రాలు సుందరంగా చిత్రించడమైంది. ఈ వర్ణచిత్రాలు ప్రజల ఆశ ఆకాంక్షలను, అభిరుచులను, సంప్రదాయాలను తెలుసుకొనుటకు సహాయంగా యుండేవి.

**వాస్తు (శిల్ప) కళలు :** కర్నాటక శిల్ప కళల చరిత్రలోనే ఆదిల్ షాహీల నిర్మాణాలకు ముఖ్యస్థానం ఉంది. వారు నిర్మించిన నిర్మాణాలేవనగా రాజమహలు, కోటలు, మసీదులు మరియు సమాధులు.

**ఎ) కోట :** విజయపురం కోట భారీనిర్మాణమై 96 కొత్తలాలు కోటల ప్రాకారాల మీద నిర్మించెడి గుమ్మటాలు మరియు ఆరు మహా ద్వారాలు కల్గిఉంది.

**బి) రాజమహలు :**

**గగనమహల్ :** క్రీ.శ 1620 లో ఇబ్రహీం ఆదిల్ షా కట్టించాడు ఇది మూడు అంతస్థుల గోపురం కల్గియుంది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**మెహతర్ మహల్:** ఇది కూడా 3 అంతస్థుల రాజమహలు. దీనిని కూడా రెండవ ఇబ్రహీం ఆదిల్ షా నిర్మించాడు. అది చాలా సూక్ష్మ అలంకారంతో ప్రసిద్ధి చెందింది. దీనితోపాటు అసార్ మహల్ లో వర్ణరంజిత చిత్రాలుగల గదులున్నాయి.



అసార్ మహల్ - విజయపురం



గగన్ మహల్ - విజయపురం

©KTBS Not to be republished

**సి) మసీదులు :**

**జామియా మసీదు:** దీనిని అలి ఆదిల్ షా నిర్మాణం చేశాడు. అది భవ్యమైన ప్రార్థనా భవనానికి పేరుగాంచినది. ఈ భవ్య కట్టడం అలంకారం లేకుండా చాలా సరళంతో కూడియుంది అది కళా స్మారకాలలో తన నూతన శైలిని పొందినది.

**ఇబ్రహీం రోజా :** దీనిని విజయపురంలో రెండవ ఇబ్రహీం ఆదిల్ షాహి తన భార్య తాజ్‌బేగం గుర్తుగా నిర్మించాడు. అందులో ఇబ్రహీం మరియు అతని కుటుంబ సభ్యుల సమాధులున్నాయి. అది భారతదేశంలో గల ఏకైక రోజా. దీనిని ''దక్షిణ భారతదేశ తాజ్‌మహల్'' గా వర్ణించబడింది.




Downloaded from https:// www.studiestoday.com


Downloaded from https:// www.studiestoday.com

ఒక ఎత్తైన కట్ట మీద సమాధి మరియు మసీదు కట్టించి, చట్టూ ఉద్యానవనం మరియు ప్రహారీ గోడ కూడియుండుటను రోజా అని పిలుస్తారు.


**గోల్ గుంబజ్ :**రోజాకు మించిన కట్టడం నిర్మించాలని మహ్మద్ విజయపురంలో గోల్ గుంబజ్ (గుమ్మటం) అను సమాధి మందిరాన్ని క్రీ.శ. 1656 లో నిర్మించాడు. దాని కేంద్రంలో విశాలమైన గుమ్మటం ఉంది గుమ్మటం లోపలి భాగంలో 'ఫిసుగుట్టువ' (తిరిగి ప్రతిధ్వనించు) మొగసాల ఉంది. అది అప్పటి సాంకేతిక నైపుణ్యానికి అద్దం పట్టినట్లు ఉంది. గోల్ గుంబజ్ ప్రపంచంలోని రెండవ పెద్ద గుమ్మటం కాగా, భారతదేశం చాలా పెద్ద గుమ్మటం అవుతుంది.



గోల్‌గుంబజ్ - విజయపురం



మాలిక్ - ఇ-మైదాన్
ఫిరంగి - విజయపురం



జుమ్మా మసీదు - విజయపురం

**ఇతర ప్రముఖ స్మారకాలు** : బారా కమాన్ , బడే కమాన్, ఆనంద్‌మహల్, ఉప్లి బురుజు తాజ్‌బావ్డి, చాంద్‌బావ్డి మొదలైనవి ప్రముఖ స్మారకాలు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**కార్యాచరణాలు**

1. బహమని షాహి మరియు ఆదిల్ షాహీల శిల్పకళల ఛాయా చిత్రాలను వివరాలతో పాటుసేకరించి ఆల్బం తయారు చేయండి.

2. భారత దేశంలో గల హిందూ, క్రిస్టియన్ మరియు ముస్లిం సంస్కృతుల చిహ్నాలైన దేవాలయాలు, చర్చిలు, మసీదులు మరియు ఇతర స్మారకాల చిత్రాలు సేకరించి ఒక ఆల్బం తయారు చేయండి.

**ముఖ్య సంవత్సరాలు (క్రీ. శ.)**

- 1347 నుండి 1527 : బహమని రాజ్య పరిపాలనా కాలం
- 1461 : బీదర్‌లో మదరసా స్థాపన
- 1489 నుండి 1672 : ఆదిల్ షాహీల పరిపాలనా కాలం
- 1626 : ఇబ్రహీం రోజా నిర్మాణం
- 1656 : గోల్ గుంబజ్ నిర్మాణం

**I కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. బహమని సామ్రాజ్యం ____________ లో స్థాపించబడింది.
2. కలబురగి ____________ సుల్తానుల రాజధాని.
3. ఫిరోజ్ షా సుల్తాన్ భీమానది ఒడ్డున ____________ నగరంను నిర్మించాడు.
4. మహమ్మద్ గవాన్ ____________ లో మదరసాను కట్టించాడు.
5. బరీద్ షాహి వంశ స్థాపకుడు ____________
6. గోల్కొండ కుతుబ్ షాహి రాజ్య స్థాపకుడు ____________ .
7. ఇమాద్ షాహి వంశ స్థాపకుడు ____________ .

**II కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానాలివ్వండి.**

1. బహుమని రాజ్య వంశస్థాపకుడు ఎవరు?
2. మహమ్మద్ గవాన్ ఎవరు?
3. సోలాఖాంబ్ మసీదు ఎక్కడ ఉంది?
4. ఆదిల్ షాహి సుల్తానుల ప్రముఖులు ఎవరు?

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

5. దక్షిణ భారత దేశ తాజ్‌మహల్ అని ఏ స్మారకాన్ని పిలుస్తారు?
6. గోల్ గుంబజ్ ఎందుకు ప్రసిద్ధి చెందినది?
7. జగద్గురు బాదాషా బిరుదు ఎవరికి ఉంది?

**III కింది ప్రశ్నలను గుంపులో చర్చించి, సమాధానాలు రాయండి.**

1. మహ్మద్ గవాన్ సాధనలను తెలపండి.
2. ఐదు షాహి వంశములను పేర్కొనండి.
3. రెండవ ఇబ్రహీమ్ ఆదిల్ షా అన్ని మతాలను ప్రోత్సహించే సుల్తాను అనుటను చర్చించండి.

**IV జతపరచండి**

| ఎ | బి |
|---|---|
| ఆదిల్ షాహి | అహ్మద్ నగర్ |
| కుతుబ్ షాహి | బీరార్ |
| నిజామ్ షాహి | విజయపురం |
| ఇమాద్ షాహి | బీదర్ |
| బరీద్ షాహి | గోల్కొండ |

☆ ☆ ☆

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| పాఠం 3 | భక్తి మార్గాలు మరియు సూఫి పరంపరలు |
|---|---|

## పాఠం పరిచయం

దక్షిణ మరియు ఉత్తర భారతదేశంలో ఆళ్వార్‌లు, దాసులు, మరియు ఉత్తర భారతదేశంలో సాదువులు, సూఫి సాదువులు తమ భక్తి మార్గాల ద్వారా సమాజాన్ని జాగృతి పరచారు ఈ పాఠంలో భక్తి మార్గాలు, ఆశయాలు, అర్థం, లక్షణాలను తెలియ జేశారు దక్షిణ భారతదేశంలో ఆండాళ్, అక్కమహాదేవి, కనకదాసు, పురందరదాసు, శిశునాళ శరీఫ్‌లను పరిచయం చేయబడింది అదేవిధంగా ఉత్తర భారతదేశంలోని కబీర్‌దాస్, గురునానక్, తుళసీదాస్, మీరాబాయి, శ్రీచైతన్యుడు, సూఫి సాదువులను పరిచయం చేయబడింది వీటితో పాటు భక్తిమార్గాలు విభిన్న మతాల మధ్య సాంధించిన సామరస్యం, స్థానిక భాషల అభివృద్ధికి చేసిన సేవలు వివరించడమైంది.

**సామర్థ్యాలు**

1] భక్తి మార్గాల బోధనలు సామాజిక సామరస్యానికి చేసిన సేవలను అర్థం చేసుకోవడం.

2] దాసులు, సాదువులు వాళ్ళ బోధనలను అవగాహనం చేసుకోవడం.

3] సాదువులు బోధించిన విశిష్టమైన తత్వాలను విద్యార్థులకు తెల్పడం.

©KTBS Not to be republished

భారతదేశంలో అనేక రకాల సంస్కృతి, సంప్రదాయాలున్న దేశం ఈ సమాజంలో కులాలు, సంప్రదాయాలు, మూఢనమ్మకాలు వుండేవి. సామాన్య మానవునికి మోక్షం అనేది ఎండమావులుగా ఉండేది. అందువలన వాళ్ళు అర్థాలు కారనే భావంతో మధ్యయుగం సమాజంలో ఉండేది. అటు వంటి సమయంలో పుట్టుకొచ్చిన కొన్ని భక్తి మార్గాలు సూఫి పరంపర సాధువులు ధార్మిక సమాజాన్ని తీర్చిదిద్దుటకు కృషి చేశారు.

వారు విశ్వ సోదరత్వానికి ప్రాముఖ్యతనిచ్చి, మోక్ష సాధనకు భక్తియే ఉత్తమ మార్గమని చాటి చెప్పారు. ఈ సంప్రదాయాన్ని భక్తి మార్గం (భక్తి పంథం) అంటారు.

భక్తి అనేది సంస్కృత పదము భుజ్ అనే మూలం నుండి వచ్చింది భుజ్ అంటే జ్ఞానం అని అర్థం.

**భక్తి మార్గాల సారాంశం :**

1) భక్తి మార్గం మంచి చెడు అను భేద భావాలను ఖండించి సమానత్వాన్ని చాటి చెప్పింది.

2) భక్తి మార్గ సాధువులు మూఢాచారాలను వ్యతిరేకించి, వాటిని ఖండించారు.

3) సాధువులు ప్రజా హృదయాలను ఆకట్టుకొను కార్యాలు చేశారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

4) సూఫి సాధువులు మతం అనగా ప్రేమ మానవసేవ అని చాటి చెప్పారు దేవుడు ఒక్కడే తప్ప చాలామంది లేరని నొక్కి చెప్పారు.

## దక్షిణ భారత దేశ భక్తి పరంపర

### ఆండాళ్



ఆండాళ్

తమిళునాడులోని విష్ణుభక్తులైన 12 మంది ఆళ్వార్ లలో ఆండాళ్ కూడా ఒక్కరు. ఈమె విష్ణుచిత్తురుని పెంపుడు కూతురు. విష్ణు చిత్తుడు ఒక ఆళ్వార్. ఇతనిని పెద్ద ఆళ్వార్ అని పిలిచేవారు. ఆండాళ్ అసలు పేరు గోదాదేవి ఆయె శ్రీ కృష్ణుని భక్తురాలు. శ్రీ విల్లిపుత్తూరు లోగం కృష్ణదేవాలయానికి ఈమె తండ్రి పూలదండ చేసి, దేవుడికి సమర్పించేవారు. ఆండాళ్ శ్రీ కృష్ణున్ని ప్రేమించి, అతనే నా భర్త అని చెప్పేది ఆ మె 'తిరుప్పావై' అనే గ్రంథాన్ని రాసి, దేవుడికి సమర్పించింది తమిళునాడు లో 'తిరుప్పావై' వ్రతం చాలా ప్రసిద్ధి పొందింది.

ఆళ్వారుల ప్రకారం విష్ణు భక్తులందరు సమానులు వారి పుట్టుకను ఎవరు అడగరాదు కుల, భావన ఘోరపాపం ఆమె భావించారు.

### అక్కమహాదేవి



అక్కమహాదేవి

12వ శతాబ్దంలో వచనోద్యమంలో పాల్గొన్న దిట్ట మహిళ అక్కమహాదేవి కన్నడ వచన సాహిత్యానికి ఆమె చేసిన సేవ అపారమైంది. ఆమె శివమొగ్గ జిల్లాలోని ఉడుతడి అను గ్రామంలో జన్మించారు వీరి తండ్రి నిర్మలశెట్టి, తల్లి సుమతి. బాల్యం నుండి శివభక్తురాలు అక్కమహాదేవి చెన్నమల్లిఖార్జునుడే తన పతి (భర్త) అని చెప్పేవారు. వీరి తల్లిదండ్రులు బలవంతంగా రాజైన కౌశిక్‌తో వివాహం జరిపించారు. తన గురువు లింగ, జంగమ సేవకు అడ్డుకుంటున్నారని అక్కమహాదేవి రాజమందిరాన్ని విడిచిపెట్టింది. పట్టు వస్త్రాలను విడిచి బయటకు వచ్చింది అనంతరం కళ్యాణకు వెళ్ళి బసవేశ్వరుడు స్థాపించిన అనుభవ మంటపంలో కొంతకాలం బస చేసింది. అక్కడ చెన్నమల్లిఖార్జున అను సంపుటిలో అనేక వచనాలు రాశారు శివభక్తులందరికి అక్కమహాదేవి అంటే అపారమైన గౌరవం ఉంది చివరి రోజులో కళ్యాణ మండి శ్రీ శైలం వెళ్ళారు. ఆఖరున అక్కడ కదిలే వనంలో శివైకైంకర్యం పొందారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**పురందరదాసు (క్రీ.శ 1480-1564)**



పురందరదాసు

వీరు కన్నడ దాస సాహిత్యపు ఒక ప్రముఖ వ్యక్తి. పురందరదాసు పురందరగడలో జన్మించారు. వీరి అసలు పేరు శ్రీనివాస నాయకుడు తండ్రి వరదప్ప నాయకుడు మరియు తల్లి లీలావతి వీరి పత్ని లక్ష్మీబాయి ధర్మనిష్టురాలని పేరు పొందింది.

లోభి, నాస్తికుడైన శ్రీనివాస నాయకుడు భగవంతుని పరీక్షలో ఓడిపోయి, తనకున్న ఆస్తినంతా త్యాగం చేసి, పరమాత్ముని నామ స్మరణంలో నిమగ్నమయనారు వీరు కీర్తనలు పాడుతూ అనేక ఊర్లు తిరుగుతూ శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంకు చేరారు. అక్కడ వ్యాసరాయలు వీరికి దీక్షను ఇచ్చి "పురందర" అని నామకరణం చేశారు. ఆవిధంగా పురందరదాసు అయ్యారు వీరి కీర్తనల ద్వారా ప్రజల మూఢ నమ్మకాలను ఖండించారు. వీరిని "కర్నాటక సంగీత పితామహుడు" అని పిలుస్తారు. 'పురందర విఠల' అని అనేక కీర్తనల సంపుటిని రచించారు 'దాసులు అనగా పురందరదాసులయ్యా' అని తమ గురువైన వ్యాసరాయల నుండి పొగడ్తలు పొందారు.

**కనకదాసు (సుమారు క్రీ.శ 1508 - 1606)**



కనకదాసు

దాస సాహిత్యంలో ఒక ప్రముఖ కీర్తనాకారుడైన కనకదాసు సుమారు క్రీ.శ 1508లో హావేరి జిల్లాలోని బంకాపురం తాలూకా బాడ గ్రామంలో జన్మించారు వీరి అసలు పేరు తిమ్మప్ప. బీరప్ప మరియు బచ్చమ్మ వీరి తల్లిదండ్రులు. వీరు వీరుడూ అవును కవియూ అవును బాడగ్రామం చుట్టు ప్రక్కల 78 గ్రామాలకు పెద్దగా మరియు పన్ను అధికారిగా ఉండేవాడు. లోహపు బాయిలర్ నిండుగా బంగారం దొరికినందు వలన అతను కనకనాయకుడు అని ప్రసిద్ధి పొందాడు. కుటుంబ జీవనంలో వైరాగ్యం వచ్చి, వ్యాసరాయ శిష్యుడు అయ్యాడు తరువాత కనకదాసు అని పిలిచారు. వీరు అనేక కీర్తనలు రచించారు "ఆదికేశవ" వారిసంపుటి నామం అయ్యింది. కాగినెలె ఆదికేశవ వీరి ఇష్టదైవం. వీరు పాడు కీర్తనలో సమాజంలోని మూఢనమ్మకాలను ఖండిస్తూ. భగవంతుని చేరే సరళ మార్గాన్ని బోధించారు. వీరి కీర్తనల ద్వారా కులవ్యవస్థను ఖండించారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**బంగారపు రంధ్రం :** ఉడుపి దేవాలయం లోపలికి కనకదాసునికి ప్రవేశం చుటకు అక్కడి పురోహితులు నిరాకరించారు. అపుడు కనకదాసుని భక్తికి మెచ్చిన శ్రీకృష్ణడు పశ్చిమ ముఖంగా తిరిగి రంధ్రం **(కిండి)** ద్వారా దర్శనం ఇచ్చాడని చరిత్ర ఉంది.
కనకదాసుడు హరిభక్తిసార, నళచరిత్ర, రామధాన్య చరిత్ర అనే పద్య కావ్యాలను మోహన తరంగిణి అనే సాంగత్య గ్రంథాలు రచించారు.

### శిశునాళ షరీఫ్

శిశునాల షరీఫ్ కన్నడ మొదటి ముస్లిం అనుభవ కవి. వీరిని 'కర్నాటక కబీర్' అని అంటారు. శిశునాళ అనే గ్రామంలో 1819 లో జన్మించారు వీరి తండ్రి ఇమామ్ సాహేబ్, తల్లి హజ్జమా షరీఫ్ బాలుడుగా ఉన్నప్పుడే హిందూ-ముస్లింల రెండు మతాల సామరస్యాన్ని గుర్తించాడు. ముల్కి పరీక్ష ఉత్తీర్ణుడైన షరీఫ్ కొంతకాలం పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేశాడు. ఇతడు శ్రీ గురుగోవింద భట్టు నుండి దీక్ష తీసుకొని, అనేక పద్యాలను రచించారు. ఇతని పదాలలో రివాయత్ (మొహరం పదం) ఉండేది. వాటిలో పోరాట పదాలు, ధార్మిక నీతి పదాలు, సవాల్ జవాబ్ పదాలు ఉంటాయి. శిశునాళలో వీరి సమాధి ఉంది. హిందు ముస్లిం లు ఇద్దరు కూడా వీరిని ఆరాధిస్తున్నారు, కుల, మతాల భేదాలు లేకుండా వీరు మానవతా విలువలు నాటారు.




శిశునాళ షరీఫ్

## ఉత్తర భాంతదేశ భక్తి పరంపర

### కబీర్ దాసు (క్రీ.శ 1398 - 1518)

భక్తి మార్గపు కాలంలో ప్రసిద్ధ సన్యాసి కబీర్దాసు రమానందుని శిష్యుడు హిందూ-ముస్లిం మతాల వారిలో సౌహార్ధం, సమానతను పెంచడానికి ప్రయత్నించారు. వీరు వారణాసిలో నేతగార ముస్లిం దంపతులైన నీరు మరియు నీమర పెంపుడుకుమారుడు. కుల వ్యవస్థ, ఆడంబర జీవనం, కుల శ్రేష్టత, ధార్మిక అసమానతలను ఖండించారు అల్లా మరియు రాముడు ఒకే దేవుడు రెండు పేర్లున్నాయి. హిందూ-ముస్లింలు ఒకే మట్టితో తయారు చేసిన కుండలని వర్ణించారు.



కబీర్ దాసు

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

కబీర్ తాను రాముడు మరియు అల్లాల కొడుకు అని చెప్పేవాడు. దేహ దండన, ఉపవాసం, తీర్థయాత్రలు, పవిత్ర స్నానాల వలన దేవున్ని చూడటం సాధ్యం కాదు అయితే పవిత్రమైన భక్తి మార్గం ద్వారా దేవుని చూడవచ్చు అని చెప్పాడు కబీరు తన తత్వాలను సులభంగా అర్థం చేసుకొ నేందుకు దోహాలు (రెండు వరుసల పద్యం) అనే చిన్నకావ్యాలను బోధించాడు కబీరు అనుచరులను కబీరు పంథాలు అని పిలుస్తారు.


## గురునానక్ (క్రీ.శ 1469 - 1539)



గురునానక్

గురునానక్ సిక్కు మత స్థాపకుడు ఇతను ఇప్పటి పాకిస్తాన్‌లోని పంజాబ్‌కు చెందిన **తళవండి** గ్రామంలో 1469 లో జన్మించాడు మెహ్తాకలు, తృప్తా వీరి తల్లిదండ్రులు. హిందూ -ముస్లిం మతాలు ఒకటే అని చెప్పారు. 'గ్రంథ సాహిబ్' అనే సిక్కుల పవిత్ర గ్రంథంలో జపజీలు అనే పాటలున్నాయి దేవుడి పేరును జపించుతూ మంచి కార్యక్రమాలను చేయడానికి సిఖ్ పంథాల మహత్వాన్ని ఇచ్చారు. స్త్రీ-పురుషులు సమానం అని చెప్పాడు. గురునానక్‌కు దేవుడి ఉనికిలో విస్తారమైన నమ్మకం కలిగియుండేవారు, ప్రపంచానికి దేవుడు ఒక్కడే, అతడు సత్యనిత్యుడి చాటి చెప్పాడు. జీవితంలో మోసం, వంచన, దొంగతనం హింస చేయరాదు, గురువునుండి భక్తి, భక్తి నుండి ముక్తిని పొందవచ్చు అని చెప్పాడు, సమాజంలో అరిష్టాలైన విగ్రహారాధన కుల వ్యవస్థ, సతీ సహగమంను ఖండిచారు. దేశ సంచారంలో గురునానక్ కర్నాటకను సందర్శించారు. వీరు బీదర్‌లో బస చేసిన స్థలాన్ని 'నానక్ ఝురా' (తియ్యటి నీటిబుగ్గ) అని అంటారు.

## తుళసీదాస్ (క్రీ.శ 1532 - 1623)



తుళసీదాస్

ఉత్తర భారతదేశంలో భక్తి మార్గాన్ని ప్రతిపాదించిన వారిలు తులసీదాసు అగ్రగణ్యులు. బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి, హింది సాహిత్యానికి చేసిన సేవ అపారమైంది "రామచరిత మానస" అనే గ్రంథాన్ని రాశారు. ఇది హింది సాహిత్యాలలో శ్రేష్ఠమైనది ఉత్తర భారత దేశంలో ఇతని తుళసి రామాయణం జనప్రియం అయింది తుళసీదాసు రామభక్తుడై దైవభక్తి పరిశుద్ధమైన జీవనం, ప్రేమ, సహనం ఔదార్యాలను జన సమూహంలో నాటారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**మీరాబాయి (క్రీ.శ. 1498 - 1569)**



మీరాబాయి

"కలియుగ రాధ" అని పిలువబడు మీరాబాయి సాదువు భారతదేశంలో ఈమె కీర్తనలు జనప్రియమయ్యాయి ఈమె రాజస్థాన్‌లో రాజపుత్రుల రాజకుమారిగా పుట్టింది. మేవాడ రాజకుమారుడితో వివాహం అయ్యింది. బాల్యం నుండి ఆధ్యాత్మికంగా పెరిగి సమయమంతా భగవంతుని పూజధ్యానం, కీర్తనలకు ఉపయోగించేది ఈమె కృష్ణుని ఆరాధించుట చూచిన అత్త కఠినంగా విరోధించింది ఇది సహించలేని మీరాబాయి రాజమందిరం విడిచి శ్రీ కృష్ణ క్షేత్రమైన బృందావనానికి వెళ్ళింది. మీరాబాయి రచించిన కీర్తనలలో భక్తి ప్రేమతో నిండి ఉండేది గిరిధర గోపాలుడు ఈమె ఆరాధ్యదేవం ఆమె వందలాది భజనల వలన మీరాబాయి అందరి మనస్సులో శాశ్వతంగా నిలిచారు.

**శ్రీ చైతన్యుడు (క్రీ.శ 1485-1533)**



శ్రీ చైతన్యుడు

శ్రీ చైతన్యుడు పశ్చిమ బెంగాల్‌లోని నవద్వీపంలో (నాడియ) క్రీ.శ1485లో జన్మించాడు. జగన్నాథమిశ్రా మరియు సచీదేవి ఇతని తల్లిదండ్రులు. **విశ్వంబర** ఇతని మొదటి పేరు. ఈశ్వరిపురి ఇతని గురువులు శ్రీ చైతన్యుడు తన 25వ ఏట సంసారాన్ని త్యజించి సన్యాసాన్ని స్వీకరించాడు. వీరు కుల, బేధాలను వ్యతిరేకించారు. ముక్తికి భక్తి ఒక్కటే మార్గమని తెలిపారు విశ్వప్రేమే దేవుడికి ప్రేమ కలుగు మొదటి అడుగు అని బోధించాడు. వీరు భారతదేశమంతటా తీర్థయాత్రలు చేసి, ప్రేమ సందేశం చాటి చెప్పారు అందుకే ప్రేమ, సహోదరభావం, దానగుణం మొదలగునవి శ్రీ చైతన్యుడి బోధనలలోని సారాంశం. ఇప్పటి హరేకృష్ణుని మార్గం. వీరినుండి ప్రభావితమైంది శ్రీ చైతన్యున్ని శ్రీ కృష్ణుని అవతారమని పరిగణించు బెంగాల్‌లోని ప్రజలు వీరిని "చైతన్య మహాప్రభు" అని పిలిచారు

**భక్తి మార్గాల పరిణామాలు**

- భక్తి సాదువులు హిందూ - ముస్లిం మత సామరస్యం సాధించడానికి కారకులయ్యారు.
- భక్తి సాధువుల ప్రజలు మాట్లాడు స్థానిక భాషలలో సాహిత్య రచన చేశారు. దీనివల్ల భారతీయ భాషలు వృద్ధి చెందాయి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## సూఫి మార్గం (పరంపర)

హిందువులలో కబీరు, కనకదాసు, శ్రీచైతన్యుడు మొదలగు వారు సమాజాన్ని చైతన్య పరచినట్లు ముస్లింలలో సూఫి సన్యాసులు మతాన్ని జాగృత పరిచారు. హిందూ -ముస్లింల సామరస్యానికి శ్రమించారు. సూఫి మార్గం అరేబియాలో ఉద్భవించి భారతదేశంలోనికి ప్రవేశించింది.

సూఫి అనే పదం'సాఫ్' అనే పదము నుండి వచ్చింది. సాఫ్ అంటే శుభ్రం తేదా శుచిత్వ అని అర్థం వస్తుంది. సూఫి సాదువులు ముస్లిం ప్రతీకగా గరుకు ఉన్ని బట్టలను (సూఫ్) ధరించేవారు.

## సూఫి మార్గాల సారాంశం

1. దేవుడు ఒక్కడే అతడు సర్వశక్తివంతుడు మనమంతా అతని బిడ్డలమని ప్రతిపాదించారు.
2. మంచి పనులకు మహత్వం ఉంటుందని అన్నారు.
3. మానవులంతా సమానులని చెప్పారు.
4. జాతి పద్ధతిని ఖండించింది.

వీరు కాలక్రమేణ యోగా, వేదాంతం, బౌద్ధమతాల ఆలోచనలకు ప్రభావితులయ్యారు. మతం అనగా ప్రేమ, మానవసేవగా సూఫీలు చాటి చెప్పారు.

## నిజాముద్దీన్ ఔలియ



వీరు భారతదేశ ప్రముఖ సూఫి సాదువు. వీరు ఢిల్లీలో స్థిరపడి, పేదరికంతో జీవించారు. మసీదు ఆవరణంలో గల మైదానంలోని గద్దెమీద వీరి కార్యాచరణాలు జరిపేవారు. వీరికి ఢిల్లీ సుల్తాన్ దానంగా ఇచ్చిన గ్రామాన్ని తిరస్కరించారు. తనను దర్శించడానికి వచ్చే భక్తులకు సద్గుణాలు, కరుణ సందేశాలు ఇచ్చేవారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com


Downloaded from https:// www.studiestoday.com

## ఖ్వాజా బందే నవాజ్

బందే నవాజ్ ప్రఖ్యాత చిస్తి సూఫిసాదువు వీరు ఢిల్లీకి చెందిన నాసిరుద్దీన్ శిష్యులు. బందేనవాజ్ అంటే మొరపెట్టుకునే వారికి ఆదుకునేవాడు అని అర్థం వీరికి గేసుదరాజ్ అని మరొక పేరుంది. గేసుదరాజ్ అంటే పొడవాటి వెంటుకులు కలవాడు అని అర్థం. వీరి అసలు పేరు సయ్యద్ మహమ్మద్ హుసైని. వీరికి సంస్కృతం, అరబిక్. ఫార్శి, ఉర్దు ఇంకా అనేక భాషలు వచ్చేవి వీరు కలబురగికి వచ్చి స్థిరపడ్డాడు రాజు ఫిరోజ్ షా వీరికి గౌరవం ఇచ్చేవారు వీరు ఉర్ధు భాషలో రచనలు రచించారు ఇప్పటికీ వీరి రచనలు కలబురగిలోని దర్గాలో చూడవచ్చును. కలబురగిలో ప్రతి సంవత్సరం ఉరుసు జరుగుతుంది.

## చిస్తి మార్గం

చిస్తి మార్గంలో చిస్తి తెగ ప్రముఖమైంది. దీని స్థాపకుడైన మొయినుద్ధీన్ చిస్తి వీరు అజ్మీర్‌కు వచ్చి స్థిరపడ్డారు. దైవభక్తి, గురుసేవ, సన్మార్గంలో నడవడం చిస్తి అనుచరుల లక్షణం. చిస్తీలకు హిందూ - ముస్లిం మత సామరస్యం గురించి నమ్మకముండేది. వీరు ప్రజల ఉపయోగించు దఖ్ఖన్ (ఉర్దు) భాషలో గ్రంథం రాశారు. ఫతేపూర్‌సిక్రి అనుచోట సలీమ్ చిస్తి ప్రసిద్ధుడైనారు.



**సలీమ్ చిస్తియా సమాధి, ఆగ్రా**

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| | | |
|---|---|---|
| లాహోర్ (ఇప్పటి పాకిస్తాన్) | : | షేఖ్ ఇస్మాయిల్ |
| అజ్మీర్ | : | ఖ్వాజా మొయినుద్దీన్ చిస్తి |
| ఢిల్లీ | : | నిజాముద్దీన్ ఔలియ |
| ఆర్కాట్ | : | టిప్పు మస్తార ఔలియా. |
| కలబురగి | : | ఖ్వాజా బందేనవాజ్ |

**ముఖ్య సంవత్సరాలు (క్రీ.శ)**

| | |
|---|---|
| నిజాముద్దీన్ ఔలియా | 1238 నుండి 1325 |
| కబీర్ దాస్ | 1440 నుండి 1518 |
| గురునానక్ | 1469 నుండి 1539 |
| పురందరదాస్ | 1480 నుండి 1564 |
| శ్రీ చైతన్యుడు | 1485 నుండి 1533 |
| మీరాబాయి | 1498 నుండి 1569 |
| కనకదాసు | 1508 నుండి 1606 |
| తుళసీదాసు | 1532 నుండి 1623 |

**I కింది ఖాళీలను సరియైన పదాలతో పూర్తి చేయండి.**

1. అక్కమహాదేవి వచనాలలో వివరి సంపుటి నామం __________ .
2. పురందరదాసు __________ ఆస్థానంలో ఉండేవారు.
3. ఆదికేశవ అనేది __________ చివరి సంపుటి నామం
4. కర్నాటక కబీర్ అని __________ గారిని పిలుస్తారు.
5. శ్రీ చైతన్యుని అసలు పేరు __________ .
6. సూఫీ సన్యాసి ఖ్వాజా బందే నవాజ్ యొక్క మరొక పేరు __________ .

**II క్రింది ప్రశ్నలకు ఒకే వాక్యంలో సమాధానమివ్వండి.**

1. ఆండాల్ అసలు పేరేమి?
2. అక్కమహాదేవి ఎక్కడ జన్మించారు?
3. కర్నాటక సంగీత పితామహుడు ఎవరు?
4. కనకదాసు తల్లిదండ్రులను పేర్కొనండి?
5. కన్నడ మొదటి ముస్లిం కవి ఎవరు?
6. సిక్కుల పవిత్ర గ్రంథం ఏది?
7. కలియుగ రాధా అని ఎవరిని పిలుస్తారు?

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

8. సూఫి పదానికి అర్థం ఏమి?
9. భారతదేశ సూఫి సాదువులు ఎవరు?
10. చిస్తి తెగ స్థాపకుడు ఎవరు?

**III కింది ప్రశ్నలకు రెండు లేదా మూడు వాక్యాలలో సమాధానాలివ్వండి.**

1. కబీర్‌దాసు బోధించిన సందేశాలు తెల్పండి.
2. గురునానక్ బోధనలు ఏవి?
3. భక్తి మార్గాల పరిణామాలు ఏవి?
4. సూఫి మార్గాల సారాంశాన్ని సేకరించి, రాయండి.

**IV జతపరచండి.**

| ఎ | బి |
|---|---|
| గురునానక్ | సూఫి సన్యాసి |
| శ్రీ చైతన్యుడు | సిఖ్ఖుమతం |
| నిజాముద్దీన్ ఔలియా | కలియుగ రాధ |
| మీరాబాయి | హరేకృష్ణ మార్గం |

**చర్చించండి.**

భక్తి సాధువులు బోధనల ప్రాముఖ్యత గురించి చర్చించండి.

కార్యాచరణాలు

1. భక్తి సాధువుల ఛాయా చిత్రాలను వివరాలతోపాటు సేకరించండి
2. శ్రీ చైతన్యుడు, గురునానక్, మీరాబాయి, తులసీదాసు, కబీర్ దాస్, సూర్ దాస్ మరియు సూఫి సాధువుల చరిత్రలు చదవండి.
3. మీరాబాయి భజనలు వినండి.
4. సూఫి మార్గాల వివరాలు మరిన్ని సేకరించండి. భారతదేశ బహుమత సమాజం పైన వారి ప్రభావం మరియు ఇప్పటి సన్నివేశాలలో వారి ప్రాముఖ్యతా విషయాలు చర్చించి, సంక్షిప్త నివేదిక తయారు చేయండి.

☆ ☆ ☆



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| పాఠం 4 | నాయకులు, పాలేగార్లు (సామంతులు) మరియు నాడప్రభువులు |
|---|---|

**పాఠం పరిచయం**

విజయనగర పతనం తర్వాత  కొన్ని దశాబ్దాలలోనే కర్నాటక ముఖ్యంగా మూడు పరిపాలనా వ్యవస్థలకు లోనైంది అవి ఏవనగా విజయపురం (బీజాపూర్), కెళది మరియు మైసూరు బీజాపూర్ రాజ్యం అంతంచెందిన తరువాత కర్నాటకలోని చాలా భాగాలలో మొగల్ మరియు మరాఠా పరిపాలన జరిగింది, వీరి పాలనలో మధ్యలో కూడా తమ రాజ్యాలను స్వతంత్రంగా మిగిలిన కెళది మరియు మైసూరు రాజ్యాలు విజయనగర పరంపరను తమ ప్రాంతాలలో కొనసాగించుకొని వచ్చాయి.ఇవికాక చిత్రదుర్గం, సురపురం, యలహంక (బెంగళూరు) మొదలగు కొంతమంది సామంతువులు అభివృద్ధి చెందాయి.

**ఈ పాఠంలో కెళది నాయకులు, చిత్రదుర్గపు సామంతులు (పాళెయగార్లు) సురపురం నాయకలు మరియు యలహంక నాడప్రభువుల సాధనలను నిరూపించడమైంది.**

**సామర్థ్యాలు**

1] పెద్ద వెంకటప్ప నాయకుడు మరియు శివప్ప నాయకుల సాధనలను అర్థం చేసుకోవడం.

2] రాణి చెన్నమ్మాజి యొక్క వీరగాధను తెలుసుకోవడం.

3] కెళది నాయకుల పరమత సహనాన్ని గుర్తించడం.

4] చిత్రదుర్గ కుచెందిన రాజవీర మదకరి నాయకుని శౌర్యం మరియు సాధనలను మెచ్చుకోవడం.

5] సురపుర నాల్వడి వెంకటప్ప నాయకుని సాధనలను అర్థం చేసుకోవడం.

6] సురపురం నాయకులు సాంస్కృతిక క్షేత్రానికి ఇచ్చిన సేవలను ప్రశంసించడం.

7] యలహంక నాడప్రభువులైన ఒకటవ కెంపేగౌడ మరియు రెండవ కెంపేగౌడ మరియు వారి సాధనలను తెలుసుకోవడం.

## కెళది నాయకులు (క్రీ.శ 1499 - 1763)

**నాయకులు** : విజయనగర సామ్రాజ్య ఆధీనంలో అనేక చిన్న చిన్న రాజులువుండేవారు, వీరే నాయకులు లేదా సామంత రాజులు (పాళేగార్లు). సామంతురాజుల వశంలో వున్న సీమను పాళెయపట్టు అనేవారు. నాయకులలో కెళది మరియు చిత్రగుర్గ నాయకులు ప్రసిద్ధులు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

విజయనగర కాలంలో శివమొగ్గ జిల్లాలో కెళది రాజ్యం క్రీ.శ 1499లో స్థాపింపబడి, తరువాత అది స్వతంత్రం అయింది. కెళది నాయకులు కర్నాటక తీరప్రాంతం మరియు మలెనాడు ప్రాంతాలను పరిపాలించేవారు.

కెళది సంస్థానం విశాలమైన మరియు సంపద్భరితంగా వుండేది. శివమొగ్గ, దక్షిణ కన్నడ, ఉడుపి, కాసరగోడు, (కేరళ), కొడగు, హాసన, తుమకూరు, చిత్రదుర్గ, ధారవాడ మరియు ఉత్తర కన్నడ జిల్లాల భాగాలను కెళది రాజ్యానికి లోబడి వుండేవి.

**పెద్ద వెంకటప్ప నాయకుడు (క్రీ.శ 1582 - 1629)** : వెంకటప్ప నాయకుడు కెళది రాజులలోనే అత్యంత ప్రఖ్యాతుడు. ఇవని కాలంలో కెళది రాజ్యం సంపూర్ణ స్వాతంత్ర్యంగా వుండేది. ఇతడు తీరప్రాంతాలలో చంద్రగిరి నదివరకు విజయయాత్ర చేశాడు ఉళ్ళాల రాణి అబ్బక్క సహాయంతో పోర్చుగీసులను మంగళూరులో ఇతడు ఓడించాడు విజయపురం ఆదిల్ షాహి సేనను ఓడించి హానగల్‌లో విజయస్తంభం స్థాపించాడు. అన్ని మతాలవారికి ఇతడు ప్రోత్సాహమిచ్చాడు.

**శివప్పనాయకుడు (క్రీ.శ. 1645-1660)**

శివప్ప నాయకుడు కెళది రాజుగా ఉండేవాడు. ఇతడు తీరప్రాంతపు పోర్చుగీసుల కోటలను వశపరచుకొని, 'పడుగడలొడెయ' అనిపించాడు. రాజ్య రక్షణకోసం బేకల్, చంద్రగిరి (కేరళ) మరియు మంగళూరు మొదలైన స్థళాలలో భద్రమైన కోటలను కట్టించాడు. శివప్ప నాయకుడు మత శ్రద్ధ కలిగినవాడైవుండేవాడు.

వ్యాపారాభివృద్ధికోసం వ్యాపార వర్గంవారికి తన రాజ్యంలో వచ్చి వుండటానికి ప్రోత్సాహ మిచ్చాడు గోపాల క్రైస్తవులు వ్యవసాయంలో నిపుణులైయుండటం వల్ల వారిని తన రాజ్యానికి వలస రావడానికి ప్రోత్సాహించి, భూమి మరియు ఇతర కాణుకలను ఇచ్చాడు, అతడు తన రాజ్యంలో పాద్రులు మాత్రం స్థానికులే వుండాలని ఆజ్ఞాపించాడు.

**శివప్ప నాయకుని పన్ను** : శివప్ప నాయకుడు అలవరించిన కందాయ వ్యవస్థను 'పన్ను' అని పిలిచారు ఈ పద్ధతి ద్వారా భూశిస్తును నిర్దిష్టపరచడానికి భూమిని సారవంతం ఆధారంగా వర్గీకరించేవారు పంటలో 1/3 భాగాన్ని పన్ను రూపంలో సేకరింపబడేది. ఇలాంటి క్రమబద్ధపన్ను పద్ధతిని 'శివప్ప నాయకుని పన్ను' అనేవారు పన్ను మలెనాడు సమృద్ధికి కారణమయింది.

**రాణి చెన్నమ్మాజి (క్రీ.శ 1671 - 1696)** : శివప్ప నాయకుని తరువాత అతని కోడలు చెన్నమ్మాజి రాజ్యాన్ని పరిపాలించింది. ఈమె మొగలుల సైన్యాన్ని వెంబడించి శివాజి కుమారుడు ఛత్రపతి రాజరామనునికి రక్షణ నిచ్చిది కన్నడనాడు యొక్క శౌర్యం, త్యాగానికి సంకేతమైన చెన్నమ్మ మైసూరు సైన్యంతో కూడ పోరాడింది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

కెళది రాజులు దేలయాలు, అగ్రహారాలు మరియు వీరశైవ మఠాలను స్థాపించారు ఇక్కేరి అఘోరేశ్వర దేవాలయం శిల్పకళకు ప్రసిద్ధమైనది. మఠాలు దాసోహం (అన్నదాన కేంద్రాలు) మరియు విద్యా కేంద్రాలుగావుండేవి అన్ని మఠాలకు అపార దత్తుదానం ఇచ్చారు చెన్నమ్మాజి మంగళూరులో ఒక క్రైస్తవ దేవాలయానికి నివేశనాన్నిచ్చింది.

మైసూరు తో వరుసపోటీలా మరియు ఆంతరిక యుద్ధాలవలన కెళది రాజ్యం బలహీనపడింది తరువాత హైదరాలి కెళది సంస్థానాన్ని వశపరచుకొన్నాడు.

**ముఖ్య సంవత్సరాలు (క్రీ.శ)**

| | | |
|---|---|---|
| కెళది రాజ్య పరిపాలనాకాలం | - | 1499 - 1763 |
| పెద్ద వెంకటప్ప నాయకుడు | - | 1586 - 1629 |
| శివప్ప నాయకుడు | - | 1645 - 1660 |
| రాణి చెన్నమ్మాజి | - | 1671 - 1696 |
| హైదర్ అలి కెళది రాజ్యాన్ని | - | |
| ఓడించినది | - | 1763 |

**I కింది ఖాళీలను సరైన పదంతో పూరించండి.**

1. పోర్చుగీసువారిని ఓడించుటకు పెద్ద వెంకటప్ప నాయకునికి సహాయపడిన ఉళ్ళాళల రాణి _______ .
2. రాణి చెన్నమ్మాజి మొగలులను వెంబడించి _______ కు రక్షణనిచ్చింది.

**II ఈ క్రింది ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానమివ్వండి.**

1. కెళది చరిత్రలో పడుగడలొడెయ అని ఎవరిని పిలి చేవారు?
2. గోవ క్రైస్తవులను శివప్పనాయకుడు ఎలా ప్రోత్సహించాడు?
3. 'పన్ను' అనగా నేమి?
4. రాణి చెన్నమ్మాజి ఎవరు?

**III కింది ప్రశ్నలకు రెండు లేదా మూడు వాక్యాలో సమాధానాలివ్వండి.**

1. పెద్ద వెంకటప్ప నాయకుని సాధనలు ఏవి?
2. కెళది నాయకులు చేసిన ముఖ్య సాధనలను గురించి రాయండి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## చిత్రదుర్గ నాయకులు

చిత్రదుర్గ నాయకులకు కర్నాటక చరిత్రలో గొప్ప స్థానముంది. వీరు 16 నుండి 18 వ శతాబ్ధాలవరకు సామంతులుగా పరిపాలన జరిపారు.

13 మంది నాయకులు 211 సంవత్సరాల కాలం ఈ సంస్థానాన్ని పరిపాలించారు మత్తి తిమ్మణ్ణ నాయకుడు (క్రీ.శ. 1568 - 1589) ఈ సంస్థానపు మొదటి రాజు ఒకటవ కస్తూరి రంగప్పనాయకుడు (క్రీ.శ. 1603-1652), కస్తూరి చిక్కణ్ణ నాయకుడు (క్రీ.శ 1675 -1686) బిచ్చుగత్తి భరమణ్ణ నాయకుడు (క్రీ.శ 1689 - 1721), హిరే మదకరినాయకుడు (క్రీ.శ 1721-1749) మొదలగువారు ప్రసిద్ధ రాజులు.

### రాజా వీర మదకరి నాయకుడు (క్రీ.శ 1754 - 1779) :

ఇతడు చిత్రదుర్గ నాయకులలో అత్యంత ప్రబల మరియు ప్రసిద్ధుడు. కేవలం పన్నెండు సంవత్సరాలు వున్నప్పుడే సింహాసనమెక్కాడు మదకరి హైదరాలికి అనేక సార్లు యుద్ధాలలో సహాయం చేశాడు. అయితే మదకరి సాహసాన్ని తెలుసుకొన్న హైదరాలి లోలోపల ఈర్ష్యపడ్డాడు. ఇతనిని ఓడించడానికి చిత్రదుర్గపు ఏడుచుట్టల కోటను ముట్టడించాడు. అయితే ఆ బలమైన కోటను వశపరచుకోవడం అసాధ్యంగా ఉండేది. కావున అతని సైనికులు కోట రహస్యదారిని కనిపెట్టి, కాపాలకారులు లేని సమయంలో దొంగరంధ్రంలో (కళ్ళగిండి) కోటను ప్రవేశించడానికి ప్రయత్నించారు. సమయానికి కాపలదారు భార్య ఓబవ్వ తన రోకలితో అనేక శత్రువులను చంపివేసింది. ఇప్పటికీ చిత్రదుర్గకోటలో పశ్చిమదిక్కులో వీరవనిత ఓబవ్వన కిండి (రంధ్రం) వుంది.

ఓడిపోవడాన్ని ఒప్పుకోని హైదరాలి చిత్రదుర్గను మరొకసారి ముట్టడించాడు. భీకర యుద్ధ మొకటి జరిగి మదకరి నాయకుడు ఓడిపోయాడు. మదకరి పరిపాలన తరువాత చిత్రదుర్గ నాయకుల వంశం అంత్యమయింది.

చిత్రదుర్గ ఒక ఆకర్షణీయమైన గిరిదుర్గం, ఏడు చుట్ల కోటను కల్గివుంది, దీని లోపల అనేక దేవాలయాలు, చెరువులు ఉన్నాయి చిత్రదుర్గ నాయకులు అనేక దేవాలయాలను కట్టించారు. భరమసాగర మరియు భీమసముద్రం జలాశయాలు వీరి సేవలు, తమ శౌర్యం, సాహసాలకు చిత్రదుర్గ నాయకులు ప్రఖ్యాతి చెందారు.

### ముఖ్య సంవత్రరాలు (క్రీ.శ)

| | | |
|---|---|---|
| మత్తి తిమ్మణ్ణ నాయకుడు | - | 1568 - 1589 |
| బిచ్చుగత్తి భరమణ్ణ నాయకుడు | - | 1689 - 1721 |
| హిరే మదకరి నాయకుడు | - | 1721 - 1749 |
| రాజవీర మదకరి నాయకుడు | - | 1754 - 1779 |



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**I ఈ కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానమివ్వండి.**

1. మత్తి తిమ్మణ్ణ నాయకుడు ఎవరు?

2. రాజవీర మదకరినాయకున్ని గురించి టిప్పణి రాయండి.

3. ఒనకె (రోకలి) ఓబవ్వను మనం ఇప్పటికీ ఎందుకు జ్ఞాపకం చేసుకుంటాము?

4. చిత్రదుర్గ నాయకులు కట్టించిన చెరువుల పేర్లను తెలపండి.

## సురపురం నాయకులు

యాదగిరి జిల్లాలోని సురపురం కృష్ణా మరియు భీమా నదుల మధ్యలో వుంది క్రీ.శ 1636 నుండి 1858 వరకు 12 మంది నాయక రాజులు పరిపాలన చేశారు. గడ్డిపిడ్డనాయకుడు ఈ వంశ స్థాపకుడు. వీరి పూర్వీకులు విజయనగర సైన్యంలో వుండేవారు విజయనగరం పతనం చెందిన తరువాత పేర్వేరు గుంపులలో చదిరిన గుంపులలో వీరు ఒకరు తరువాత బీజాపూర్ ఆదిల్ షాహీల నుండి సరదేశగతిని పొంది, వాగినగేరిలో పరిపాలన ప్రారంభించారు పీతాంబరి బహరి పిడ్డ నాయకుడు (క్రీ.శ 1687 - 1726) ను క్రీ.శ 1707 లో సురపురాన్ని నిర్మించుట ద్వారా దీనిని రాజధానిగా చేసుకొన్నాడు.

తరువాత ఆంగ్లేయులు మరియు హైదరాబాద్ నిజామ్ ఒప్పందం ప్రకారం ఈ సంస్థానం వారి అధీనానికి వచ్చింది. రాజా కృష్ణప్ప నాయకుడు తరువాత అతని కుమారుడైన రాజా నాల్వడి వెంకటప్ప నాయకుడు (క్రీ.శ 1843-1558) అధికారానికి వచ్చాడు. అదే సమయంలో ఉత్తర భారతదేశంలో ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామపు (క్రీ.శ. 1857) జ్వాల సురపురాన్ని తట్టింది. నాల్వడి వెంకటప్ప నాయకుడు దక్షిణ భారతదేశపు రాజులందరినీ ఒకటిగా చేర్చి. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా యుద్ధం చేయడానికి గురిపెట్టుకున్నాడు అరబ్, రోహిల్లాలను సైన్యంలో చేర్చుకొన్నాడు. అంతేకాక సైన్యానికి తర్ఫీదు ఇవ్వడం ప్రారంభించాడు. వీటన్నింటి విషయాలను పొందిన బ్రిటిష్ అధికారి థార్న్‌హిల్ 24 డిసెంబర్ 1857న కెప్టెన్ క్యాంబల్‌కు పత్రం రాసి క్షిప్ర కార్యాచరణాన్ని చేపట్టమని ఆదేశించాడు

ఆంగ్లేయుల సైన్యం 1858లో సురపురవైపు దూకింది. రెండు సైన్యాల మధ్య తుపాకి గుండ్ల దాడి జరిగింది. కోపంవచ్చిన సురపురం సైన్యం స్టూఆర్ట్ ఎముక విరిగింది. న్యూబెరి నేలపై ఒరిగాడు. ఇక్కడ నాల్వడి వెంకటప్ప నాయకుడు విశేష అరబ్, రోహిల్లాలే సైన్యాన్ని తేవడానికి హైద్రాబాదుకు వెళ్ళాడు. అక్కడ బ్రిటిష్ సైన్యం సురపురంలోనికి ప్రవేశించింది. సురపురం పతనమైంది. హైదరాబాదులో చుట్టుతున్న నాల్వడి వెంకటప్ప నాయకున్ని చూసిన వనపర్తి రాజునుండి విషయాన్ని తెలుసుకున్న హైదరాబాద్ నిజామ్ యొక్క ప్రధానమంత్రి సాలార్‌జంగ్ బ్రిటీషులనుండి తనకేమైనా లాభం దొరకవచ్చునని తెలుసుకొని అతనిని బ్రిటీషులకు ఒప్పించాడు. బ్రిటీషులు

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

నాల్వడి వెంకటప్ప నాయకున్ని సికిందరాబాద్‌లో బంధించారు తర్వాత విచారణ చేశారు మరణశిక్ష విధించినట్లు నాటకం ఆడారు.

బ్రిటిష్ మెడోస్ టేలర్ కోరికప్రకారం ఉన్నత అధికారాన్ని పొందిన గవర్నర్ జనరల్ రాజుగారి మరణ శిక్షను వదిలి పట్టి 4 సంవత్సరాలు పొలిమేరదాటి వెళ్ళే శిక్షను విధించారు రాజును మద్రాస్ సమీపంలోగల చెంగల్పట్టు దుర్గంలో ఉంచడానికి వెళ్ళేటప్పుడు దారిలో విశ్రాంతికని వున్నప్పుడు నాల్వడి వెంకటప్ప నాయకున్ని బ్రిటీషులు మోసంతో తుపాకి కాల్పులలో చంపారు. ఆత్మహత్య చేసుకొన్నారని తప్పుడం విషయాన్ని వ్యాపింపజేశారు.

తరువాత సురపురాన్ని ఆంగ్లేయులు హైదరాబాద్ నిజామ్‌కు కానుకగా ఇచ్చారు. తరువాతి సంస్థాపకులు నిజామ్ ఆధీనంలోనే కాలం గడిపారు చివరకు 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ నిజామ్ సంస్థానం భారతదేశ కూటమిలో చేరిన తరువాత సురపురం కూడ భారతదేశ కూటమిలో చేరింది.

సురపురం నాయకుల రాజకీయ చరిత్రలాగనే వారి సాంస్కృతిక క్షేత్రానికి కూడ తమదే అయిన సేవలు అందించారు, వీరు అనేక జనపర కార్యాలను చేపట్టి, ఇప్పటికీ ప్రజల మనసుల్లో వున్నారు. చెరువులు, బావులు, దేవాలయం, రాజభవనం, కోటలను కట్టించారు. చాలామందికి జహగీరులను ఇచ్చినారు అంతేగాక వీరు కులదైవమైన తిరుపతి వెంకటరమణ మరియు గోపపాలస్వామి నిత్యపూజ కోసం మరియు ఉత్సవాలకోసం జహగీరు భూములను ఇచ్చారు. వీరి ఆస్థానంలో అనేక కళాకారులు, గాయకులు, చిత్రకారులు, శిల్పులు, సాహిత్యవేత్తలు ఆశ్రయం పొందారు. అనేక విలువయుత సాహిత్య గ్రంథాలు విడుదల అయ్యాలు వీరు సర్వమత సహనకారులుగా. చిత్రకళలో సురపుర నాయకుల రాజవంశానికి అగ్రస్థానంవుండేది అచ్చటి చిత్రాలు సాంకేతిక మరియు విన్యాసం ఉన్నత స్థానాన్ని పొందియున్నది మైసూరు సాంప్రదాయిక కళాకృతులు విజయనగర శైలి చిత్రాలు బీజాపూర్ ఆదిల్ షాహి వంశంపు వారి నుంచి వచ్చిన కళాకృతులకంటే సురపురం రాజుల కళాకృతులు తమదే అయిన విశిష్టతను పొందాయి.

లండన్‌లోని కళా సంగ్రహాలయం, ఇంగ్లాండ్‌లోని వివిధ నగరాలు, ఢిల్లీ, ముంబై, హైదరాబాద్‌లోని ప్రాచీన సంగ్రహాలయం మరియు సాలార్‌జంగ్ వస్తు సంగ్రహాలయంలో ఇలాంటి కళాకృతులను చూడవచ్చు.

**ముఖ్య సంవత్సరాలు (క్రీ.శ)**

| | | |
|---|---|---|
| 1. 1636 - 1858 | - | సురపురం నాయకుల పరిపాలనా కాలం |
| 2. 1687 - 1726 | - | పితాంబరి బహరి పిడ్డ నాయకుడు |
| 3. 1843 - 1858 | - | నాల్వడి వెంకటప్ప నాయకుడు |
| 4. ఫిబ్రవరి 9, 1858 | - | సురపురం పతనం |
| 5. సెప్టెంబర్ 17, 1948 | - | సురపురం సంస్థానం భారతదేశ కూటమిల్ సేరినది |

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**I ఈ కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానమివ్వండి.**

1. సురపురం సంస్థాన స్థాపకుడు ఎవరు ?
2. సురపురం రాజధానిని నిర్మించిన రాజు పేరేమిటి?

**II ఈ కింది ప్రశ్నలకు గుంపులో చర్చించి, సమాధానాలివ్వండి.**

1. నాల్వడి వెంకటప్ప నాయకుని సాధన గురించి టిప్పణి రాయండి.
2. సురపురం నాయకుని సాంస్కృతిక సేవలను వివరించండి.

**యలహంక నాడప్రభువులు**

యలహంక నాడప్రభువుల వంశ స్థాపకుడు రణభైరేగౌడ రణ భైరేగౌడ తరువాత జయగౌడ, గిడ్డేగౌడ, కెంపనంజేగౌడ మొదలగువారు పరిపాలించారు. ఈ వంశపు అత్యంత ప్రజాధరణ పొందిన వ్యక్తి పెద్ద కెంపేగౌడ, అందువలన యలహంక నాడప్రభువులు కెంపేగౌడ వంశస్తులుగానే ప్రసిద్ధులు. వీరు విజయనగర రాజులలో నాడప్రభువులుగా వున్నారు. వీరు 16-18వ శతబ్ధాల కాలంలో బెంగళూరు, రామనగరం, తుమకూరు మరియు అవిభజిత కోలారు జిల్లాల కొన్ని భాగాలను పరిపాలించారు. బెంగళూరుకు మొదట యలహంక వీరి రాజధానిగా ఉండేది అందువలన యలహంక నాడప్రభువులు అని పిలువబడ్డారు తరువాత బెంగళూరు మరియు మాగడి వీరి రాజధానిగా ఉండేది.

**పెద్ద కెంపేగౌడ (సుమారు క్రీ.శ 1532-1597)** : పెద్ద కెంపేగౌడ బెంగళూరు నగరాన్ని క్రీ.శ 1537లో స్థాపించాడు. ఇతడు బెంగళూరులో ఒకకోట కట్టి, అక్కడ నుండే పరిపాలన చేశాడు. బెంగళూరులో బసవగుడిలోని బసవన్న దేవాలయం, హలసూరులోని సోమేశ్వర దేవాలయాల నిర్మాణం మరియు గవి గంగాధరేశ్వర దేవాలయం విస్తరణ ఇతని సాధనలు. బెంగళూరులో అనేక చెరువులను నిర్మించిన కీర్తి ఇతనికి చెల్లుతుంది. వాటిలో కెంపాంబుధి చెరువు, దర్మాంబుదిచెరువు హలసూరు చెరువు మరియు సంపంగి చెరువు ముఖ్యమైనవి. శివలింగ గంగాధరేశ్వరుని పరమభక్తుడైన పెద్ద కెంపేగౌడ అనేక ఛత్రాలు మరియు అగ్రహారాలను కట్టించాడు. ధర్మప్రభువుగా పరిపాలన చేసిన ఇతనికి 'ప్రజావత్సల' అనే బిరుదు వుండేది.

**ఇమ్మడి కెంపేగౌడ (సుమారు క్రీ.శ. 1597-1641)** : ఇమ్మడి (రెండవ) కెంపేగౌడ పెద్ద కెంపేగౌడ కుమారుడు. ఇతని కాలంలో విజయపురపు ఆదిల్ షాహీల సేనానాయకుడైన రణదుల్లాఖాన్ క్రీ.శ 2638 లో బెంగళూరును వశపరచుకొన్నారు. తరువాత ఇమ్మడి కెంపేగౌడ మాగడిని రాజధానిగా చేసుకొని, మాగడి మరియు కుణిగల్ సీమ ప్రాంతాలను పరిపాలించాడు. అందువలన ఈ వంశపు రాజులను మాగడి కెంపేగౌడలుగా పిలిచే వాడుక ఉంది. రెండవ కెంపేగౌడ బెంగళూరు నగర ఎల్లలను గుర్తించి, నాలుగు కాపలా గోపురాలను కట్టించాడు. ఇతని కాలంలో బెంగళూరు నేత పరిశ్రమ పెద్ద కేంద్రంగా అభివృద్ధిచెందింది. మాగడి, సావనదుర్గ, హులియూరుదుర్గ, హుత్రిదుర్గ, మొదలగుకోటలను కట్టించాడు. తన తండ్రిలాగనే ఇతడు కూడ కొత్త పల్లెలు, దేవాలయాలు మరియు చెరువులను నిర్మించాడు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఇమ్మడి కెంపేగౌడ తన కుమారులైన ముమ్మడి కెంపేగౌడకు మాగడి సీమను ఇమ్మడి పెద్ద కెంపేగౌడకు కుణిగల్ సీమను అప్పగించాడు ముమ్మడి కెంపేగౌడ (సుమారు క్రీ.శ 1541 - 1674) కరువుకాలం వచ్చిందని కెంపసాగర అను చెరువును నిర్మాణం చేశాడు. ఇమ్మడి పెద్ద కెంపేగౌడ (సుమారు క్రీ.శ 1641 - 1662) వీరుడు మాత్రమేకాదు బహుభాషా పండితుడైనాడు. ఇతనికి 'నవకవితా గుంభపుంభవాణి ' అను బిరుదువుండేది ఇతని రాణులు కుణిగల్ మరియు హులియూరు దుర్గలలో అగ్రహార చెరువు, దేవాలయాలను కట్టించారు.

తరువాత, యలహంక నాడప్రభువుల పరిపాలనా ప్రదేశాలు మైసూరు సంస్థానంలో చేర్చబడ్డాయి.

**ముఖ్య సంవత్సరాలు (క్రీ.శ)**

| | | |
|---|---|---|
| సుమారు క్రీ.శ 1532- 1597 | - | పెద్ద కెంపేగౌడ |
| సుమారు క్రీ.శ 1597 - 1641 | - | ఇమ్మడి కెంపేగౌడ |
| సుమారు క్రీ.శ 1641 - 1674 | - | ముమ్మడి కెంపేగౌడ |
| సుమారు క్రీ.శ 1641 - 1662 | - | ఇమ్మడి పెద్ద కెంపేగౌడ |

**మీకు తెలిసుండనీ**

ఇమ్మడి కెంపేగౌడ కట్టించిన కావలి గోపురాలు ఇక్కడున్నాయి, ఉత్తరాన - మేఖ్రీసర్కిల్, దక్షిణాన - లాల్‌బాగ్, తూర్పున - అలసూరు మరియు పశ్చిమాన -గవిగంగాధరేశ్వర.

**I ఈ కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానమివ్వండి**

1. యలహంక నాడప్రభువుల వంశ స్థాపకుడు ఎవరు?
2. బెంగళూరు నగర స్థాపకుడు ఎవరు?
3. యలహంక నాడప్రభువుల రాజధానులను పేర్కొనండి.
4. ఇమ్మడి పెద్ద కెంపేగౌడకు గల బిరుదు ఏమిటి?

**II కింది ప్రశ్నలకు రెండు - మూడు వాక్యాలలో సమధానాలివ్వండి.**

1. పెద్ద కెంపేగౌడ సాధనలేవి?
2. ఇమ్మడి కెంపేగౌడ గురించి ఒక టిప్పణి రాయండి.

**కార్యాచరణం :** యలహంక నాడప్రభువులు బెంగళూరు మరియు చుట్టుప్రక్కల చెరువులను నిర్మించారు. ఇప్పుడు అనేక చెరువులు మాయమైనాయి దీని పరిణామమేమిటో చర్చించి, ప్రభుత్వానికి పంపించుటకు ఒక నివేదిక తయారుచేయండి.

☆ ☆ ☆

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| పాఠం 5 | మైసూరు ఒడెయార్లు |
|---|---|

## పాఠం పరిచయం

మైసూరు ఒడెయార్ రాజవంశీయులను పరిచయంచేయడం, తరువాత హైదరాలి, టిప్పుసుల్తాన్ పరిపాలనను పరిచయం చేయడం నాల్వడి కృష్ణరాజ ఒడెయార్ ప్రముఖ మైసూర్ ఒడెయార్‌ల గురించి తెలుసుకోవడం, వీరి పరిపాలన కాలంలోనున్న ప్రముఖ దివానుల గురించి పరిచయంచేయడం

మైసూర్ ఒడెయార్ వంశస్తులు విజయనగర సామ్రాజ్యం లాగా రాజ్య పరిపాలన చేశారు సమాజ - సంస్కృతికి అపారమైన సేవ చేశారు వీరు సుధీర్ఘకాలం పరిపాలన చేసి, ప్రజల ప్రేమ, గౌరవాలకు పాత్రులైనారు.

### సామర్థ్యాలు

1 చిక్క దేవరాజు ప్రజా సంక్షేమ సాధనలు మెచ్చుకోవడం
2. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా హైదర్ ఆలి, టిప్పుసుల్తాన్ జరిపిన పోరాటాలకు కారణాలు పరిణామాలను అర్థం చేసుకోవడం
3. హైదర్ ఆలి మరియు టిప్పుసుల్తాన్‌ల సాధనలు తెలుసుకోవడం
4. నాల్వడి కృష్ణరాజ ఒడెయార్ సమాజ సేవలను తెలుసుకోవడం
5. భూపటంలో మైసూరు రాజ్యపు చారిత్రక స్థలాలను గుర్తించడం.

©KTBS Not to be republished

## ప్రముఖ మైసూరు ఒడెయార్‌లు

యదురాయ మైసూర్ ఒడెయార్ వంశపు మొదటరాజు (క్రీ.శ 1399 - 1423) వీరి రాజ్య చిహ్నం గండభేరుండ ఒడెయార్‌ల ప్రారంభపు రాజధాని శ్రీరంగపట్టణం.

### చిక్క దేవరాజ ఒడెయార్ (క్రీ.శ 1673-1704)


చిక్కదేవరాజ ఒడెయార్

చిక్కదేవరాజ ఒడెయార్ వంశ ప్రారంభపు ప్రసిద్ధరాజు ఇతను ప్రజా సంక్షేమ సాధనలు చేసారు చిక్కదేవరాజ ఒడెయార్ పద్దెనిమిది శాఖలు గల 'అఠార' కచేరిని తెరిచారు. శ్రీరంగపట్టణం దగ్గర పశ్చిమాన కావేరినదికి అడ్డంగా ఆనకట్టు నిర్మించి, వ్యవసాయానికి నీరు ఒదిగించాడు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

పరిపాలనలో మితవ్యయం (పొదుపు) అమల్లోకి తెచ్చి, రాజ్య ఖజానాను సంపన్నం చేసి, 'నవకోటి నారాయణ' అను బిరుదుకు పాత్రుడైనాడు.

చిక్కదేవరాజ ఒడెయార్ కాలంలో మైసూరు సంపద్భరిత రాజ్యంగా ఉండేది. ఇతని మరణానంతరం బలహీన రాజులు పాలించారు దీనివల్ల దళవాయిలు అను అధికారులు పరిపాలనను రాజుపేరుతో నడిపించారు.



అఠారా కఛేరి, మైసూరు

©KTBS Not to be republished

## హైదర్ ఆలి మరియు టిప్పుసుల్తాన్

### హైదర్ ఆలి (క్రీ.శ 1761 - 1782)



హైదర్ ఆలి

హైదర్ ఆలి దళవాయి నంజరాజయ్య సైన్యంలో సమర్థుడైన సేనాని, శూరుడు సాహసవంతుడైన అతడు యుద్ధాలలో విజయం సాధించి, దశ దశలుగా తన సేనాబలం, ధనబలం వృద్ధి చేసుకున్నాడు. ఈ విధంగా రాజు గౌరవానికి పాత్రుడయ్యాడు అంతేకాకుండా మైసూర్ రాజ్యాన్ని సంధిగ్ద రాజకీయంనుండి కాపాడినాడు రాజధానిలో సైనికుల తిరుగుబాటు ఏర్పడినప్పుడు హైదర్ ఆలి నంజరాజును (దళవాయి) ప్రక్కకు నెట్టి రాజ్యాధికారం చేపట్టాడు. రాజ్యపు కార్యకర్తగా పిలుచుకొని రెండవ కృష్ణరాజ ఒడెయార్‌ను సంహాసనం నుండి దింపేశాడు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

అధికారం స్వీకరించిన తరువాత ప్రారంభం నుండే హైదరఆలి రాజ్యాన్ని విస్తరించడంలో నిమగ్నుడయ్యాడు మొదట కెళది రాజ్యాన్ని జయించాడు అక్కడి అపారమైన ధన కనకాదులను వశపరచుకొని తన ధనబలాన్ని మరింత పెంచుకున్నాడు తరువాత చిత్రదుర్గ కోటను అతి కష్టంమీద వశపరచుకొన్నాడు.

**ఆంగ్లేయులతో పోరాటం** : వ్యాపారులుగా భారతదేశానికి వచ్చిన ఆంగ్లేయులు క్రమేణ రాజకీయ శక్తిగా ఎదిగారు హైదర్ ఆలి దక్షిణ భారతదేశంలో రాజ్యాన్ని విస్తరించడం ఆంగ్లేయులు సహించలేక పోయారు. దీనివల్ల హైదర్‌అలి మరియు ఆంగ్లేయుల మధ్య సంఘర్షణ అనివార్యమైంది.

| |
|---|
| హైదర్ ఆలి మరియు అతని కుమారుడైన టిప్పు సుల్తాన్ ఆంగ్లేయులతో చేసిన నాలుగు యుద్ధాలను 'మైసూరు యుద్ధాలు' లేదా 'ఆంగ్లో - మైసూరు యుద్ధాలు అంటారు. |

మొదటి మైసూరు యుద్ధంలో ఆంగ్లేయులు అపారమైన హానికిలోనైనారు. తప్పనిసరి పరిస్థితులలో ఆంగ్లేయులు మద్రాసు ఒప్పందానికి ముందుకొచ్చారు. మద్రాసు ఒప్పందం ముఖ్య ఉద్దేశ్యం ఏదనగా, హైదర్ ఆలి లేదా ఆంగ్లేయుల మీద ఏదైనా శత్రు రాజ్యం ఆక్రమణ చేసినచో పరస్పరం రాజ్యాలు సహాయపడాలి ఈ ఒప్పందం హైదర్ ఆలి గొప్పతనాన్ని పెంచింది.

©KTBS Not to be republished

కొన్ని సంవత్సరాల తరువాత ఆంగ్లేయులు, మరాఠులు మైసూరును ఆక్రమించుకొన్నప్పుడు ఒప్పందాన్ని గాలికొదిలి తటస్థులయ్యారు. హైదర్ ఆలి కోపగించుకుని ఆంగ్లేయులను యుద్ధానికి పురిగొల్పాడు. ఆ యుద్ధమే రెండవ మైసూరు యుద్ధం. యుద్ధం జరుగుతున్నప్పుడు హైదార్ ఆలి ప్రాణాలర్పించాడు. అయితే, ఆ యుద్ధాన్ని అతని కుమారుడైన టిప్పుసుల్తాన్ కొనసాగించాడు

**హైదర్ ఆలి సాధనలు** : హైదర్ ఆలీ సమకాలీన రాజకీయాన్ని బాగా తెలుసుకున్నాడు. చదవడం, రాయడం రాకున్ననూ కన్నడంతోపాటు పలుభాషలు మాట్లాడటంలో ప్రావీణ్యుడు. అతడు మైసూరు సామ్రాజ్య విస్తరణను వృద్ధి చేశాడు వీరుడు, యోధుడు, దక్షత కల్గిన పరిపాలకుడైన హైదర్ ఆలీకి కర్ణాటక చరిత్రలో ప్రముఖ స్థానం ఉంది, బెంగళూరులో గల సుందరమైన లాల్‌బాగ్ ఉద్యానవనం అతనినుండే ప్రారంభమైంది.

**టిప్పుసుల్తాన్ (క్రీ.శ 1782-1799)**

హైదర్ ఆలి కుమారుడే టిప్పు సుల్తాన్ తన తండ్రికాలపు యుద్ధాలలో విజయం సాధించిన బాలవీరునిగా ప్రఖ్యాతి చెందాడు. తనను సుల్తాన్ అని ప్రకటించుకున్నాడు.



Downloaded from https:// www.studiestoday.com


Downloaded from https:// www.studiestoday.com

తన తండ్రి మరణానంతరం ఆ సమయంలో జరుగుతున్న యుద్ధాన్ని కొనసాగించాడు. టిప్పు సుల్తాన్‌కు సహాయపడటానికి ఎవరూ ముందుకు రాలేదు టిప్పు సుల్తాన్ ఒంటరిగా ఆంగ్లేయులను ఎదుర్కొనడంతో పాటు ఆంగ్లేయులతో 'మంగళూరు శాంతి ఒప్పందం' చేసుకున్నాడు ఈ మంగళూరు శాంతి ఒప్పందం ఉభయపక్షాలకూ హితకరంగా ఉండేది ఇరువురు జయించిన ప్రదేశాలను వదిలిపెట్టి యుద్ధ ఖైదీలను వెనక్కు పంపారు. టిప్పుసుల్తాన్ ప్రఖ్యాతిని పెంచింది.


టిప్పుసుల్తాన్

కొద్ది కాలంలోనే టిప్పుసుల్తాన్ మరియు ఆంగ్లేయుల మధ్య ఇంకా రెండు యుద్ధాలు జరిగాయి టిప్పుసుల్తాన్ మరియు ఆంగ్లేయులకు మధ్య పరస్పర ద్వేషాలు మరియు అపనమ్మకాలే ఈ యుద్ధాలకు మూల కారణాలయ్యాయి.

మూడవ మైసూర్ యుద్ధంలో ఆంగ్లేయులు ఆక్రమణలు చేస్తూ, టిప్పు సుల్తాన్ రాజధానియైన శ్రీరంగ పట్టణాన్ని ముట్టడించారు. టిప్పుసుల్తాన్‌కు వేరే మార్గం తోచక ఆంగ్లేయులతో శాంతి ఒప్పందం చేసుకున్నాడు. ఈ శాంతి ఒప్పందం ప్రకారం అతడు తన అర్ధం రాజ్యాన్ని ఆంగ్లేయులకు ఒప్పించాడు. యుద్ధ నష్టంగా 330 లక్షల రూపాయిలు పరిహార ధనం ఇవ్వాల్సివచ్చింది, అందుకు తన ఇద్దరు పిల్లలను ఆంగ్లేయుల వద్ద తాకట్టు పెట్టాడు.




యుద్ధ పరిణామంగా టిప్పుసుల్తాన్ అవమానపడ్డాడు. ఆంగ్లేయులను భారతదేశం నుండి తరిమికొట్టాలని దృఢ సంకల్పం చేసుకున్నాడు ఇది నాల్గవ మైసూరు యుద్ధానికి నాంది అయ్యింది. యుద్ధంలో శ్రీరంగపట్టణం ముట్టడికి లోనైంది టిప్పుసుల్తాన్ వీరావేశంతో పోరాడి 1799 లో మరణించాడు. టిప్పుసుల్తాన్ మైసూరు పులిగా ప్రసిద్ధుడై నాడు.

టిప్పుసుల్తాన్ మరణానంతరం మైసూర్ రాజ్యం ఆంగ్లేయుల వశమయ్యింది. ఆంగ్లేయులు ఒడెయార్ రాజవంశపు ముమ్మడి కృష్ణరాజ ఒడెయార్‌కు రాజ్యాన్ని హస్తాంతరం చేశారు. అయితే మైసూరు ఆంగ్లేయులకు ఆశ్రిత రాజ్యమయింది.

**టిప్పు సుల్తాన్ వ్యక్తిత్వం మరియు సాధనలు**

- విజ్ఞానక్షేత్ర సాధనల గురించి అతనికి ఉత్తమ నేర్పు ఉండేది. అతడు మంచి గ్రంథాలయం కల్గి ఉండేవాడు. అతడు బెంగళూరులోని రాజమహలు, శ్రీరంగపట్టణంలోని

©KTBS Not to be republished




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

వేసవి రాజమహలు (దరియా దౌలత్) కట్టించాడు. రాజమహలు గోడలు చావణి మరియు స్తంభాలపైన చారిత్రాత్మక చిత్రాలు ఆకర్షణీయంగా యున్నాయి.



బెంగళూరు రాజమహలు



దరియా దౌలత్, శ్రీరంగపట్టణం

©KTBS Not to be republished

- టిప్పు సుల్తాన్ రాజ్య సమృద్ధి కొరకు చాలా కష్టపడ్డాడు తన రాజ్యంలో మల్బరి (రేష్మ) వ్యవసాయం విస్తారంగా అభివృద్ధి చేశాడు. ఇది అతని ముఖ్య సాధనలలో ఒకటి కాగితం తయారీ పరిశ్రమను స్థాపించాడు. ఫ్రెంచ్ అధికారుల సహాయంతో తన సైన్యాన్ని అత్యాధునికంగా తీర్చిదిద్దాడు.




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

శ్రీరంగపట్టణంలో ఫిరంగులను రెక్కి చేస్తుండేవాడు టిప్పుసుల్తాన్ రాకెట్ ఉపయోగించే సాంకేతిక పరిజ్ఞానం సంపాదించడం కూడా ఒక విశేషం.

- టిప్పు సుల్తాన్ కొన్ని దేవాలయాలకు మాన్యం (దత్తి), ధానాలను శృంగేరి మఠానికి బహుమానాలు ఇచ్చాడు. రైతులకు అనుకూలమగు పన్నులు భూసాగుబడి మరియు అప్పులు మొదలైన సౌకర్యాలు ఒదిగించారు.
- శ్రీరంగపట్టణంలో గల హైదర్ ఆలి సమాధి మరియు జుమ్మామసీదు టిప్పు సుల్తాన్ భవ్య నిర్మాణాలు. మసీదు యొక్క ఉన్నతమైన మినారులు ఆకర్షణీయంగా ఉన్నాయి బెంగళూరులో టిప్పు సుల్తాన్ యొక్క అందమైన రాజమహలు ఉంది.



జుమ్మామసీదు, శ్రీరంగపట్టణం

## ముమ్మడి కృష్ణరాజ ఒడెయార్ (క్రీ.శ 1799-1831)



ముమ్మడి కృష్ణరాజ ఒడెయార్

టిప్పు సుల్తాన్ మరణంతో మైసూరు చరిత్రలో పోరాటపు యుగం అంత్యమయ్యింది ఆంగ్లేయులు మైసూరు సామ్రాజ్యంను వశపరచుకొన్నారు. దానిని నాల్గు విభాగాలుగా విభజించారు. ఆంగ్లేయులకు వారి మిత్రులైన మరాఠులు. నిజాములు మూడుభాగాలను పంచుకొన్నారు. మిగిలిన ఒక భాగంను మైసూరు ఒడెయార్ వంశానికి ఇచ్చారు, అంతేకాకుండా ముమ్మడి కృష్ణరాజ ఒడెయార్‌ను అధికారానికి తెచ్చారు. కృష్ణరాజ ఒడెయార్ ఇంకా ఐదు సంవత్సరాలు బాలుడుగా యుండడం వలన అధికారాన్ని పూర్ణయ్యకు అప్పగించి, అతనిని దివాన్‌గా నియమించడమైనది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ముమ్మడి కృష్ణరాజ ఒడెయార్ శివమొగ్గ జిల్లాకు చెందిన బిదనూరు నగర ప్రదేశంపై తిరుగుబాటును సరిగా అణచివేయని కారణంగా 1831 లో అతనిని అధికారంనుండి దించేశారు. మైసూరు సంస్థానంలో కమీషనర్ పాలనను అమల్లోకి తెచ్చారు.

### కమీషనర్ అధికారం (క్రీ.శ 1831-1881)

### మార్క్ కబ్బన్ (క్రీ.శ 1834-1861)




మార్క్ కబ్బన్

మార్క్ కబ్బన్ రాజ్యంలో అనేక పరిపాలనా సంస్కరణలు అమల్లోకి తెచ్చాడు. ఇతడు రాజధానిని మైసూరు నుండి బెంగళూరుకు మార్చాడు. మైసూరును అధికార ఘటకాలుగా విభజించి, వాటిని సూపరిడెంట్ (Superident) ఆధ్వర్యంలో ఉంచారు. అధికార ఘటకాలను జిల్లాలు మరియు తాలూకాలుగా విభజించడమైంది న్యాయ వ్యవస్థ మరియు పోలీస్ వ్యవస్థ ఉత్తమ రీతిలో ఉండేది. కన్నడను అధికార భాషగా ప్రకటించారు.

కొత్త రహదారులు నిర్మించారు దాని పరిణామంగా రాజ్యంలోని అన్ని ప్రముఖ నగరాలు బెంగళూరుకు నేరుగా సంపర్కం పొందాయి. వంతెనలు నిర్మాణమైనాయి మరియు టెలిగ్రాఫ్ తంతులు వేయబడ్డాయి 1859 లో బెంగళూరు నుండి జోలార్ పేట మధ్య రైలు మార్గం వేయడం ప్రారంభించారు. ఇది మైసూరు సామ్రాజ్యపు మొదటి రైలు మార్గం. ఇతడు 1861 కమీషనర్ పదవికి రాజీనామా చేశాడు ఇతని పేరుతో బెంగళూరులో కబ్బన్ ఉద్యానవనం ఉన్నది.

### లూయి బెంథమ్ బౌరింగ్ (క్రీ. శ 1862-1870)



లూయి బెంథమ్ బౌరింగ్

లూయి బెంథమ్ బౌరింగ్ 1862లో ముఖ్య కమీషనర్ గా అధికారం స్వీకరించాడు. ఇతడు మైసూరు సామ్రాజ్యంను పూర్తి అధికారాలను మార్చేశాడు నందిదుర్గ నగరం మరియు అష్టగ్రామాలు అధికార ఘటకాలైనాయి. సమగ్ర పర్యవేక్షణను కమీషనర్ చూస్తుండేవాడు భూ - శిస్తు వ్యవస్థ చూస్తుండేవాడు న్యాయవ్యవస్థ మరియు పోలిస్ వ్యవస్థను చూస్తుండేవాడు. సార్వజనిక విద్యాశాఖతో విద్యలో సంస్కరణలు జారీచేశాడు 1870లో బౌరింగ్ కమీషనర్ పదవికి రాజీనామ చేశాడు ఇద్దరు కమీషనర్‌లు మైసూరు సామ్రాజ్యానికి భద్ర బునాది వేసారు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## పదవ చామరాజ ఒడెయార్ (క్రీ. శ 1881-1894)



పదవ చామరాజ ఒడెయార్

క్రీ.శ 1881లో పదవ చామరాజ ఒడెయార్‌కు ఆంగ్లేయులు సామ్రాజ్యమును పునః అప్పగించారు. దీనిని పునర్దానం అంటారు. పదవ చామరాజ ఒడెయార్ చేతికింద రంగాచారి మరియు K శేషాద్రి ఐయ్యర్‌లు దివానులుగా పరిపాలన చేశారు. ఇతని కాలంలోనే ప్రజాప్రతినిధి సభ (1881) ప్రారంభమయ్యింది.

## నాల్వడి కృష్ణరాజ ఒడెయార్. (క్రీ. శ 1902-1940)



నాల్వడి కృష్ణరాజ ఒడెయార్

పదవ చామరాజ ఒడెయార్ కల్కత్తా కు వెళ్ళినప్పుడు అచ్చుటనే అనారోగ్యంతో మరణించారు. వారి ఉత్తరాధికారిగా నాల్వడి కృష్ణరాజ ఒడెయార్ అధికారం స్వీకరించారు. వీరు అధికారం స్వీకరించినప్పుడు (1895) కేవలం పదకొండు సంవత్సరాల బాలుడు. అందువలన అతని తల్లి కెంపనంజమ్మణ్ణి రాజ్యభారంను చూసుకునేవారు. 1902లో నాల్వడి కృష్ణరాజ ఒడెయార్ అధికారం ప్రారంభమయ్యింది మంచి విద్యావంతులు అయిన వీరు మైసూరు రాజ్యంను తన సుదీర్ఘ పరిపాలనలో ఒక మాదరి సామ్రాజ్యంగా రూపుదిద్దారు. దూరదృష్టి కలిగినవారు కులం, మతం, బేధం లేకుండా అందరిని సమానంతో చూసుకునేవారు. అందరికి తన రాజ్యంలో పనిచేయు అవకాశం కల్పించాలనే శిఫారస్సు పొందడానికి మిల్లర్ కమిషన్ ప్రవేశపెట్టారు.

## నాల్వడి కృష్ణరాజ ఒడెయార్ ప్రముఖ సాధనలు

నాల్వడి కృష్ణరాజ ఒడెయార్ ప్రముఖ సాధనలు క్రింది విధంగాఉన్నాయి:

- జె.ఎన్.టాటా బెంగళూరులో విజ్ఞాన సంస్థను ప్రారంభించుటకు317 ఎకరాల భూమి మరియు ఐదు లక్షలకు పైగా అపారధనసహాయం చేశాడు.
- 1907లో న్యాయ విధాయక సభను స్థాపించి, ప్రజల సమస్యలను చర్చించి, పరిష్కరించు అవకాశం కల్పించాడు.
- ఇప్పటి మైసూరు రాజమహల్ ను 1910లో పూర్తి చేశాడు.
- కృష్ణరాజసాగర్ (K.R.S) ఆనకట్టను నిర్మాణం చేసి, వ్యవసాయ అభివృద్ధికి సహాయం చేశాడు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

- 1911 లో మైసూరు సంపత్ అభ్యుదయ పరిషత్తు (The mysore Economic conference) ప్రారంభించారు.
- వెనుకబడిన వారికి ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించు కొత్త పద్ధతులను అమలు చేశాడు.
- మొదటి సారి స్త్రీలకు ఓటు వేయు అవకాశం కల్పించాడు.

ఈవిధంగా నాల్వడి కృష్ణరాజ ఒడెయార్ విద్య, పరిశ్రమలు బ్యాంక్ మొదలగు రంగాలలో ప్రగతిని సాధించి, మార్గదర్శకంగా ప్రేరక శక్తిగా నిలబడ్డాడు వారి దూరదృష్టి ఆలోచనలను క్రియారూపానికి ఇవ్వబడు సామ్రాజ్య ప్రగతికి అనుకూలంగా ఉన్న ప్రతిభావంతులైన దివానులను నియమించాడు. అందులో సర్.ఎం. విశ్వేశ్వరయ్య సర్. మిర్జా ఇస్మాయిల్ ముఖ్యమైనవారు

వీరి మైసూరు సంస్థానాన్ని మహాత్మ గాంధీగారు 'రామరాజ్యం' అని వర్ణించారు నాల్వడి కృష్ణరాజ ఒడెయార్‌ను రాజర్షి అనిపిలిచారు 20వ శతాబ్దం ప్రారంభంలో నాల్వడి కృష్ణరాజ ఒడెయార్ లాంటి ప్రతిభావంతుడైన రాజు భారతదేశంలోనే లేరు.

©KTBS Not to be republished

మైసూరు రాజమహల్‌ను నూతనంగా 1910లో కట్టించారు దీనికి ముందు ఉన్న కొయ్యతో కట్టబడిన రాజమహల్ అగ్నికి అహుతి అయ్యింది. అందువలన నూతన రాజమహల్‌ను నిర్మించడానికి దేశవిదేశాలనుండి కుశల (చేతి) పనివారు వచ్చియుండిరి. రాజమహల్ సభాంగణమును (దర్బార్ హాల్) ప్రసిద్ధ చిత్రకారుడైన రవివర్మ నుండి శృంగరించారు కృష్ణరాజ సాగర్ (KRS) ఆనకట్టను నిర్మించునప్పుడు ఇతనికి డబ్బు సమస్య ఏర్పడింది. అప్పుడు రాజపరివారపు బంగారు ఆభరణాలను ముంబాయి చినివార పేటలో అమ్మి, ఆ డబ్బుతో ఆనకట్టను పూర్తి చేశాడు.



మైసూరు రాజమహల్

## సర్.ఎం. విశ్వేశ్వరయ్య (క్రీ.శ 1912-1918)

'ఆధునిక మైసూరు శిల్పి మరియు నిర్మాత' అని పిలువబడువారు సర్.ఎం విశ్వేశ్వరయ్య. ప్రతిభావంతుడైన ఇంజనీర్ అయిన ఇతను 1909 - 1912 వరకు మైసూరు సంస్థానపు ముఖ్య



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఇంజినీర్‌గా కార్యం నిర్వహించారు. నాల్వడి కృష్ణరాజ ఒడెయార్ ఇతన్ని 1912 లో మైసూరు దివాన్ గా నియమించాడు నాల్వడి కృష్ణరాజ ఒడెయార్ వారి దూరదృష్టికి అనుగుణంగా ఇతని కాలంలో మైసూరు సర్వతోముఖ అభివృద్ధి చెందింది.


సర్.ఎం. విశ్వేశ్వరయ్య

"పారిశ్రామికీకరణం లేకుంటే వినాశనం" అనునది సర్.ఎం విశ్వేశ్వరయ్య వారి ప్రసిద్ధ ఘోషణగా యుండేది. భద్రావతిలో చెరుకు కర్మాగారం మైసూరులో గంధపు నూనె కర్మాగారం. బెంగళూరులో సబ్బులు కర్మాగారం, కేంద్ర చేతివృతి కర్మాగారాలు చర్మపువస్తువుల కర్మాగారం, లోహపు కర్మగారాలను ప్రారంభించడమైనది వ్యాపారం మరియు వాణిజ్య రంగాలకు ప్రోత్సాహం ఇవ్వడానికి బెంగళూరులో మైసూరు చేంబర్ ఆఫ్ కామర్స్ మరియు ఇండస్ట్రీని స్థాపించడమైంది. వ్యాపార వాణిజ్య పద్ధతి అభివృద్ధి కోసం 1913 లో మైసూరు బ్యాంక్‌ను స్థాపించారు ప్రతి ఒక దేశపు ప్రగతికి ముఖ్యంగా ప్రజలలో విద్యాభివృద్ధిపై ఆధారపడి యుంది అని విశ్వేశ్వరయ్య నమ్మకల కలిగియుండిరి. ఇతడు తప్పకుండా అందరూ ప్రాథమిక విద్యను పూర్తి చేయాలి అను నియమంను జారీచేశాడు. సాంకేతిక విద్యకు ప్రాధాన్యతనిచ్చాడు. బెంగళూరులోని హెబ్బాళ లో వ్యవసాయ పాఠశాలను ప్రారంభించాడు. 1916లో స్థాపించిన మైసూరు విశ్వవిద్యాలయం వీరి విద్యా వ్యవస్థలో గొప్ప సాధనగా నిలిచింది. 1915లో బెంగళూరులో కన్నడ సాహిత్య పరిషత్తును స్థాపించాడు. కృష్ణరాజ సాగర్ ఆనకట్ట నిర్మాణ కార్యం ఇతని కాలంలో ప్రారంభమయి 1932లో పూర్తి అయ్యింది. మైసూరు-అరసికెరె మరియు బంగారుపేట-కోలార్ రైల్వే మార్గాలను వేయించారు. నాల్వడి కృష్ణరాజ ఒడెయార్ అనేక దూరదృష్టి ప్రణాళికలను విజయవంతంగా కార్యరూపందాల్చారు. సర్.ఎం. విశ్వేశ్వరయ్య చివరకు 1918 లో తన దివాన్ పదవికి రాజీనామా చేశారు. ఆంగ్ల ప్రభుత్వం వీరు అందించిన సేవకు 'సర్' అను బిరుదును ఇచ్చింది 1955 భారత ప్రభుత్వం ఇతనికి 'భారత రత్న' ప్రశస్తి ఇచ్చి గౌరవించింది. విశ్వేశ్వరయ్య ఈ ప్రశస్తి పొందిన మొదటి కన్నడిగుడు అనునది గొప్ప విషయం.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com


Downloaded from https:// www.studiestoday.com




కన్నడ సాహిత్య పరిషత్తు



స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూరు.



కృష్ణరాజ సాగర్ ఆనకట్ట (KRS)

©KTBS Not to be republished

## సర్, మిర్జా ఇస్మాయిల్ (క్రీ.శ 1926-1941)



సర్, మిర్జా ఇస్మాయిల్

దివాన్‌గా సేవ అందించిన మిర్జా ఇస్మాయిల్‌ను కూడ ఆధునిక మైసూరు నిర్మాతల్లో ఒకరుగా పరిగణించడమైంది. నాల్వడి కృష్ణరాజ ఒడెయార్ గారి కోరిక ప్రకారం కర్మాగారాల అభివృద్ధిని ప్రోత్సహించి, అనేక కర్మాగారాలను ప్రారంభించాడు బెంగళూరులో హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (HAL), గాజు కర్మాగారం, పింగాణిపాత్ర కర్మాగారం బెళగొళలో రసాయనిక ఎరువుల కర్మాగారం, మండ్యలో చక్కెర కర్మాగారం శివమొగ్గలో అగ్గిపెట్టెల కర్మాగారం మరియు భద్రావతిలో ఉక్కు మరియు కాగితపు కర్మాగారాలను ఇతడు స్థాపించాడు. ఒక్కూరులో విమానాశ్రయంను నిర్మించాడు. ఆకాశవాణి (రేడియో) కేంద్రాలను బెంగళూరు మరియు మైసూరులో ప్రారంభించారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

వీరు గ్రామీణ కర్మాగారాలను ప్రోత్సహించారు బదనవాళలో ఖాది ఉత్పాదనా కేంద్రమును స్థాపించాడు. ఇర్విన్ కాలువ నిర్మించి, మండ్య జిల్లాలో వ్యవసాయ భూములకు నీటి సౌకర్యం కల్పించడమైంది మైసూరును పూదోటలు మరియు ఉద్యానవనాల నగరంగా మార్చాడు. కృష్ణరాజ సాగర్ జలాశయం వెనుక భాగంలో బృందావన్ ఉద్యానవనం నిర్మించాడు.



బృందావన్ ఉద్యానవనం

©KTBS Not to be republished

బెంగళూరులో జాతీయ మానసిక ఆరోగ్య మరియు నరాల శస్త్ర చికిత్స సంస్థ (నిమ్హాన్స్), కోలారులో నరసింహరాజ ఆసుపత్రి (ఆరోగ్య కేంద్రం) శివమొగ్గలో మెగ్గాన్ ఆరోగ్యకేంద్రం, మైసూరులో వాణివిలాస్ం ఆసుపత్రి వీరీ కాలంలోనే ప్రారంభమయ్యాయి.

విద్యా ప్రోత్సాహం కోసం ప్రాథమిక విద్యా చట్టాన్ని జారీచేశారు. ప్రైవేట్ పాఠశాలలకు అనుధానం ఇచ్చారు. ఉన్నత పాఠశాలలో కన్నడ మాధ్యమమును ప్రారంభించబడింది ఈ విధంగా మైసూరును అభివృద్ధి పరచడంలో ముఖ్య పాత్ర వహించారు. నాల్వడి కృష్ణరాజ ఒడయార్ కోరికలను ఇతను కార్యరూపం దాల్చడంలో అభివృద్ధి చెందాడు నాల్వడి కృష్ణరాజ ఒడెయార్ మరణం తరువాత జయచామరాజ ఒడెయార్ అధికారంలోనికి వచ్చాడు. వీరు మైసూరు ను పాలించిన చివరిరాజు.

భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత భారతదేశంలో మైసూరు సంస్థానం చేరాలని అని కె.సి. రెడ్డి వారి ఆధ్వర్యంలో రాజమహల్ సత్యాగ్రహం ప్రారంభమయింది ఈ సత్యాగ్రహం ఫలితంగా జయచామరాజ ఒడెయార్ భారత దేశంకూటమిలో చేరడానికి ఒప్పుకున్నారు పరిణామంగా K.C. రెడ్డి ఆధ్వర్యంలో 1947 సంవత్సరం అక్టోబర్ 24న జవాబ్దారి ప్రభుత్వం ఉనికిలోనికి వచ్చింది. జయచామరాజ ఒడెయార్ మైసూరు రాజ్యపు మొదటి గవర్నర్‌గా కార్యంనిర్వహించారు. కె.సి. రెడ్డిగారు మైసూరు రాష్ట్రం యొక్క మొదటి ముఖ్యమంత్రిగా సేవ చేశారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**ముఖ్య సంవత్సరాలు (క్రీ. శ)**

| | |
|---|---|
| 1673 - 1704 | చిక్కదేవరాజ ఒడెయార్ |
| 1761 - 1782 | హైదర్ అలి |
| 1782 - 1799 | టిప్పుసుల్తాన్ |
| 1767 - 1769 | మొదటి ఆంగ్లో - మైసూరు యుద్ధం |
| 1780 - 1784 | రెండవ ఆంగ్లో - మైసూరు యుద్ధం |
| 1790 - 1792 | మూడవ ఆంగ్లో - మైసూరు యుద్ధం |
| 1799 | నాల్గవ ఆంగ్లో - మైసూరు యుద్ధం |
| 1834 - 1861 | మార్క్ కబ్బన్ |
| 1862 - 1870 | లూయి బెంథమ్ బౌరింగ్ |
| 1881 - 1894 | పదవ చామరాజ ఒడెయార్ |
| 1902 - 1940 | నాల్వడి కృష్ణరాజ ఒడెయార్ |
| 1912 - 1918 | సర్.ఎం విశ్వేశ్వరయ్య |
| 1926 - 1941 | సర్. మిర్జా ఇస్మాయిల్ |

**I కింది ఖాళీలను సరైన పదంతో పూరించండి.**

1. మైసూరు ఒడెయార్‌ల ప్రారంభ రాజధాని ________________.
2. రెండవ ఆంగ్లో-మైసూరు యుద్ధం తరువాత ఆంగ్లేయులు టిప్పుసుల్తాన్‌తో ________________ ఒప్పందం చేసుకున్నారు.
3. మైసూరు పులి అని పేరుపొందిన వారు ________________.
4. ముమ్మడి కృష్ణరాజ ఒడెయార్ దివాన్ ________________.
5. మైసూరు సంస్థానంలో న్యాయ విధాయకసభ ________________ లో ప్రారంభమయ్యింది.
6. మైసూరు రాజ్యంను గాంధీజీ ________________ అని వర్ణించారు.
7. 'భారత రత్న' అను బిరుదు పొందిన మొదటి కన్నడిగుడు ________________.
8. ఇర్విన్ కాలువను నిర్మాణం చేసిన దివాన్ ________________.

**II కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో జవాబులివ్వండి.**

1. 'అఠార కచేరి'ని ఎవరు స్థాపించారు
2. 'దరియా దౌలత్' ఎక్కడఉంది?
3. లాల్‌బాగ్ ఉద్యానవనం ఎక్కడ ఉంది? దానిని ఎవరు నిర్మించినారు?

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

4. టిప్పుసుల్తాన్ మరణానంతరం మైసూరు సింహాసనం ఎవ్వరికి చేరింది?
5. మైసూరు సంస్థానంలో కమీషనర్ అధికారం ఎందుకు జారీ చేశారు?
6. మైసూరు సంస్థానంలో ప్రముఖ కమీషనర్‌లు ఎవరు?
7. పునర్దానం అనగానేమి?
8. ప్రజాప్రతినిధి సభ ఎప్పుడు ప్రారంభమయ్యింది?
9. కన్నడ సాహిత్య పరిషత్తు ఎక్కడ ఉంది? ఇది ఎప్పుడు స్థాపించారు?
10. రాజమహల్ సత్యాగ్రహానికి ఎవరు నేతృత్వం వహించుకున్నారు?

**III కింది ప్రశ్నలను గుంపులో చర్చించి, సమాధానాలివ్వండి.**

1. హైదరాలి సాధనలు ఏవి?
2. మూడవ మైసూరు యుద్ధపు పరిణామాలు ఏవి?
3. టిప్పు సుల్తాన్ సాధనలు ఏవి?
4. నాల్వడి కృష్ణరాజ ఒడెయార్ ప్రముఖ సాధనలు పట్టీ చేయండి.
5. సర్. ఎం. విశ్వేశ్వరయ్య గారి సాధనలు ఏవి?

**IV జతపరచండి.**

| ఎ | బి |
|---|---|
| చిక్కదేవరాజ ఒడెయార్ | రాజర్షి |
| టిప్పుసుల్తాన్ | భారతరత్న |
| నాల్వడి కృష్ణరాజ ఒడెయార్ | నవకోటి నారాయణ |
| సర్.ఎం. విశ్వేశ్వరయ్య | మొదటి గవర్నర్ |
| జయచామరాజ ఒడెయార్ | మైసూరు పులి |

**కార్యాచరణాలు**

1. భూపటంలో మైసూరు రాజ్యపు చారిత్రాత్మక స్థలాలను గుర్తించండి
2. టిప్పుసుల్తాన్ భారతంలో విదేశీయుల పాలనం అంతమొందించడానికి ప్రయత్నించాడు కాని విజయం సాధించలేదు ఎందుకు? చర్చించి ఉత్తరం రాయండి.

☆ ☆ ☆

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| పాఠం 6 | ఢిల్లీ సుల్తానులు |
|---|---|

## పాఠం పరిచయం

11-12వ శతాబ్దంలో భారత దేశం పై తురుష్కులు పలుమార్లు సైనిక దాడులు, అంతిమంగా ఢిల్లీ సుల్తానుల పరిపాలనకు (1206-1526) కారణమయ్యాయి. ఈ పాఠంలో ఢిల్లీ సుల్తానుల పరిపాలన, సాంఘిక, ఆర్థిక పరిస్థితి. శిల్పకళలు మరియు సాహిత్యానికి వాళ్ళు చేసిన సేవలను తెలియ జేయడమైనది.

## సామర్థ్యాలు

1] 11-12వ శతాబ్దాలలో జరిగిన చారిత్రక మార్పుతో అంతిమంగా ఢిల్లీ సుల్తానుల పరిపాలనకు ఎలా కారణమో అర్థం చేసుకోవడం.

2] సుల్తానుల పరిపాలన భారతీయ సాంఘిక, ఆర్థిక, సంస్కృతి పై కలిగిన పరిణామాలను తెలుసుకోవడం.

3] ఢిల్లీ సుల్తానుల కాలంనాటి చారిత్రక స్థలాలను భూపటంలో గుర్తించడం.

©KTBS Not to be republished

ప్రాచీన కాలం నుండికూడా భారత దేశంపై ప్రాచీన కాలంనుండి కూడా విదేశీ దాడులు జరిగాయి. విదేశీయులు వాయువ్వ సరిహద్దు దిక్కునుండి వచ్చినవారు. సంపద లూటి, రాజ్య విస్తరణ మరియు మతప్రచారం దాడులకు ముఖ్య కారణమైయుండేది.

- **అరబ్బుల దాడి:** అరబ్బులు భారత దేశంపై ప్రారంభిక మధ్యకాలంలో మొట్టమొదట దాడిచేసినవారు. వీరి దండు. ఇప్పటికి 1300 సంవత్సరాల వెనుక సింధ్ మరియు ముల్తాన్ ప్రాంతాలను వశపరుచుకొంది. ఈ ప్రాంతాలలో ఇస్లాం మతం నెలకొంది అయితే కొంత కాలములోనే అరబ్బుల దాడులు తగ్గిపోయాయి.

- **తురుష్కుల దాడి:** అరబ్బుల దాడి మూడు శతాబ్దాల తరువాత టర్కీ దేశపు మహమ్మద్ ఘజని భారతదేశంపై దాడి చేశాడు. అఫ్ఘనిస్తాన్‌కుచెందిన 'ఘజని' అను చిన్న రాజ్యానికి సుల్తానుగావుండి, పదిహేడు సార్లు దాడి చేశాడు దాని పరిణామంగా భారతదేశంలోని చాలా సంపద్భరిత నగరాలు లూటి అయ్యాయి. అనేక ధార్మిక కేంద్రాలు ధ్వంస మయ్యాయి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



మహమ్మద్ ఘజని



మహమ్మద ఘోరి

©KTBS Not to be republished

- **మహామ్మద్ ఘోరి:** ఇప్పటకి 8 శతాబ్దాల వెనుక ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన మహమ్మద్ ఘోరి భారతదేశం పై దండెత్తి సింధ్ మరియు పంజాబ్ ప్రాంతాలను ఆక్రమించుకొన్నాడు. ఢిల్లీ రాజైన పృథ్వీరాజ్ చౌహాన్ మహమ్మద్‌ను మొదటి తరైన్ యుద్ధంలో సునాయాసంగా ఓడించాడు. అయితే మరుసటి సంవత్సరం మళ్ళీ దండయాత్రి చేసి రెండవ తరైన్ యుద్ధములో పృథ్వీరాజ్‌ను ఓడించి హత్య చేయించాడు. ఢిల్లీ మహమ్మద్ వశమయింది.

## బానిస (గులామి) వంశం

ఘోరి గెలుచుకన్న ప్రాంతాలను తన సేనాని కుత్బుద్ధీన్ ఐబక్ అనునతనికి హస్తాంతరం చేశాడు ఘోరి మరణం తరువాత కుత్బుద్దీన్ ఐబక్ ఢిల్లీ సుల్తాన్ అయి స్వతంత్ర పాలన ప్రారంభించాడు. ఢిల్లీని గులామి, ఖిల్జి, తుగ్లక్, సయ్యద్ మరియు లూది అను 5 వంశాలు పరిపాలించాయి వాటిలో ప్రముఖ వంశాలను గురించి తెలుసుకుందాం.

**కుత్బుద్దీన్ ఐబక్:** కుత్బుద్దీన్ ప్రారంభంలోమహ్మద్ ఘోరీకీ బానిసుడుగా వుండేవాడు అందువలన ఇతనిని 'బానిస వంశం' అని పిలువవలసివచ్చింది. శత్రువులను జయించి తురుష్కుల పరిపాలను పటిష్టము చేశాడు. విజయానికి సంకేతంగా ఢిల్లీ సమీపంలో మేహరౌలిలో కుతుబ్‌మినార్ నిర్మాణ కార్యాన్ని ప్రారంభించాడు. ఇల్తుమిశ్ కాలంలో కుతుబ్‌మినార్ నిర్మాణం పూర్తయింది. ఢిల్లీ సుల్తానుల కాలంలో సుల్తానా రజియా అను మహిళ మొట్ట మొదటి సారి పరిపాలన చేపట్టింది. ఈ ధీమంతమైన మహిళ న్యాయం ఇస్తుండేది. పురుష వేషం ధరించి, సైనికులతో యుద్ధము చేసేడి. ఆస్థానంలో మహిళా ఆర్భాటాన్ని సహించ లేక ఆమెను చంపేశారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com


కుత్బుద్దీన్ఐబక్


కుతుబ్‌మినార్, ఢిల్లీ

©KTBS Not to be republished

## ఖిల్జీ వంశం

గులామి వంశం తరువాత ఖిల్జీ వంశం అధికారం స్వీకరించింది. ఖిల్జీ వంశంలో ఢిల్లీ సుల్తానులలోని అల్లాఉద్దీన్ ఖిల్జీ బలశాలి. ఇతనిది సైనిక పరిపాలన.

**అల్లాఉద్దీన్ ఖిల్జీ :** అల్లాఉద్దీన్ ఖిల్జీ గొప్ప సైన్యాన్ని సమకూర్చు కోవడమే కాకుండా ఆర్థిక క్షేత్రాలను పునర్ నిర్మించాడు. నిత్యావసర వస్తువులను అదుపులో వుంచుకొన్నాడు. మాధక ద్రవ్యాల సేవన, జూదాటను నిషేధించి, తప్పు చేసిన వారిని క్రూరంగా శిక్షించాడు.

**దండ యాత్రలు:** భారతదేశాన్ని సంపూర్ణంగా వశపరుచుకోవాలనే ఆకాంక్షుడై వుండేవాడు. ప్రారంభంలో ఉత్తర భారత దేశాన్ని జయించాడు. దక్షిణ భారత దేశాన్ని వశపరుచుకోవాలని తన ఆప్త బానిస సైన్యాధికారైన మల్లిక్ కాఫర్‌తో పెద్ద సైన్యాన్ని పంపాడు. కాఫర్ దక్షిణ భారత దేశంలో నాలుగు రాజ్యాలను వశపరుచుకొని, వాటి రాజధానులను లూటీ చేశాడు.

> మల్లికాఫర్ దాడులు చేసిన రాజ్యాలు అనగా :- మహారాష్ట్రలోని యాధవ (రాజధాని దేవగిరి), ఆంధ్రప్రదేశ్‌లోని కాకతీయ (వరంగల్లు), కర్నాటకలోని హొయ్సళ (ద్వారసముద్రం), మరియు తమిళునాడులోని పాండ్య (మధుర)



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

అనంతరం కాఫర్ దండయాత్రను రామేశ్వరం వరకు కొనసాగించాడు. అనేక దేవాలయాలు లూటీ చేశాడు. భారీ ప్రమాణంలో ధనకనకాదులు అపహరించాడు. దక్షిణ భారతదేశం నుండి ఢిల్లీకి అంత ప్రమాణంలో సంపద ఇంతకు ముందు ఎన్నడూ లూటీ కాలేదు.

అల్లాఉద్దీన్ అమీర్ ఖుస్రు, అమీర్ హసన్ మొదలగు పర్షియన్ కవులను ప్రోత్సహించిరి. ఢిల్లీలో 'సిరి' అను కోటను నిర్మించాడు. అలై దర్వాజా ఇతడు నిర్మించిన భవ్య నిర్మాణ కట్టడము.



అలై దర్వాజా, ఢిల్లీ

© KTBS Not to be republished

అల్లాఉద్దీన్ అంత్యకాలం దుఃఖమయమైవుండేది. రాజమహలులో తిరుగుబాట్లు జరిగాయి చివరకు అల్లావుద్దీన్ హత్యచేయబడ్డాడు అల్పకాలంలోనే ఖిల్జీ వంశం అంత్యమై తుగ్లక్ పరిపాలన ప్రారంభమయింది.

## తుగ్లక్ వంశం

తుగ్లక్ వంశంలో మహమ్మద్ బిన్ తుగ్లక్ ప్రముఖుడు. ఇతడు విద్యాంసుడు. కాని దూకుడు స్వభావం, కోపం, అతనికి వ్యవహార కౌశల్యం తక్కువ.

**మహమ్మద్ బిన్ తుగ్లక్:** పరిపాలనా సంస్కరణల కోసం మహమ్మద్ కొన్ని ప్రయోగాలు చేశాడు. వాటిలో ముఖ్యమైనవి; ఢిల్లీకి బదులు భారత దేశం మధ్యభాగంలో వున్న దేవగిరిని రాజధానిగా చేస్తే, దక్షిణ భారతదేశంపై నియంత్రణ సాధించవచ్చు అని అతనికి నమ్మకం వుండేది. ఢిల్లీ నుండి 700 మైళ్ళ దూరములో గల దేవగిరికి దౌలతాబాద్ అని పేరు పెట్టి, ఢిల్లీ ప్రజలు దేవగిరికి వెళ్ళాలని ఆజ్ఞచేశాడు. అయితే ప్రయాణ సమయంలో ప్రజలు అపార కష్టాలకు గురైరి. పిల్లలు, వృద్ధులు. అనారోగ్యులు మరణానికి గురైరి. తాను చేసిన పని ప్రమాదకరమని తెలుసుకొని, ప్రజలను మళ్ళీ ఢిల్లీకి పోవాలని ఆజ్ఞాపించాడు. ప్రాణాలతో వున్న కొంత మంది మాత్రం



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఢిల్లీకి వెళ్ళారు.

మహమ్మద్ చేసిన మరొక సంస్కరణ వెండి నాణెములకు బదులు అంతే ముఖవిలువ గల రాగి నాణేలను చలామణిలోకి తెచ్చాడు. రాగి నాణేలను తయారుజేయు అధికారం ప్రభుత్వానికి ఉంది. అను రాజాజ్ఞ చేయలేదు. అందువలన తెలిసిన వారందరూ ఇష్టానుసారం రాగి నాణేలను తయారు చేసిరి. వాటికి వినిమయ రూపంలో వెండి నాణేలను మార్పు అసాధ్యమయింది. రాజు తనుచేసిన తప్పును తెలుసుకొని, తిరిగి వెండి నాణేలే ఉపయోగించాలని ఆజ్ఞాపించాడు. ఇలాంటి ప్రయోగాల వలన దేశ ఆర్థిక పరిస్థితి వైఫల్యానికి దారితీసింది.

మహమ్మద్ పరిపాలనతో అసంతృప్తులైన ప్రజలు విరోధించిరి. సింధ్ ప్రదేశంలోతిరుగుబాటుదారులను అణచివేసే సమయంలో జ్వరంతో మహమ్మద్ మరణించాడు.

తుగ్లక్ వంశస్తుల తరువాత సయ్యద్ మరియు లోదీలు అల్పకాలం ఢిల్లీని పరిపాలించిరి. లోదిసుల్తాన్ ఇబ్రహీంను మొఘల్ చక్రవర్తి బాబర్, పానిపట్ యుద్ధంలో ఓడించి, ఢిల్లీలో మొఘల్ సామ్రాజ్యానికి పునాది వేశాడు.

## ఢిల్లీ సుల్తానుల సేవలు

**పరిపాలన:** ఢిల్లీ సుల్తానుల రాజ్యంలో హిందువుల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ పరిపాలన టర్కీలో నడుస్తుండేడి. మిలిటరి వ్యవస్థ దేశానికి వెన్నెముకలా వుండేది. సుల్తానులు నిరంకుశ ప్రభువులైవుండిరి. బాల్బన్ అను సుల్తాన్ తాను దేవుని ప్రతినిధినని దేవున్ని తప్ప ఎవరినీ నమ్మకూడదని ఉపదేశించాడు. ఢిల్లీ సుల్తానులు ప్రాంతీయ రాజుల వ్యతిరేకతను సదా ఎదిరించవలసి వచ్చింది.

**ఆర్థిక పరిస్థితి:** రైతులపై భూమి పన్ను ఎక్కువగా వుండేది. మహమ్మద్‌బిన్ తుగ్లక్ పన్నును మరింత ఎక్కువ చేసి, నిర్దాక్షిణ్యంగా వసూలు చేశాడు. దీని కారణంగా రైతులందరూ విరోధించిరి. చేనేత ఆకాలంలో బృహత్ పరిశ్రమ. నగరాలలో భవన నిర్మాణాలు జోరుగా సాగాయి. అపారమైన ప్రమాణంలో ఉద్యోగాలు దొరికాయి. సుల్తానులు ముఖ్యంగా యుద్ధపు గుర్రాలను దిగుమతి చేసుకొనేవారు.

**వాస్తు శిల్పం మరియు సాహిత్యం:** ఢిల్లీ సుల్తానుల కాలంనాటి ప్రముఖ వాస్తుశిల్పాలు - కుతుబ్ మినార్ (71 మీ. ఎత్తు) అలై దర్వాజా అను సుందర ద్వారము, కవ్వత్‌ఉల్ ఇస్లాం మసీదు మరియు సిరి కోట.ఇదే కాలంలో ఉర్దూ భాష రూపుదిద్దుకొనింది. అమీర్ ఖుస్రు మరియు అమీర్ హసన్ ప్రఖ్యాతి చెందిన పర్షియన్ కవులు. ఖుస్రూ సంగీతకారులుగావుండి. తబలా, సితార, మొదలగు వాద్యాలను రూపించారు. జైసి అను కవి ఉర్దూలో 'పద్మావత్' అను సూఫీ కావ్యాన్ని రాశాడు. రామానందుడు, కబీర్, రాయిదాస్, మీరాబాయి ఈ కాలానికి చెందిన భక్తి సాదువులు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**ముఖ్య సంవత్సరాలు (క్రీ.శ)**

| | | |
|---|---|---|
| 712 | - | సింధ్ ప్రాంతంపై అరబ్బుల దాడి |
| 1000-1026 | - | మహమ్మద్ ఘజని ఆక్రమణలు |
| 1191-1192 | - | తరైన్ యుద్ధాలు (మహమద్ ఘోరి మరియు పృథ్వీరాజ్ చౌహాణుల మధ్య) |
| 1206-1526 | - | ఢిల్లీ సుల్తానుల పరిపాలన |
| 1206-1210 | - | కుత్బుద్దీన్-ఐబక్ |
| 1236-1240 | - | రజియా సుల్తానా |
| 1296-1316 | - | అల్లాఉద్దీన్ ఖిల్జీ |
| 1325-1351 | - | మహమ్మద్‌బిన్‌తుగ్లక్ |
| 1526 | - | పానిపట్ యుద్ధం మరియు మొగల్ పరిపాలనారంభం |

**కొత్త పదం**

మినార్ - ఎత్తైన స్తంభపు గోపురం.

**అభ్యాసాలు**

**I కందిఖాళీలను సరైన పదాలతో పూరించండి..**

1. మొదటి తరైన యుద్ధంలో పృథ్వీరాజ్ చౌహాన్ నుండి ____________ ఓడిపోయాడు
2. అల్లావుద్దీన్ ఖిల్జి ఢిల్లీలో ____________ అను రాజధానిని కట్టించాడు.
3. ఇబ్రహీం లూదిని మొదటి పాణిపట్ యుద్ధంలో ఓడించిన వారు ____________.

**II కంది ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానాలివ్వండి.**

1. మహమ్మద ఘోరి రెండవ తరైన యుద్ధంలో ఎవరికి వ్యతిరేకంగా విజయం సాధించాడు?
2. కుతుబ్ మినార్‌ను ఎవరు కట్టించారు?
3. ఢిల్లీ సుల్తానుల కాలంలో పరిపాలించిన ఏకైక మహిళ ఎవరు?



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

4. దక్షిణ భారతదేశం మీద దాడి చేసిన అల్లావుద్దీన్ ఖిల్జి సేనాని ఎవరు?

5. మహమ్మద్ బిన్ తుగ్లక్ రాజధానిని ఎక్కడి నుండి ఎక్కడికి మార్చాడు?

6. తాను దేవుడి ప్రతినిధి అని చెప్పుకున్న ఢిల్లీ సుల్తాన్ ఎవరు?

**III కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి.**

1 మహమ్మద్ ఘజని దండయాత్రల పరిణామాలేవి?

2 ఢిల్లీ సుల్తానుల వంశాలను పేర్కొనండి.

3 కుత్బుద్దీన్ ఐబక్ సాధనలను తెల్పండి.

4 అల్లాఉద్దీన్ ఖిల్జి సంస్కరణలను పట్టీ చేయండి.

5 మహమ్మద్ తుగ్లక్ జరిపిన ప్రయోగాలను వివరించండి.

6 వాస్తుశిల్పం, సాహిత్య క్షేత్రాలకు ఢిల్లి సుల్తానులు చేసిన సేవలు ఏవి?

**II కార్యాచరణాలు.**

1. ఢిల్లీ సుల్తానుల కాలంనాటి వాస్తుశిల్పాల ఛాయా చిత్రాలను వివరణలతో పాటు సంగ్రహించండి.

2. భూ పటంలో ఢిల్లీ సుల్తానుల కాలం చారిత్రక స్థళాలను గుర్తించండి.

**IV జత పరచిరాయండి.**

| ఎ | బి |
|---|---|
| 1. జైసి | అలై దర్వాజా |
| 2. దౌలతాబాద్ | సితార్ |
| 3. అల్లావుద్దీన్ ఖిల్జి | పద్మావత్ |
| 4. అమీర్ ఖుస్రు | దేవగిరి |

☆ ☆ ☆

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| పాఠం 7 | మొగల్ సామ్రాజ్యం |
|---|---|

**పాఠం పరిచయం**

1526లో భారతదేశంపై బాబర్ దండెత్తి వచ్చి, సుల్తానుల పరిపాలనను అంతమొందించి మొగల్ సామ్రాజ్యం స్థాపించాడు. ఈ పాఠంలో అక్బర్ మరియు ఔరంగ జేబు పరిపాలనను పరిచయం చేయడమైంది. దీనితోపాటు మొగలుల పరిపాలన మరియు సాంస్కృతిక సేవలను నిరూపించడమైంది. చివరలో సామ్రాజ్య పతనానికి కారణమైన అంశాలను చెప్పడమైంది మొత్తానికి రెండు శతాబ్దాల కాలం ప్రముఖ రాజకీయ శక్తిగా ఎదిగి సాహిత్యం, కళలకు ప్రత్యేక సేవలు చేసిన మొగల్ సామ్రాజ్య అభివృద్ధి, స్థాపన - పతన చరిత్ర వివరించడమైంది.

**సామర్థ్యాలు**

1] అక్బర్ ఉదారనీతి మరియు సాధనలు మెచ్చుకోగలరు.

2] ఔరంగజేబు యొక్క సంకుచిత ధోరణులు దేశంలో తిరుగుబాట్లు మరియు సామ్రాజ్య పతనానికి ఎలా కారణమైనవో అర్థం చేసుకోగలరు.

3] సాహిత్యం మరియు కళలను మొగల్ చక్రవర్తులు అభివృద్ధి చేసిన వాటిని ప్రశంసించగలరు.

4] మొగల్ కాలపు చారిత్రాత్మక స్థళాలను భూపటంలో గుర్తించగలరు.

భారత దేశ చరిత్రలో మూడు సామ్రాజ్యాలు ప్రసిద్ధమైనవి. వాటిలో ఒకటి మౌర్య సామ్రాజ్యం మరొకటి గుప్త సామ్రాజ్యం ఇంకొకటి మొగల్ సామ్రాజ్యం. మొగల్ రాజవంశపు స్థాపకుడు బాబర్ ప్రారంభంలో ఇతడు ఆఫ్ఘానిస్తాన్ కాబుల్ అను చిన్న ప్రాంతాన్ని పారిపాలించేవాడు సంపత్ భరితమైన భారత దేశంపై ఆక్రమించడానికి సమయంకోసం వేచిచూస్తుండేవాడు

**బాబర్:** ఢిల్లీ సుల్తానులు పతనం చెందేకొద్దీ బాబర్ ఢిల్లీ ఇబ్రహీంలూదీ పై దండయాత్ర చేసి అతని పరిపాలనను అంతమొందించాడు తరువాత రాజపుత్రులు మరియు ఆఫ్ఘానిస్తానీయులను వీరయొధుడైన బాబర్ ఉత్తమ శస్త్రాస్త్ర బలంతో ఎదురించి గెలిచాడు.

బాబర్ ఢిల్లీ, ఆగ్రా మరియు చుట్టు ప్రక్కల ప్రదేశాలను మూడు యుద్ధాలలో వశపరచుకొని సామ్రాజ్యాన్ని స్థాపించాడు అయితే స్వల్ప కాలంలోనే బాబర్ మరణించాడు తరువాత అతని కుమారుడు హుమయూన్ సింహాసనమెక్కాడు.

**హుమయూన్:** ప్రారంభంలో హుమయూన్ శత్రువులను యుద్ధంలో ఓడించినూ ఆఫ్ఘన్ సర్దారుడైన శేర్‌షా సూరినుండి పరాజయం పొందాడు. రాజ్యాన్ని పోగొట్టుకుని పర్షియాకు పారిపోయిన హుమయూన్ అక్కడ

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

పదహైదు సంవత్సరాలు గడిపాడు. ఆఫ్ఘన్ల పరిపాలన బలహీనపడేకొద్దీ హుమయూన్ భారతదేశంపైన దండెత్తి వచ్చి, ఢిల్లీని వశపరచుకున్నాడు అయితే కొద్దికాలంలోనే హుమయూన్ మరణించాడు.

## అక్బర్



అక్బర్

హుమయూన్ కుమారుడైన అక్బర్ భారతదేశంలో సామ్రాజ్యాన్ని నిర్మించే ఆకాంక్ష గలవాడైయుండేవాడు. ఈ దశలో వీరత్వానికి పేరుగాంచిన రాజపుత్ర రాజులను తన ఆధీనంలో ఉంచుకోవడానికి ప్రయత్నించాడు. కొందరు అక్బర్ పక్షాన నిలిచారు. అయితే మేవాడ రాణా ప్రతాప సింహుడు అక్బర్‌కు ఎప్పుడూ లొంగలేదు. అతడు ఆత్మాభిమాని, మహాశూరుడు అయి ఉండేవాడు. తరువాత వీరి మధ్య హాల్దిఘాట్ (రాజస్థాన్) అనే చోట భీకర యుద్ధం జరిగింది. యుద్ధంలో రాణా ప్రతాప సింహుడు ఓడిపోయిననూ చివరివరకు అక్బర్‌కు తలవంచలేదు.

అనంతరం, అక్బర్ అనేక సంవత్సరాల కాలం సైనిక కార్యాచరణాలలో సక్రమంగా పొందుకున్నాడు. దీని పరిణామంగా గుజరాత్, బెంగాల్, కాశ్మీర్, కాబూల్ మొదలైన ప్రదేశాలను గెలిచి, బృహత్ సామ్రాజ్యం స్థాపించాడు.

### అక్బర్ సాధనలు

**పరిపాలన:** ఉత్తమ పరిపాలనాకారుడైన అక్బర్ విశాల మనోభావాలను కల్గిఉండేవాడు. ఉత్తమ రాజులలో ఉండాల్సిన చాలా గుణాలు అతనిలో ఉండేవి. అతడు నిరంకుశ ప్రభువుగా కాలేదు. బహు సంఖ్యాకులైన తన హిందూ ప్రజల విశ్వాసం పొందడం అవసరమని తెలుసుకున్నాడు. హిందువులకు తన ఆస్థానంలో ఉన్నత పదవులను ఇచ్చాడు. వెనుకటి ముస్లిం దొరలు హిందువులపై విధించిన 'జెసియా' (జిజియా) అను తలపన్ను మరియు యాత్రా స్థళాలలో యాత్రికులపైన వసూలు చేస్తున్న పన్నులను రద్దు చేశాడు. అక్బర్ గోహత్యలు మరియు సతీ సహగమన పద్ధతులను అరికట్టాడు. బాల్య వివాహాలను వ్యతిరేకించాడు. అక్బర్ భూశిస్తు పద్ధతి ప్రజా ప్రశంసలు పొందింది. భూశిస్తు పద్ధతిని అక్బర్ ఆస్థానంలో మంత్రియైన రాజా తోడర్ మాల్ రూపించాడు.

**ధార్మిక పద్ధతి:** అక్బర్ ధార్మిక సహనం కల్గినవాడు తన క్రొత్త రాజధానియైన ఫతేపూర్ సిక్రిలో **ఇబాదత్ ఖానా** అను ప్రార్థనా మందిరం కట్టించాడు అక్కడ ఇస్లాం. హిందూ, జైన, బౌద్ధ, పార్శి, క్రిస్టియన్ మొదలగు ధార్మిక ప్రముఖులను ఆహ్వానించి వారి సమస్యలను తెలుసుకొనేవాడు. ఈ ఆలోచనల ఫలితంగా అక్బర్ **దీన్ -ఇ-ఇలాహి** అను తనదే అయిన క్రొత్త మార్గాలను స్థాపించాడు. అది అన్ని మతాల ఉత్తమ అంశాలను కూడుకొని ఉండేది. అయితే కేవలం వ్రేళ్ళతో లెక్కించగల మంది మాత్రమే వాటి అనుచరులు ఉండేవారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**కళాపోషణ:** అక్బర్ సాహిత్య కళలకు ప్రత్యేక ప్రోత్సాహమిచ్చాడు. ఫైజి, అబుల్ ఫజల్ మరియు బీర్బల్ అక్బర్ ఆస్థానంలోని కవులు. అమర సంగీతకారుడైన తాన్‌సేన్ అక్బర్ ఆస్థాన శోభను పెంచాడు. శిల్పకళలు మరియు చిత్రకళలకు అక్బర్ ఇచ్చిన ప్రోత్సాహం మెచ్చుకొనదగినది.

అక్బర్ తరువాత అధికారంలోనికి వచ్చిన జహంగీర్ మరియు షాజహాన్‌లు ఇద్దరూ అక్బర్ నీతిని చాలావరకు అనుసరించారు. షాజహాన్ ఆగ్రాలో ప్రఖ్యాత తాజ్‌మహల్, డిల్లీలో బృహత్ ఎర్రకోట, సుందరమైన రాజమహలులను నిర్మించి, ప్రసిద్ధికెక్కాడు.

## ఔరంగ జేబు



ఔరంగ జేబు

షాజహాన్ కుమారుడైన ఔరంగజేబు మొగల్ ప్రసిద్ధ చక్రవర్తులలో చివరివాడు. ఇతడు యాభై సంవత్సరాలు సుదీర్ఘ పాలన చేశాడు సామ్రాజ్యం మరింత విస్తరించబడింది. అయితే చివరలో చాలా త్వరగా పతనమయింది.

**ధార్మిక పద్ధతి:** ఔరంగ జేబు సంప్రదాయమైన ముస్లిం. మద్యపానం, ఆటలు, వినోదం మరియు సంగీతాలకు దూరంగా ఉండేవాడు. అతడు సరళజీవి.

ఔరంగజేబు అక్బర్ ఉదార నీతిని వదిలేశాడు. జెసియా పన్నును మళ్ళీ ప్రవేశ పెట్టాడు. ఇది రాజకీయ ఘర్షణలకు దారి కల్పించింది.

**సిక్కుల తిరుగుబాట్లు:** ఔరంగజేబు ధార్మిక పద్ధతి సిక్కులకు, మరాఠులకు మరియు జాటరులకు కోపం కల్గించింది. సిక్కుల గురువు తేజ్ బహదూర్‌ను డిల్లీలో బహిరంగంగా నరికేశారు. అతని కుమారుడు గురు గోవింద సింహుడు సిక్కు సామాజిక వర్గం మొత్తాన్ని వీర దీక్ష చేయించాడు. దీక్ష చేసిన వారికి సింగ్ (సింహుడు) అను నామకరణం చేశాడు. వారు పంచ 'క' కారాలను అనగా కేశం (పొడవైన వెంట్రుకలు), కంగా (దువ్వెన), కృపాణి (ఖడ్గం), కచ్చె (పంచ) మరియు కంకణం (ఇనుపగాజు) ధరించాలి. ఆ ఆచరణ సిక్కులలో ఇప్పటికీ సజీవంగా ఉంది

**తిరుగుబాట్లు:** ఉత్తర భారతదేశంలో సిక్కులు మరియు రాజపుత్రులు ఔరంగ జేబును బలంగా ప్రతిఘటించారు. దఖ్ఖన్‌లో శివాజి పోరాటం ప్రారంభించాడు. తిరుగుబాట్లు ధీర్ఘకాలం జరిగి ఔరంగజేబు భారీసంపద, సైనికులు, అన్నింటికంటే ఎక్కువగా తన ప్రతిష్ఠను పోగొట్టుకున్నాడు. సామ్రాజ్యంలోని చాలా ప్రదేశాలు స్వాతంత్ర్యం పొందాయి. దఖ్ఖన్ యుద్ధాలతో ఆర్థికంగా, శారీరకంగా చాలామటుకు నష్టపోయిన ఔరంగజేబు దఖ్ఖన్‌లో మరణించాడు. దీనికితోడు మొగలుల ప్రాబల్యం తీవ్రంగా కుంగిపోయింది.

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**సాంస్కృతిక సేవలు :**

**మొగలుల పరిపాలన :** పౌరసంబంధాలు మరియు సైనిక అధికారాలన్నీ మొగల్ చక్రవర్తి కలిగి ఉండేవాడు. న్యాయం చేయడంలో అతనిదే అంతిమ నిర్ణయం. సామ్రాజ్యాన్ని ప్రాంతం (సుభా), జిల్లా (సర్కార్) మరియు తాలూకాలు (పరగణ)గా విభజించ బడింది. నగరాలలో కొత్వాల అను అధికారి చట్టం మరియు సువ్యవస్థను కాపాడేవారు.

**శిస్తు (పన్ను) వ్యవస్థ:** అక్బర్ ఆస్థానంలోని మంత్రి రాజా తోడర్‌మాల్ భూశిస్తు పద్ధతిని రూపించాడు. భూసారవంతం ఆధారంగా శిస్తు నిర్దిష్ట పరచాడు.

**సాహిత్యం:** మొగలులు పర్షియన్ సాహిత్యానికి విశేష ప్రోత్సాహమిచ్చారు. అక్బర్ ఆస్థాన సభ్యులైన అబుల్ ఫజల్, నిజాముద్దీన్ మరియు బదౌని అనువారు ప్రసిద్ధ చరిత్రకారులు. అక్బర్‌నామా అనునది అబుల్ ఫజల్ ప్రముఖ గ్రంథం. మొగల్ రాజకుమారుడు దారా షుకో శ్రేష్ట విద్యాంసుడై, భగవద్గీతను అనువాదం చేశాడు. హిందీ సాహిత్యం రాజాశ్రయం పొందకున్ననూ సన్యాసుల ప్రయత్నాలతో అభివృద్ధి చెందింది. 'రామచరిత మానస' అను తులసీదాస్ ప్రసిద్ధ గ్రంథం ఆ కాలం నాటిదే.



హుమయూన్ సమాధి ఢిల్లీ

**శిల్పకళలు:** ఢిల్లీలోగల హుమయూన్ సమాధి అక్బర్ ప్రారంభకాలంలో నిర్మించబడింది. అతడు ఫతేపూర్ సిక్రిలో (ఆగ్రా సమీపం) నూతన రాజధానిని కట్టించాడు. రాజధానిలో గల అందమైన రాజమహలు, మసీదు మరియు మంటపాలు దేశ విదేశాలనుండి పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. అక్కడి జామియా మసీదు ప్రవేశ ద్వారం (బులుంద్ దర్వాజా) భారత దేశంలోనే అత్యున్నత మైనది.


©KTBS Not to be republished




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

షాజహాన్ కాలంలో మొగలుల శిల్పకళలు తన అత్యున్నతిని కనబరిచాయి. అతడు ఆగ్రా కోటలోపల కట్టించిన రాజమహలు, మోతి మహల్ అమోఘంగా ఉంటాయి. అతడు ఆగ్రాలో కట్టించిన తాజ్‌మహల్ మొగల్ శిల్పకళలకు కలశప్రాయంగా ఉంటుంది. అతని రాణి (భార్య) ముమ్తాజ్ మహల్ జ్ఞాపకార్థం ఈ జగత్ప్రసిద్ధ కళాకృతి నిర్మించబడినది. (17వ శతాబ్దంలో) ఈ సమాధిమందిరంలో షాజహాన్ మరియు ముమ్తాజ్‌ల సమాధులుంటాయి. ఢిల్లీలోని ప్రసిద్ధ ఎర్రకోటను కూడా షాజహాన్ కట్టించాడు.



కోట ఆగ్రా



ఎర్ర కోట ఢిల్లీ

**చిత్రకళలు:** మొగలుల కాలంలో నూతన చిత్రకళా సంప్రదాయమొక్కటిఉద్భవించింది. ఇది చికిణి అని పిలువబడినది. అక్బర్ ఆస్థానంలో వంద మందికి పైగా చిత్రకారులుండేవారు. చిత్రకళలు జహంగీర్ ఆశ్రయంలో పరిపక్వం చెందాయి. సంప్రదాయవాదియైన ఔరంగజేబు చిత్రకళలకు ప్రోత్సాహమివ్వ లేదు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



తాన్ సేన్

**సంగీతం:** అక్బర్ కాలంలో సంగీత కళలకు విశేష ప్రోత్సాహం లభించేది. ఆస్థాన సంగీతకారులను ఏడు గుంపులుగా విభజించి, రోజుకొక గుంపు సంగీత కఛేరి జరిపించేది. అక్బర్ ఆస్థానంలో తాన్ సేన్ అమర సంగీత కారుడు. జహంగీర్ మరియు షాజహాన్ కాలాలలో కూడా సంగీతానికి ప్రోత్సాహం లభించింది. అయితే ఔరంగజేబు సంగీతాన్ని నిషేధించాడు అయిననూ సంగీతం ప్రజల హృదయాలనుండి కనుమరుగు కాలేదు.

## మొగల్ సామ్రాజ్య పతనం

ఔరంగ జేబు కాలంలో సామ్రాజ్యం బలహీన పడింది దీనికి గల కారణాలు:

- సర్దారులు భ్రష్టులైనారు.
- సింహాసన ఉత్తరాధికారం కోసం భీకర అంతఃకలహాలు జరిగాయి.
- ప్రాంతీయాధికారులు దీనివల్ల లాభం పొంది, స్వతంత్రంగా పరిపాలన చేశారు.
- అన్నింటికంటే ముఖ్యంగా భారతదేశాన్ని ఒక ముస్లిం మతం రాజ్యంగా పరివర్తించు ఔరంగజేబు నీతికి అన్నిచోట్ల వ్యతిరేకత మొదలైంది.
- సిక్కులు, రాజపుత్రులు మరియు మరాఠులతో దీర్ఘకాలం సంఘర్షణలు సామ్రాజ్య శక్తిని పూర్తిగా క్రుంగదీసింది.
- ఆ మధ్యకాలంలో నాదిర్‌షా అను పర్షియా దారి దోపిడీకారుడు డిల్లీని ఆక్రమించుకున్నాడు. మొగలులు రెండు వందల సంవత్సరాలు సంగ్రహించిన ధనకనకాదులను దోచుకున్నాడు. జగత్ప్రసిద్ధ కోహినూర్ వజ్రం మరియు షాజహాన్ యొక్క మయూర సింహాసనాన్ని నాదిర్‌షా తీసుకెళ్ళిపోయాడు. దీనితో మొగలుల ఖజానా ఖాళీ అయింది

**ముఖ్య సంవత్సరాలు (క్రీ.శ)**

1526-1530 - బాబర్

1556-1605 - అక్బర్

1659-1707 - ఔరంగజేబు

**కొత్తపదాలు**

జెసియా–ముసల్మాన్ రాజులు హిందూ ప్రజలపై విధిస్తున్న తలపన్ను

యాత్రాపన్ను :- తీర్థ క్షేత్రాలకు వచ్చిందె హిందూవులపై విధిస్తున్నపన్ను.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**I ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. హాల్దిఘాట్ యుద్ధంలో అక్బర్ చేతిలో ఓడిపోయిన రాజపుత్రుల చక్రవర్తి __________
2. భూ శిస్తు పద్ధతిని తయారు చేసిన అక్బర్ యొక్క మంత్రి __________
3. చిత్రకళల అభివృద్ధికి ప్రోత్సాహమిచ్చిన మొగల్ చక్రవర్తి __________
4. సంగీతాన్ని నిషేధించిన మొగల్ చక్రవర్తి __________

**II కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానిలివ్వండి.**

1. మొగల్ సామ్రాజ్య స్థాపకుడు ఎవరు?
2. అక్బర్‌ను వ్యతిరేకించిన మేవాడ ప్రసిద్ధ రాణా ఎవరు?
3. తాజ్ మహాల్ ఎక్కడవుంది? దీనిని కట్టినవారు ఎవరు ?
4. మొగల్ కాలపు నాటి ప్రముఖ చరిత్ర కారులను పేర్కొనండి.

**III కింది ప్రశ్నలకు గుంపులలో చర్చించి సమాధానిలివ్వండి.**

1. ఇబాదత్‌ఖాన్ గురించి టిప్పణి రాయండి.
2. అక్బర్ ధార్మిక పద్ధతిని పరిచయం చేయండి.
3. మొగల్ కాలపు వాస్తుశిల్పాలను పట్టి చేయండి.
4. మొగల్ సామ్రాజ్య పతనానికి కారణాలేవి?

**II కార్యాచరణాలు.**

1 మొగలుల శిల్పకళ చిత్రాలను వివరాలతోపాటు సేకరించండి.

2. మొగల్ కాలపు చారిత్రాత్మక స్థళాలను భూపటంలో గుర్తించండి.
3. అక్బర్ మరియు ఔరంగజేబు ధోరణులలోగల విరేధాభాసాలను చర్చించండి.

☆ ☆ ☆

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| పాఠం 8 | మరాఠులు |
|---|---|

### పాఠం పరిచయం

ఈ పాఠంలో శివాజి బాల్యం, ఆదర్శాలు, మొగల్ సామ్రాజ్యం మరియు విజయపురం సైన్యాలను వెనుకకు తట్టిన (పతనం) సాహస కథనం, మరాఠా రాజ్య స్థాపన, పరిపాలనా విధానం మరియు అద్భుత వ్యక్తిత్వాల నిరూపణ ఉంది.

### సామర్థ్యాలు

1] శివాజి జీవనం, సాహసం, గుణాలు మరియు సాధనలు అర్థం చేసుకొని మెచ్చుకోవడం.

2] భూపటంలో శివాజీకి సంబంధించిన చారిత్రాత్మక స్థళాలను గుర్తించడం.

ఉత్తర భారతదేశంలో మొగలులు ఉచ్ఛ్రాయ కాలంలో వున్నప్పుడు దక్షిన్ ప్రదేశంలో మొగలులను ప్రతిభటించి అధికారానికి వచ్చినవారు మరాఠులు మరాఠ వంశ స్థాపకుడు శివాజి

Not to be republished ©KTBS

### శివాజి


శివాజి

శివాజి పూనా సమీపంలో గల శివనేరి దుర్గంలో జన్మించాడు. వీరి తండ్రి షహాజి భోంస్లే విజయాపుర (బీజాపూర్) సుల్తానుల ఆస్థానంలో ఉన్నత పదవిలో ఉండటంవల్ల తల్లి జీజాబాయి శివాజీ భవిష్యత్ తీర్చిదిద్దింది. శివాజి గురువైన దాదాజి కొండదేవ్ మరియు తానాజి మాలసురె అతనికి శస్త్రాస్త్ర విద్య నేర్పించి శివాజి ప్రారంభంలో మరాఠా ప్రముఖులు మరియు పశ్చిమ కనుములోని మావళులు అను బలమైన గిరిజనులను కలుపుకొని యువదళం ఏర్పరచుకొన్నాడు.

**శివాజి సాధనలు:** వాజి తన 19 ఏట విజయపురం ఆదిల్ షాహి ఆధీనంలోగల తోరణ దుర్గాన్ని వశపరచుకొన్నాడు. తరువాత రాయగడ్, సింహగడ్, ప్రతాపగడ్ మొదలగు కోటలను ఒక్కొక్కటిగా గెలుచుకున్నాడు. దీనివల్ల కోపగించుకొన్న విజయపురం సుల్తాన్, తన ఆధీనంలో ఉంచుకోవడానికి తనసైన్యాధికారి అఫ్జల్ ఖాన్‌ను పంపించాడు. అఫ్జల్ ఖాన్ ఒప్పందం మాట్లాడటానికి శివాజీని రమ్మని, మోసంతో అతనిని హతమార్చడానికి ప్రయత్నించాడు. అయితే దీనిని నిరీక్షించిన శివాజి దాచిపెట్టుకొనివున్న 'వ్యాఘ్రనఖం' అను ఆయుధంతో అఫ్జల్ ఖాన్‌ను హతమార్చాతు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

శివాజి రోజురోజుకూ బలపడుతున్న వార్త ఔరంగజేబు చెవిలో పడింది. దానితో ఔరంగజేబు దఖ్ఖన్ ప్రదేశంలోని తన అధికారియైన షయిస్తాఖాన్‌ను శివాజిని వశపరచుకోవడానికి పంపాడు. అయితే శివాజి ఉపాయంతో షయిస్తాఖాన్‌ను ఓడించాడు.

షయిస్తాఖాన్ పూనాలోని రాజమహాలులో తలదాచుకున్నాడు. రెండు సంవత్సరాలు గడచిననూ శివాజీని బంధించడం అతనికి అసాధ్యమయింది. శివాజి మారువేషంలో సైనికులతో వెళ్ళి షయిస్తాఖాన్ నివాన స్థావరాన్ని కాళరాత్రిలో ప్రవేశించి, అతనిపై హఠాత్తుగా దాడిచేశాడు. షయిస్తాఖాన్ శివాజి దాడినుండి పారిపోయిననూ తన బొటనవ్రేలు పోగొట్టుకున్నాడు. దానితో షయిస్తాఖాన్ భయంతో పూనానుండి పారిపోయాడు.

దీనివల్ల ఆగ్రహించుకున్న ఔరంగజేబు రాజా జయసింహుడిని పంపాడు. వారిమధ్య యుద్ధం జరిగి శివాజి ఓడిపోవడంతోపాటు శివాజియొక్క చాలా కోటలను వశపరచుకొన్నారు. అంతిమంగా ఒప్పందం చేసుకోవడానికి శివాజీని డిల్లీకి పిలిపించుకొని ఔరహజేబు శివాజీని బంధించి, ఆగ్రాలోని చెరసాలలో ఉంచాడు. అయితే శివాజి ఉపాయంతో చెరసాల నుండి తప్పించుకొని, తన రాజధానికి చేరుకున్నాడు.

తదనంతరం తాను పోగొట్టుకున్న కోటలన్నీ మొగలులనుండి గెలుచుకుని, సూరత్ నగరాన్ని ముట్టడించి, అపారమైన సంపదను సంగ్రహించుకున్నాడు.

©KTBS Not to be republished



**శివాజి కోట, రాయగఢ్**



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**శివాజి పట్టాభిషేకం:** తరువాత శివాజి రాయగఢ్‌లో ఛత్రపతి అను బిరుదుతో పట్టాభిషేకం చేసుకొన్నాడు తరువాత శివాజి జింజి, వేలూరు, మైసూరు ప్రాంతపు విశాలమైన భూభాగాలను గెలుచుకొని, అపారమైన సంపద కూడగట్టుకున్నాడు. అయితే మరాఠుల వైభవం చూడటానికి శివాజి చాలాకాలం బ్రతకలేదు.

## శివాజి పరిపాలన

శివాజీకి పరిపాలనలో సహకరించడానికి అష్టప్రధానులు అను ఎనిమిది మంది మంత్రులుండేవారు. వారిలో ప్రధాన మంత్రిని పేష్వా అని పిలిచేవారు. శివాజి మరణం తరువాత మరాఠ రాజ్యంలో ఏర్పడిన రాజకీయ సంక్షోభాన్ని పేశ్వాలు పరిష్కరించి పరిపాలనను సుఖమయంచేశారు. తరువాత పరిపాలన మరాఠ పేశ్వాల పరిపాలనే అయివుండేదీ. బాలాజి విశ్వనాథ, ఒకటవ బాజీరాయ మరియు బాలాజి బాజీరాయ వీరు మరాఠ రాజ్యాన్ని పరిపాలించిన ప్రముఖ పేశ్వరాజులు.

### కొత్తపదాలు

**గెరిల్ల యుద్ధతంత్రం-** శత్రువులను ముఖాముఖి ఎదుర్కొన లేక దాగివుండి దాడేచేయడం.

**ఛత్రపతి** - మహారాజు.

### I ఖాళీలను సరైన పదాలతో పూరించండి.

1. శివాజి గురువు __________
2. శివాజి అఫ్జల్‌ఖాన్‌ను __________ అను ఆయుధంతో చంపాడు.
3. శివాజి ఓడించిన ఔరంగజేబు సేనాని __________

### II కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానమివండి.

1. శివాజి ఎక్కడ జన్మించారు?
2. శివాజి తల్లి దండ్రులు ఎవరు?
3. విజయపురం సుల్తాన్‌ను శివాజిని ఎందుకు వ్యతిరేకించారు?
4. షయిస్తాఖాన్ ఎవరు?
5. శివాజీ పట్టాభిషేకం ఎక్కడ జరిగింది? అతడు ధరించిన బిరుదు ఏవి?
6. మరాఠ రాజ్యాన్ని పరిపాలించిన ప్రముఖ పేశ్వాలను పేర్కొనండి.

**కార్యాచరణం :-**

భూపటంలో శివాజీకి సంబంధించిన చారిత్రిక స్థళాలను గుర్తించండి.

☆ ☆ ☆

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



| పాఠం 9 | మన రాజ్యాంగం |
|---|---|

**పాఠం పరిచయం**

ఈ పాఠంలో రాజ్యాంగపు అర్థం, మహత్వం, రచన మరియు ముఖ్య లక్షణాలను తెలియ చేయడమైనది.

**సామర్థ్యాలు**

1] రాజ్యాంగపు అర్థం, మరియు మహత్వంను తెలుసుకొంటారు.

2] రాజ్యాంగపు పీఠిక మహత్వాన్ని తెలుసుకోగలరు.

3] మన రాజ్యాంగం ముఖ్య లక్షణాలను అర్థం చేసుకొని, ప్రశంసించగలరు.

4] రాజ్యాంగపు రచనా సమితిలోని ప్రముఖ వ్యక్తుల వివరాలను తెలుసుకోగలరు.

5] 'గణ తంత్రరాజ్యం' సంకల్పాన్ని అర్థం చేసుకోగలరు.

6] 'సర్వ ధర్మ సమభావన' అను తత్వము ఆశయాన్ని తెలుసుకొని, నిత్య జీవితంలో ఈ విలువలను రూఢీ చేసుకొని ఉత్తేజులు కాగలరు.

7] రాజ్యాంగాన్ని గౌరవించు ప్రవృత్తిని పెంచుకోగలరు.

©KTBS Not to be republished

## రాజ్యాంగం అర్థం మరియు మహత్వం

రాజ్యాంగం అంటే ఒకదేశం అనుసరించే **మూలభూత (ప్రాథమిక) చట్టం.** అది అదేశపు పరిపాలన, నీతి నియమాలను వివరించడంతోపాటు, రాజ్యాంగం ప్రభుత్వ స్వరూపాన్ని, దాని అంగాలను, అధికారాలను, కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ప్రజల హక్కులు, కర్తవ్యాల నియమాలుంటాయి. రాజ్యాంగం ప్రభుత్వానికి మార్గసూచిలాంటిది. రాజ్యాంగాన్ని ఎవ్వరు ఉల్లంఘించరాడు.

**రాజ్యాంగ మహత్వం:** రాజ్యాంగం దేశ ప్రాథమిక చట్టం కావడంతో అది మహత్తరమైనది. దానికి అందరూ కట్టుబడివుండాలి. రాష్ట్రపతి, ప్రధానమంత్రి, పార్లమెంటు సభ్యులు, న్యాయాధీశులు, అధికారవర్గం అందరూ రాజ్యాంగ పాలనకు కట్టుబడివుండాలి.

- చట్టంయెుందు అందరూ సమానుతో అనేసూత్రాన్ని ఎత్తిచూపి ప్రజల హక్కలను రక్షిస్తుంది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

- ప్రభుత్వం నిర్వహించవలసిన కార్యాలకు మార్గసూచకంగా కార్యాన్ని నిర్వహిస్తుంది.
- ప్రభుత్వ అంగాలైన శాసకాంగ, కార్యాంగం మరియు న్యాయాంగం కార్యాలను నిర్దేశించి వీటి మధ్య సమన్వయం సాధించుటకు సహాయపడును.
- రాజ్యాంగం ప్రభుత్వం మరియు వ్యక్తుల మధ్య ఉత్తమ సంబంధాలను ఏర్పరచును.

*కార్యాచరణం : డా. అంబేడ్కర్ ఎవరు? అతనిని మనం ఎందుకు నేడు కృతజ్ఞతతో గుర్తుంచుకుంటున్నాం గుంపులో చర్చించండి.*

**భారత రాజ్యాంగ నిర్మాణసభ**

భారత రాజ్యాంగాన్ని **'రాజ్యాంగ సభ'** అనే ప్రత్యేకమైన సభ రూపొందించింది ఆ సభలో ఎన్నికైన సభ్యులు మొదటి సమావేశంలో డా. రాజేంద్ర ప్రసాద్‌ను అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు.

రాజ్యాంగ సభలో 299 మంది సభ్యులుండిరి డిసెంబర్ 9 1946లో మొదటి సమావేశం జరిగింది.

**శుద్ధప్రతి సమితి.**

రాజ్యాంగ సభ తన కార్యక్రమాలను వేగవంతం చేయడానికి కొన్ని సమితులను నియమించిరి అంతేకాక **'రాజ్యాంగ శుద్ధ ప్రతి'**ని నియమించిరి ఈ సమితి అధ్యక్షులు డా. బి.ఆర్. అంబేడ్కర్.

- సభ్యులు రాజ్యాంగ మొదటి ప్రతిని పరిశీలించి, 2473 సవరణలను సూచించారు. రాజ్యాంగపు మొదట ప్రతిని మరియు సరవరణలను సభలో వివరణాత్మకంగా చర్చించిరి. ఈ విధంగా రాజ్యాంగం అంతిమ రూపం దాల్చడానికి సుమారు మూడు సంవత్సరముల కాలం పట్టింది.
- డా. అంబేడ్కర్ 15-8-1947 నుండి 26-1-1950 వరకు న్యాయ శాఖ మంత్రిగా పని చేశారు.

భారత రాజ్యాంగాన్ని 26 జనవరి 1956న స్వతంత్ర భారత దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చెను. రాజ్యాంగం భారతదేశాన్ని **గణతంత్ర రాజ్యం**గా ప్రతిపాదించింది. మనం ప్రతి సంవత్సరం ఈ రోజు గణతంత్ర దినోత్సవాన్ని జాతీయ పండుగగా ఆచరిస్తున్నాం. ఎందుకనగా ఈరోజు రాజ్యాంగానికి అధికృతంగా ఒప్పందం ఇచ్చిన దినమైనటి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

రాజ్యాంగంలో సూచించిట్లుగా 1951-52లో మొదటి సార్వత్రిక ఎన్నికలు జరిగాయి 'రాజ్యసభ' మరియు 'లోకసభ' అను రెండు సభలతో కూడిన ప్రప్రథంగా ఎన్నికైన (పార్ల మెంట్) లోకసభ 1952లో అమలులోకి వచ్చింది.

**మన రాజ్యాంగపు పరిమాణం:** భారత రాజ్యాంగపు 395 విధులు మరియు 12 పరిచ్ఛేదాలను కల్గియున్నది

## పీఠిక

రాజ్యాంగం ప్రారంభంలో పీఠిక రూపంలో 'ప్రస్థావనం' అనునది ఉంటుంది. రాజ్యాంగానికి హృదయంలాంటి ఈ ప్రస్తావనం ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతి బింబిస్తుంది, న్యాయం, స్వాతంత్ర్యం, సమానత్వం వ్యక్తి గౌరవం, భ్రాతృత్వం, జాతీయ ఐక్యత మొదలగునవి అలాంటి తత్వాదర్శాలు.

## భారత రాజ్యాంగం

### పీఠిక

**భారతదేశ ప్రజలైన మనం** భారతదేశాన్ని ఒక సార్వభౌమ సమాజ వాదీ సర్వ ధర్మ సమభావపు ప్రజాసత్తాత్మక గణతంత్ర రాజ్యంగా నిర్మించడానికి మరియు దాని సమస్త పౌరులకు:

**సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ న్యాయం;** విచారం, అభివ్యక్తి విశ్వాసం, మత శ్రద్ధ మరియు ఉపాసనా స్వాతంత్ర్యం :

**స్థానమానం మరియు అవకాశాల సమానత్వం** లభించునట్లు చేయడానికి మరియు వ్యక్తి గౌరవాలను, దేశ ఐక్యతను మరియు అఖండత్వాన్ని సునిశ్చితంచేసి, వారిలో భ్రాతృభావనలను వృద్ధి చేయడానికి శ్రద్ధా పూర్వక సంకల్పం చేసినవారిగా,

**మన రాజ్యాంగ** సభలో 1949వ సంవత్సరం నవంబర్ నెల ఇరవై ఆరవ తేదీన దీనిమూలంగా ఈ రాజ్యాంగాన్ని అంగీకరించి, అధినియమాలు చేసి సమర్పించుకున్నాం.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com


Downloaded from https:// www.studiestoday.com

## రాజ్యాంగం లోని ముఖ్యమైన లక్షణాలు

మన రాజ్యాంగానికి తనవే అయిన కొన్ని లక్షణాలు న్నాయి.

- **లిఖిత రాజ్యాంగం:** భారత రాజ్యాంగం లిఖిత రూపంలోవుంది. ఇది ప్రపంచంలో నే అవి విస్తారమైన రాజ్యాంగం ప్రభుత్వ అంగాలైన శాసనాంగం, కార్యాంగం, న్యాయాంగాల రచనాధికారం మరియు వాటి కార్యవ్యాప్తిని ఇందులో చెప్పబడింది. రాజ్యాంగం కేంద్ర మరియు రాష్ట్రప్రభుత్వాలకు వర్తిస్తుంది. అందువలన రాజ్యాంగ స్వరూపం (పరిమాణ) విస్తారమైనది.


- **గణతంత్ర రాజ్యం:** భారత దేశం గణతంత్ర రాజ్యమని రాజ్యాంగం చాటుతోంది. గణతంత్ర రాజ్యంలో రాజుల పరిపాలన ఉండదు, బదులుగా ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధుల పరిపాలన వుంటుంది. ఈ విధమైన రాజకీయ వ్యవస్థ కలిగిన భారత దేశం ఒక 'ప్రజాసత్తాత్మక గణతంత్ర' రాజ్యమైనది.



డా. రాజేంద్ర ప్రసాద్ 'రాజ్యాంగ సభ' అధ్యక్షులు
భారతదేశ ప్రథమ రాష్ట్రపతి



డా. బి.ఆర్. అంబేడ్కర్
రాజ్యాంగ రచనాసమితి
అధ్యక్షులు



జవహర్‌లాల్ నెహ్రూ
భారతదేశ
ప్రథమ ప్రధానమంత్రి

- **ప్రాథమిక హక్కులు మరియు కర్తవ్యాలు :** రాజ్యాంగం దేశ పౌరులకు ఆరు ప్రాథమిక హక్కులను కల్పించింది. వీటిని తిరస్కరించే చట్టాలుగాని, నియమాలుగాని చేసే హక్కుగాని ఏ రాష్ట్రానికీ లేదు. హక్కు ఉల్లంఘిస్తే వాటిని రక్షించు అధికారం న్యాయాంగానికి కల్పించారు. పౌరులు హక్కులను తమ ఇష్టానుసారం ప్రవర్తించి, సామాజిక అశాంతికి కారణం కాని లేదా చట్టానికి భంగం కల్గించేలా ప్రవర్తించకూడదు. రాజ్యాంగంలో పౌరులు నిర్వర్తించవలసిన పదుకొండు కర్తవ్యాలను కూడా విధించింది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

- **లౌకికవాదం (సెక్యులరిజమ్) :** రాజ్యాంగం 'సర్వమత సమానత్వం' తత్వాన్ని ప్రతిపాదించింది. దీనిని సెక్యులరిజం అని పిలుస్తారు. ప్రభుత్వం పక్షపాతం లేకుండా అన్ని మతాలను సమానంగా చూడాలని అర్థం. ప్రభుత్వం ఏ ఒక్క మతాన్ని దేశపు మతమని పరగణించకూడదు. ప్రతి ఒక్కరికి తమ మతం పైన విశ్వాసం వుండేలా సాతంత్ర్యం ఇచ్చింది. మత స్వాతంత్ర్యాన్ని సామాజిక హిత దృష్టినుండి నియంత్రించు అధికారం ప్రభుత్వానికి ఉంది.
- **స్వతంత్ర న్యాయ వ్యవస్థ:** మన న్యాయాంగం శాసకాంగం మరియు, కార్యాంగంనుండి స్వతంత్రంగా కావలసిన వ్యవస్థ కావలసిన అధికారాలను కలిగివున్నది. ప్రభుత్వము కాని, శాసన సభకాని ఆక్షేపించకూడదు. చట్టం దృష్టిలో అందరూ సమానులే అందరికీ న్యాయం నిష్పక్షపాతంగా వుందని ఎన్నో విషయాలు మనకు తెలియ చేసింది. ఉన్నత న్యాయస్థాన తీర్పును అందరు గౌరవించాలి మరియు అది అంతిమ తీర్పు.
- **యువకుల ఓటు పద్ధతి:** యువ పౌరులందరూ (18 సంవత్సరాలుపైబడినవారు) ఓటు వేసి, తమ ప్రతినిధులను ఎన్నుకొనే విధానాన్ని 'యువకుల ఓటు పద్ధతి' అంటారు. పౌరులందరూ భేదభావాలు లేకుండా ఓటు చేయవచేయవలెను అప్పుడు ఉత్తమ ప్రభుత్వం స్థాపన అగును.
- **అంటరాని తనం నిర్మూలనా పద్ధతి:** జన్మాధారిత అంటరానితనం సమాజంలో పిడుగు లాంటిది. దానిని నిర్మూలించడానికి అనేక మంది మహనీయులు శతాబ్దాలనుండి ప్రయత్నించారు. అయినాకూడా ఇప్పటికీవున్నది. మన రాజ్యాంగంలో దీనినినిషేధించబడినది.

భారత రాజ్యాంగం శ్రేయోరాజ్య స్థాపన (వెల్ఫేర్ స్టేట్) స్థాపించింది.

*అందరికీ సామాజిక న్యాయం మరియు ఆర్థిక రక్షణ పెంపొందించడమే లక్ష్యంగావున్న రాజ్యాన్ని శ్రేయో రాజ్యం అంటారు.*

- **ఎన్నికల విధానం :** భారత దేశం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాప్రభుత్వ దేశం ఆరు దశాబ్దాల కాలం నుండి కాలకాలానికి ఎన్నికలు జరుగుచున్నాయి. ఈ కాలంలో ప్రజాప్రభుత్వంలో అపారమైన అనుభవం పొందినది. దీని కార్యనిర్వహణలో కొన్ని లోపాలు కనిపడినా, ఈ పద్ధతి తృప్తికరంగావుంది.

**కొత్త పదాలు**

రాజ్యాంగపు ముసాయిదా ప్రతి - రాజ్యాంగపు సభలో ప్రవేశపెట్టిన చిత్తు ప్రతి. (సవరణ కావలసిన ప్రతి) ని సిద్ధం చేసిన సమితి; ప్రజాసత్తా - ప్రజల పరిపాలన, ప్రజా ప్రభుత్వం

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## అభ్యాసాలు

**గుంపులలో చర్చించి సమాదానాలివ్వండి**

1 రాజ్యాంగం అనగానేమి?

2 రాజ్యాంగ సభ అధ్యక్షులు ఎవరు?

3 డా. బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ రచనలో వహించిన పాత్ర ఏది?

4 భారత దేశాన్ని ఏ రోజునుండి గణతంత్ర స్వతంత్ర రాజ్యంగా ప్రతిపాదించారు?

5 యువకుల ఓటుహక్కు పద్ధతి అనగా నేమి?

6 గణతంత్ర రాజ్యమనగా నేమి?

7 లౌకిక వాదం అనగా నేమి?

**చర్చించండి**

పీఠికలో వ్యాఖ్యానించిన తత్వాలు మరియు ఆదర్శాల గురించి చర్చించండి.

**కార్యాచరణాలు**

1. మన రాజ్యాంగం మన అందరికీ హక్కులు మరియు కర్తవ్యాలనిచ్చింది. మీ దృష్టిలో హక్కులు మరియు కర్తవ్యాలలో ఏవేవి ముఖ్యమైనవి. గుంపులలో చర్చించి మీ అభిప్రాయాలను బిందువు రూపంలో నివేదించండి.

2. రాజ్యాంగ రచనా సభలోగల సభ్యుల చిత్రాలను సేకరించండి.

☆ ☆ ☆

©KTBS
Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| పాఠం 10 | ప్రాథమిక హక్కులు మరియు విధులు |
|---|---|

**పాఠం పరిచయం**

మన రాజ్యాంగం భారతదేశ పౌరులకు ఇచ్చిన ప్రాథమిక హక్కులను మరియు విధులను ఈ పాఠంలో వివరించడమైనది.

**సామర్థ్యాలు**

1] స్వాభావిక హక్కులకు మరియు ప్రాథమిక హక్కులకు గల వ్యత్యాసాన్ని తెలుసుకోగలరు.

2] భారతదేశ ప్రజలకు రాజ్యాంగంలో కల్పించిన ప్రాథమిక హక్కులను అర్థం చేసుకోగలరు.

3] రాజ్యాంగంలో చెప్పబడిన పదకొండు ప్రాథమిక హక్కులను తెలుసుకొని, తమ జీవితంలో వాటిని సమర్థవంతంగా పాటించగలరు.

4] తమకున్న హక్కులు అనుభవించడానికి ఇబ్బంది కల్గితే, వాటిని తిరిగి అనుభవించడానికి మార్గం తెలుసుకొనగలరు.

©KTBS Not to be republished

'హక్కులు' అనగా పౌరులకు ఇవ్వబడిన సౌకర్యాలు. అవి 'స్వాభావిక హక్కు'లైనా కావచ్చు. ఉదా: జీవించే హక్కు, జీవ రక్షణ హక్కు లేదా 'న్యాయసమ్మతమైన హక్కు'లైనా కావచ్చు. ఉదా: సమానత్వపు హక్కు, విద్యా హక్కు.

వ్యక్తి వికాసానికి, దేశ అభ్యుదయానికి స్వాతంత్ర్యం మరియు ప్రాథమిక హక్కులు అనివార్యం. అందువలన రాజ్యాంగం పౌరులకు కొన్ని ప్రాథమిక హక్కులను కల్పించింది.

**ప్రాథమిక (మూలభూత) హక్కులు అర్థ**

వ్యక్తియొక్క వ్యక్తిత్వ వికాసానికి రాజ్యాంగం ఇచ్చిన అవకాశాలను మూలభూత హక్కులు అని పిలుస్తారు. ఇది తారులకు ఇచ్చిన రాజ్యాంగ హక్కులు మూలభూత హక్కలు సామాజిక జీవనానికి అత్యవసరం విటిని ఎవ్వరూ ఉల్లంఘించకూడదు. మూలభూత హక్కలకు న్యాయాంగపు రక్షణవుంది.

**మూలభూత హక్కుల విధాలు**

భారతదేశ రాజ్యాంగంలో దేశ పౌరులందరికీ ఆరు ప్రాథమిక హక్కులను ఇవ్వడమైనది. అవి-



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

1 సమానత్వపు హక్కు
2 స్వాతంత్ర్యపు హక్కు
3 శోషణకు వ్యతిరేక హక్కు
4 మత స్వాతంత్ర్య హక్కు
5 సాంస్కృతిక మరియు విద్యా హక్కు
6 రాజ్యాంగం బద్ధ పరిహార హక్కు

**1 సమానత్వపు హక్కు**: చట్టం దృష్టిలో అందరూ సమానులే. చట్టం కంటే ఎవరూ గొప్పవారు కారు. అందరికీ సమాన రక్షణ దొరకాలని సమానత్వపు హక్కులో వివరించబడినది.

మతం, కులం, జాతి, లింగం, జన్మస్థలం వీటి ఆధారంగా రాష్ట్రం పక్షపాతం చేయకూడదు. అంగడి, హోటళ్ళు మరియు వినోదపు స్థలాలకు ప్రవేశానికి ప్రజలపై నిర్బంధం విధించరాదు. చెరువులు, భావులు, రహదార్లు మరియు విశ్రాంతి స్థలాలలో ఆంక్షలు విధించరాదు. ప్రభుత్వ ఉద్యోగానికి చేరడానికి, అందరికీ సమాన హక్కు ఉంది. పూజా మందిరాలలో ఆయా మతాలకు చెందిన వ్యక్తులెవరైనా తమ ప్రార్థనా మందిరాలలో ప్రవేశించడానికి గాని, ప్రార్థనలు చేసుకోవడానికి గాని ఎలాంటి ఆటంకం కల్గించరాదు.




**సమానత్వం**

**2 స్వాతంత్ర్యపు హక్కు**: రాజ్యాంగంలోని స్వాతంత్ర్యపు హక్కు కింది విధంగా ఉంది.

1 వాక్ స్వాతంత్ర్యం, అభిప్రాయాలను వ్యక్తపరుచు స్వాతంత్ర్యం.

2 శాంతియుతంగా సభలను నిర్వహించే స్వాతంత్ర్యం.

3 సంఘ సంస్థలను స్థాపించు స్వాతంత్ర్యం.



©KTBS Not to be republished


Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

4 దేశంలో ఎక్కడైనా నిర్భందం లేకుండా సంచరించు స్వాతంత్ర్యం.

5 భారతదేశంలో ఏ ప్రాంతంలోనైనా నివసించు స్వాతంత్ర్యం.

6 ఎలాంటి ఉద్యోగం, వృత్తి, వ్యాపారం అయినా చేసుకొనే స్వాతంత్ర్యం.



**వాక్ స్వాతంత్ర్యం**

©KTBS Not to be republished

> ***కార్యాచరణం :*** *వాక్ స్వాతంత్ర్య ప్రాముఖ్యత గురించి.చర్చాగోష్ఠిని ఏర్పాటు చేసి, అభిప్రాయాలను సేకరించండి.*

స్వాతంత్ర్యం ప్రాథమిక హక్కు అయినప్పటికీ ఇష్టానుసారం ఉపయోగించ కొనరాదు. కొన్ని సందర్భాలలో ప్రభుత్వం వ్యక్తిగత స్వాతంత్ర్యాలపై కొన్ని ఆంక్షలు విధించవచ్చునని రాజ్యాంగం చెప్పుతున్నది. ఉదా: వాక్ స్వాతంత్ర్యం వుందని ఇతరులను కించ పరిచేలా మాట్లా మాన నష్టం చేయరాదు.


**3 శోషణకు వ్యతిరేక హక్కు:** పేదలు, స్త్రీలు, పిల్లలు వెనుకబడిన వర్గాలను శోషణ చేయకూడదు. చేసేవారిపై వ్యతిరేకించే హక్కు కల్పించారు. శోషణను వ్యతిరేకించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక మునాయిదాలను అమల్లోకి తెచ్చాయి. ఉదా: వరకట్నం తీసుకోవడం మరియు ఇవ్వడం కూడా శిక్షార్హమే. బానిసత్వం నిషేధించబడినది. గనులు త్రవ్వకం, బీడీలు చుట్టుట, టపాకాయలు తయారుచేసే అపాయకరమైన పనులను పిల్లలతో పని చేయించుకోవడం ప్రభుత్వం నిషేధించింది. 14 సంవత్సరముల వరకు ఉచిత నిర్భంద విద్య పొందాలి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**4 మత స్వాతంత్ర్యపు హక్కు :** భారత దేశ ప్రజలు తమకు సరి అనిపించు ఇష్టమైన మతాన్ని స్వీకరించు మరియు అనుసరించు స్వాతంత్రాన్ని పొందియుంటారు. సార్వజనికుల శాంతి క్రమశిక్షణ, ఆరోగ్యం ఐఎళరియు స్వచ్ఛతతకో ఇబ్బందికలగకుండా ఇతర నియమాలను గమనంలో పెట్టకొని మతధర్మాన్ని ఆచరించు హక్కు అందరికీ ఉంది బలత్కారం, మోసం మరియు ఆశలు చూపి మతాంతరం చేయకూడదని రాజ్యాంగంలో చెప్పబడింది.



**శోషణకు వ్యతిరేక హక్కు**

**5 సాంస్కృతిక, విద్యా హక్కు:** మతం మరియు భాషా అల్పసంఖ్యాకుల శ్రేయస్సును రక్షించుట ఈ ప్రాథమిక హక్కు ఉద్దేశం. ప్రతి ఒక్కరు తమ భాషను, లిపిని మరియు సంస్కృతిని రక్షించుకొనే హక్కువుంది. అల్పసంఖ్యాకులు విద్యాసంస్థలను స్థాపించి పరిపాలన చేసే హక్కువుంది. అయితే భాష మరియు మత అల్పసంఖ్యాకుల విద్యాసంస్థలు రాష్ట్ర నియమాలకు కట్టుబడివుండాలి.



**సాంస్కృతిక మరియు విద్యా హక్కు**

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**6 రాజ్యాంగబద్ధ పరిహార హక్కు:** ప్రాథమిక హక్కులకు భంగం కలిగినప్పుడు పౌరులు న్యాయాలయానికి ఫిర్యాదు చేయవచ్చును. దీనినే 'రాజ్యాంగబద్ధ పరిహార హక్కు' అని అంటారు. దీని ద్వారమిగిలనవన్నింటిని ప్రాథమిక హక్కుల ద్వారా సంరక్షించుకోవచ్చు.

ప్రాథమిక హక్కులు అనగా: రాజ్యాంగం నేరుగా పౌరులకు కల్పించిన ప్రాథమిక హక్కులు. వీటిని పార్లమెంటు, శాసనసభ, చట్టం ద్వారా అధికారులు, పోలీసులు కలిపి ఏదైనా సర్వజన (ప్రభుత్వ) సంస్థలు రాజ్యాంగాన్ని ఉల్లంఘించడం నిషేధించబడినది. ఏ పౌరునికైనా అన్యాయం జరిగితే నేరుగా ఉన్నత న్యాయాలయానికి గాని సర్వోన్నత న్యాయాలయానికి గాని ఫిర్యాదు చేయవచ్చును. పరిహారం దొరుకునట్లు చేసుకోవచ్చు సర్వోన్నత న్యాయాలయానికి తేదా ఉన్నత న్యాయాలయానికి ఇచ్చు. ప్రాథమిక హక్కులకు సంబంధించిన ఫిర్యాదులను 'రిట్ పిటీషన్' అంటారు.

**ప్రాథమిక విధులు (కర్తవ్యాలు)**

ప్రాథమిక హక్కులు మరియు విధులు ఒకే నాణెం యొక్క రెండు ముఖాలు లాంటివి. 'కర్తవ్యం' అంటే పౌరుడు తన దేశంకోసం చేయవలసిన బాధ్యతలు. పౌరులు తమ ప్రాథమిక కర్తవ్యాలు స్వయం ప్రేరణతో చేస్తే, దేశం ప్రగతి తప్పక సాధిస్తుంది.

రాజ్యాంగంలో పదుకొండు ప్రాథమిక కర్తవ్యాలను దేశ పౌరులకు కల్పించారు. అవి ఈ కింది విధంగా ఉంది -

1. రాజ్యాంగం, జాతీయ జెండా, జాతీయ గీతాన్ని గౌరవించడం.
2. స్వాతంత్ర్యోద్యమ ఉత్తమ ఆదర్శాలను
   పాటించడం.
3. భారత దేశం ఐక్యతను కాపాడటం.
4. మాతృ భూమిని రక్షించడం.
5. భారతీయులైన మనమందరం ఒకటే అను భావాన్ని పెంచుకోవడం.
6. మన గొప్ప సంస్కృతిని మరియు చారిత్రక స్మారకాలను రక్షించడం.
7. నైసర్గిక పరిసరాలను రక్షించి, అభివృద్ధి పరచడం.
8. వైజ్ఞానిక, వైచారిక మనోభావాలను అభివృద్ధి పరచడం.

© KTBS Not to be republished




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

9. సర్వజన ఆస్తులను రక్షించడం.
10. వ్యక్తిగళ మరియు సామూహిక కార్యాచరణాలలో ప్రావీణ్యతపొంది దేశపు ప్రగతికి శ్రమించడం.
11. 6 నుండి 14 సంవత్సరముల వరకు తమ పిల్లలకు పోషకులు విద్యాభ్యాసం అవకాశం కల్పించడం.



జాతీయ జెండా గౌరవించడం


పరిసర సంరక్షణ

*కార్యాచరణం : పరిసర సంరక్షణలో నేటి విద్యార్థుల పాత్రఅను చర్చాగోష్టి ఏర్పాటు చేసి, అభిప్రాయాలను సేకరించండి.*

©KTBS Not to be republished

ప్రజలు తమ ప్రాథమిక కర్తవ్యాలను నిర్వర్తించకపోతే ప్రభుత్వం న్యాయాలయంలో ప్రశ్నించు అధికారం లేదు. అయినా ప్రజలందరూ స్వయం స్ఫూర్తితో ప్రాథమిక విధులను నిర్వర్తించాలి.

**గుంపులలో చర్చించి జవాబులివ్వండి**

1. ప్రాథమిక హక్కులు అనగానేమి?
2. సమానత్వపు హక్కు అనగానేమి?
3. సామాజిక, ఆర్థిక శోషణలు ఏ విధంగా జరుగుతాయి?ఉదాహరణలివ్వండి?
4. ప్రాథమిక విధులను మనం ఎందుకు స్వయం స్ఫూర్తితో పాటించాలి?
5. ఏవైనా మూడు విధులు తెల్పండి?



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**చర్చించండి**

1. ప్రాథమిక హక్కుల ప్రాముఖ్యత.
2. పాఠశాల ఆవరణంలో పిల్లలు పాటించాలసిన కర్తవ్యాలు.

**కార్యాచరణాలు**

1. ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులను గురించి పిల్లలతో రెండు, మూడు నిమిషాలు మాట్లాడించండి.
2. ప్రజలు నిర్లక్ష్యం చేసిన ప్రాథమిక విధులను పిల్లలచే చెప్పించండి. (ఉదా: ఊరిలోగల చెరువులో వ్యర్థ పదార్థాలు విసరడం, ప్రాచీన కోటల రాళ్ళను ఒక్కొక్కటిగా దొంగలించడం, ఓటు వేయకపోవడం.)
3 మన సంస్కృతిలో హక్కుల కంటే విధులకు ఎక్కువ ప్రాముఖ్యతను ఇచ్చారు. దీనిని మీరు ఒప్పుకుంటారా? చర్చించండి.

☆ ☆ ☆

©KTBS
Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| పాఠం 11 | రాష్ట్ర నిర్దేశనా సూత్రాలు |
| --- | --- |

### పాఠం పరిచయం

మన రాజ్యాంగంలో కొన్ని నిర్దేశనా సూత్రాలున్నాయి. పీఠికలో తెలియపరచిన ధ్యేయోద్దేశాలను సాధించడానికి ఇవి సహాయపడుతాయి ఈ పాఠంలో వీటి వివరాలు తెలియజేయడమైంది.

### సామర్థ్యాలు

1] రాష్ట్ర నిర్దేశనా సూత్రాలను తెలుసుకోవడం.

2] రాష్ట్ర నిర్దేశనా సూత్రాలు, శ్రేయోరాజ్య స్థాపనకు ఏవిధంగా దోహదం చేస్తాయో అర్థం చేసుకోగలరు.

©KTBS Not to be republished

## రాష్ట్ర నిర్దేశనా సూత్రాల అర్థం

శ్రేయోరాజ్య స్థాపన లక్ష్యం సాధించడానికి మన రాజ్యాంగంలో కొన్ని మార్గ దర్శనాలున్నాయి. ఇలాంటి ఈ మార్గ దర్శనా సూత్రాలను రాష్ట్ర నిర్దేశనా సూత్రాలంటారు. ఎవరు అధికారం చేపట్టినా ఈ సూత్రాలననుసరించి రాష్ట్రపాలన చేయాలని వీటి ఉద్దేశం. భారతదేశ సమగ్ర అభివృద్ధికి ఇవి దిక్సూచిగావుంది.

## రాష్ట్ర నిర్దేశన సూత్రాల ప్రాముఖ్యత

రాజ్య నిర్దేశన సూత్రాలు కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగం ఇచ్చు నిర్దేశనాలు చట్టంను రచించేటప్పుడు నీతులను రచించి అమలులోకి తెచ్చేటప్పుడు ఈ సూత్రాలను అలవరటుకోవడం అవసరం స్వాతంత్ర్యం, సమానత్వం, భ్రాతృత్వం సాధించుటకు మరియు శ్రేయో రాజ్యాన్ని స్థాపించుటకి రాష్ట్ర నిర్దేశన సూత్రాలు ముఖ్యమనిపిస్తుంది.

## రాష్ట్ర నిర్దేశక సూతరాల విధాలు

గణతంత్ర భారత దేశం అనుసరించవలసిన రాష్ట్ర నిర్దేశనా సూత్రాలు కింది విధంగా ఉన్నాయి.

**1 సామాజిక న్యాయం:** ప్రజలకు సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ న్యాయాన్ని కల్పించి, ప్రజా శ్రేయస్సును సాంధించడం.


**2 వెనుకబడ్డ వర్గాలకు సామాజిక న్యాయం:** బడుగు వర్గాలకు జీవనాధారం కల్పించడం. ఆర్థిక శోషణ నుండి విముక్తి కల్పించుట, విద్య, ఆర్థికాభివృద్ధికి అవకాశం, ఉచిత న్యాయ సహాయం కల్పించడం.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**3 మహిళా, శిశు సంక్షేమం:** ఒకే రకమైన పనికి పురుషులంత స్త్రీలకు కూడా సమాన వేతనం, స్త్రీలకు ప్రసవ సౌకర్యం, పిల్లలపై శోషణను అరికట్టుట, పిల్లలు ఆరోగ్యవంతులుగా పెరగడానికి సౌకర్యాలు మరియు ఉచిత మరియు నిర్బంధ ప్రాథమిక విద్యను కల్పించడం.



**మహిళా మరియు శిశు సంక్షేమం**




**ఉచిత మరియు నిర్బంధ విద్య**

**4 కార్మిక సంక్షేమం:** కార్మికుల సంక్షేమ చూసుకోవడం, కష్టపడి సంపాదించే హక్కు, సంపాదనకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం, కార్మికులకు కనిష్ఠ వేతనం మరియు పరిపాలనలో భాగస్వామ్యం కల్పించడం.

**5 నిస్సహాయకులకు ఆశ్రయం:** వృద్ధులు, రోగులు, నిరుద్యోగులకు జీవించడానికి ప్రభుత్వం నూడి సహాయం కల్పించాలి.

**6 అందరికీ సమాన చట్టం:** భారత దేశ పౌరులందరికి సమాన చట్టం అమలు చేయుట.

**7 మద్యపానం నిషేధం:** మద్యపానం నుండి ఆరోగ్యం చెడిపోతుంది. కుటుంబ ఆర్థిక స్థితి దిగజారుతుంది. స్త్రీలపై శోషణ పెరుగుతుంది. రాజ్యాంగం మద్యపానం నిషేధించాలని రాష్ట్ర ప్రభుత్వాలను నిర్దేశించింది.


**8 వ్యవసాయం మరియు పశువుల సంరక్షణ :** రాష్ట్రం వ్యవసాయం మరియు పశుసంరక్షణను ఆధునిక మరియు వైజ్ఞానిక విధానంలో సంరక్షణ చేయుటకు ప్రయత్నించవలెను మరియు విశేషంగా తళిగళన్ను సంరక్షించి ఉత్తమ పరచడం కోసం పశువులు మరియు దూడలు మరియు ఇతర పాలనిచ్చే మరియు బారాన్ని లాగు పశువుల హత్యను నిషేధించడం కోసం క్రమం తీసుకోవాలి అని రాజ్యాంగంలో నిర్దేశించబడింది.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



వ్యవసాయాభివృద్ధి



ఆధునిక వ్యవసాయం

**9. పరిసరాలు:** పరిసరాన్ని రక్షించి అభివృద్ధి పరచాలి ఉదా: గనులనుండి, పరిశ్రమలనుండి కలుగు కాలుష్యాలనుండి పరిసరాలను రక్షించడం.

**10. చారిత్రాత్మక స్మారకాల రక్షణ:** చారిత్రాత్మక స్థళాలు మరియు స్మారకాల రక్షణ చేయడం ఉదా: హంపి, బేలూరు, హళేబీడు, పట్టదకల్లు మొదలగునవి.

©KTBS Not to be republished



బేలూరు చన్నకేశవ దేవాలయ



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**11. అంతర్జాతీయ శాంతి, భద్రతలను** కాపాడుటకు దేశం కూడా కృషి చేయడం. (సహాభాగత్వం పొందడం )

*సామాజిక న్యాయం అంటే ఎమిటి? కులం, మతం, లింగం, భాష, వర్ణం, ప్రాంతీయత, అంతస్తుల భేదభావాలు లేకుండా పౌరులందరికి రక్షణ కల్పించడం అందరినీ సమాన దృష్టితో చూడడమే సామాజిక న్యాయం. వెనుకబడ్డ వర్గాల యోగ క్షేమాలు, కనిష్ఠవేతనం, జీతపద్ధతి నిర్మూలన, పిల్లలపై శోషణ నిర్మూలన, స్త్రీలకు సమాన హక్కు, గౌరవం మొదలగునవి సామాజిక న్యాయం పరిధిలోవున్నాయి.*

రాజ్యాంగం చాలారకాల సలహాలు, నిర్దేశనాలు రాష్ట్రానికి సూచించింది. వాటిని ఉల్లంఘిస్తే పౌరులు న్యాయాలయంలో ఫిర్యాదు దాఖలు చేసే హక్కు లేదు. (ఉదా: ఆరు దశాబ్దాలైనా కేంద్రం మద్యపాన నిషేధచట్టం చేయలేదు. అయినా న్యాయాలయంలో ఫిర్యాదు దాఖలు చేయకూడదు.)

***కార్యాచరణం :*** *రాష్ట్ర నిర్దేశనా సూత్రాలు మన రాష్ట్రంలో ఎంతమాత్రం అమల్లోవున్నాయి. నేటికీ వివిధ రకాల శోషణలు జరుగుతూనే వున్నాయి. ఈ విషయంపై ఒక చర్చాగోష్టిని ఏర్పరిచి, అందులోని అభిప్రాయాలను సంగ్రహించి, పట్టీ చేయండి.*

**గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి**

1 రాష్ట్ర నిర్దేశనా సూత్రాలు అనగానేమి?

2 స్త్రీ మరియు శిశు సంక్షేమం స్థాపించడానికి రాజ్యాంగం రాష్ట్రాలకు ఏ నిర్దేశనాలను సూచించింది ?

3 అందరికీ సమాన చట్టం అవసరమేమి?

4 మద్యపాన నిషేధ చట్టాన్ని అమలు చేయడానికి రాష్ట్రాన్ని ఎందుకు నిర్దేశించారు?

**చర్చించండి**

1 బడుగు వర్గాలకు సామాజిక న్యాయం

2 మద్యపాన నిషేధం.

3 చారిత్రాత్మక స్మారకాల రక్షణ.

4 పిల్లల విద్యాహక్కు మరింత పరిణామక్రమంగా కార్యరూపంలోనికి తేవడానికి ఏంచేయాలి?



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**కార్యాచరణాలు**

1 మీ చుట్టు ప్రక్కల సమాజంలో కనబడు సామాజిక, ఆర్థిక బలహీన వర్గాలను గమనించి, వాళ్ళు ఎందుకు వెనుకబడి వున్నారో, మీతోటి విద్యార్థులతో చర్చించండి.

2 మద్యపాన సేవన, మాదక ధ్రవ్యాల ఉపయోగంవల్ల మన యువత పై ఎలాంటి పరిణామాలకు దారి తీస్తోంది? ఈ విషయంపై చర్చాగోష్ఠి ఏర్పాటు చేసి అభిప్రాయాలను సేకరించండి.

3 పిల్లల హక్కు 'పిల్లల సర్వతోముఖ అభివృద్ధి'కి అవకాశమున్నది. దానిని ఉల్లంఘిస్తే చైల్డ్‌లైఫ్ 1098 అను సహాయవాణి సంఖ్యకు ఫోన్ చేయువచ్చునని మీకు తెలుసు. ఈ విషయంపై చర్చాగోష్ఠి ఏర్పాటు చేసి, అభిప్రాయాలను సేకరించండి.

☆ ☆ ☆

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



| పాఠం 12 | ఉత్తర అమెరికా – పచ్చిక బయళ్ళ ప్రదేశం |
|---|---|

**పాఠం పరిచయం**

గత సంవత్సరం మీరు, ఆసియా, యూరప్ మరియు ఆఫ్రికా ఖండాల భౌగోళిక లక్షణాలు, వాటి ప్రాముఖ్యం గురించి అధ్యయనం చేశారు. ఈ సంవత్సరం మీరు ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా, ఆస్ట్రేలియా మరియు అంటార్కిటికా ఖండాల గురించి ఎక్కువ వివరాలు తెలుసుకుంటారు.

ఈ పాఠంలో ఉత్తర అమెరికా ఖండ ఉనికి, వైశాల్యం, భౌగోళిక సన్నివేశాలు, నైసర్గిక విభాగాలు, శీతోష్ణస్థితి మరియు సహజ వృక్షజాలము, వ్యవసాయం, ప్రముఖ ఖనిజాలు మరియు పరిశ్రమలు, జనాభా పెరుగుదల, పంపకం మరియు సాంద్రతలను పరిచయం చేయడమైంది.

**సామర్థ్యాలు**

1. ఉత్తర అమెరికా ఉనికి, వైశాల్యం, భౌగోళిక సన్నివేశాలను తెలుసుకోగలరు.
2. ఉత్తర అమెరికా నైసర్గిక విభాగాల (భూస్వరూపాలు) వైవిధ్యతలను పోల్చి, అర్థంచేసుకోగలరు.
3. ఉత్తర అమెరికాలోని నదులు, మహా సరోవరాల గురించి తెలుసుకోగలరు.
4. ఉత్తర అమెరికాలోని వైవిధ్యమయ శీతోష్ణస్థితి సహజ వృక్షజాలం, జంతుజాలం పైన పడే శీతోష్ణస్థితిపై ప్రభావాన్ని తెలుసుకోగలరు.
5. ఉత్తర అమెరికాలోని వ్యవసాయాభివృద్ధిని అర్థం చేసుకోగలరు..
6. ప్రముఖ ఖనిజాల సమృద్ధిని ఉపయోగించుకొని అమెరికా పారిశ్రామికాభివృద్ధిని ఎలా పొందినదో తెలుసుకోగలరు.
7. ఉత్తర అమెరికాలోని జనాభా మూలం, సాంద్రత, పంపకా (వ్యాపకం)లను తెలుసుకోగలరు.


ఉత్తర అమెరికా ఇటీవలే కనుగొనబడిన ఖండం. క్రీ.శ.1501లో ఇటలీకి చెందిన నావికుడు అమెరిగొ వెస్పుసి అట్లాంటిక్ మహా సముద్రం ద్వారా ఉత్తర అమెరికాలోని తూర్పు తీరప్రాంతానికి మొదటిసారి చేరాడు. అందువల్లనే అతని పేరులోని మొదటి పదమైన అమెరిగొను అమెరికా అని పిలువబడింది. ఈ ఖండంలోని చాలామంది నివాసులు యూరోపియన్లు మరియు ఇతర దేశాలనుండి వలస వచ్చినవారు. వారిలో స్పెయిన్‌కు చెందినవారు మెక్సికో బంగారాన్ని వినియోగిస్తే, ఫ్రెంచివారు కెనడాలో ఉన్ని (fur) వ్యాపారాన్ని లాభదాయకంగా చేసుకొన్నారు. ఆంగ్లేయులు కెనడాలోని అట్లాంటిక్ ప్రాంతం, న్యూ ఇంగ్లాండులోని మత్స్యపరిశ్రమ ఏర్పాటుచేయడమేగాక అక్కడి అరణ్యాలను దోచుకున్నారు.

Not to be republished ©KTBS



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




©KTBS Not to be republished

**ఉత్తర అమెరికా (రాజకీయం)**

ఉత్తర అమెరికాలోని విస్తారమైన వనరులు అక్కడి విజ్ఞానం మరియు సాంకేతిక జ్ఞానాభివృద్ధికి పునాదులయ్యాయి. విస్తారమైన స్థానిక మార్కెట్ అంతర్జాతీయ వ్యాపార సంబంధాలు, ఉత్తమ రవాణా మొదలగు వాటినుండి ఉత్తర అమెరికా ప్రపంచంలోని చాలా



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

అభివృద్ధి చెందిన ప్రదేశాలలో ఒకటి. అందువలన ఉత్తర అమెరికాలోని దేశాలు చాలా శ్రీమంత మరియు ఆర్థికంగా ప్రాబల్యం పొందిన ఖండాలలో ఒకటిగా పిలువబడింది. ఈ ఖండాన్ని మాదరిగా పెట్టుకొని ఇతర ఖండాలతో పోల్చి అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

### 1 భూమి, ఉనికి మరియు వైశాల్యం

ఉత్తర అమెరికా సంపూర్ణంగా భూమధ్య రేఖకు ఉత్తరంలో నెలకొనింది. అది అక్షాంశపరంగా $7^0$ ఉత్తర అక్షాంశం నుండి $84^0$ ఉత్తర అక్షాంశంవరకు వ్యాపించింది. కర్ణాటక రేఖ ($23\frac{1}{2}^0$ ఉ.అ) ఈ ఖండం దక్షిణంలో కూడా ఉత్తర మేటి రేఖలు ($66\frac{1}{2}^0$ ఉ.అర్కిటిక్ రేఖ) ఉత్తర భాగంలో కూడా సాగిపోయాయి. ఉత్తర అమెరికా తుర్పున అట్లాంటిక్ మహాసముద్రం నుండి పశ్చిమంలో పసిఫిక్ మహా సముద్రంనుండి మరియు ఉత్తరంలో ఆర్కిటిక్ (ఉత్తర శీతల) మహాసముద్రం నుండి ఆవరించింది. బేరింగ్ జలసంధి దీనిని ఆసియా ఖండం నుండి వేరుచేసింది. పనామా భూశిఖరం వలన ఇది దక్షిణ అమెరికాతో భూసంపర్కం పొందినది. అసంఖ్యాకమైన చిన్న చిన్న జలభాగాలను ఇక్కడ చూడవచ్చు. ఉదా: మెక్సికో ఖాతం, హడ్సన్ ఖాతం, అలాస్కా ఖాతం, క్యాలిఫోర్నియా ఖాతం మొదలగునది. వెస్ట్ ఇండీస్, క్యూబా దీపాలను కెరబియన్ సముద్రంలో చూడవచ్చు. కెనడా తూర్పు తీరప్రాంతంలో న్యూ ఫౌండ్‌ల్యాండ్ ప్రదేశం ఉంది. ఆర్కిటిక్ మహా సముద్రంలో అసంఖ్యాకమైన దీవులున్నాయి. వాటిలో గ్రీన్‌ల్యాండ్ చాలా పెద్దది. ఉత్తర అమెరికాకు దక్షిణంలోగల అంచు భూభాగాన్ని మధ్య అమెరికా అని పిలువబడింది.

ఉత్తర అమెరికా భూవైశాల్యంలో (16.46%) ఆసియా మరియు ఆఫ్రికాల తరువాత మూడవ అతి పెద్ద భూఖండం. ఇది భారతదేశం కంటే సుమారు ఏడు రెట్లు (24.24 దశలక్షల చ.కి.మీ) పెద్దది. ఉత్తర అమెరికాలో 24 దేశాలున్నాయి. కెనడా, అమెరికా, సంయుక్త రాష్ట్రాలు మరియు మెక్సికో ఈ మూడు దేశాలు పరిమాణంలో పెద్దవి. ఉత్తర అమెరికా భౌతిక నిర్వచనంలో కెరిబియన్ దీవులు కూడా చేర్చబడినవి.

***మీకివి తెలుసా?***

*దేశాలు వాటి ప్రాముఖ్యత*

*కెనడా - ట్రాన్స్ కెనడియన్ రైల్వే*

*యు.ఎస్.ఎ - గ్ర్యాండ్ కెన్యాన్, హోమ్స్ సరోవరాలు బార్ రింగర్, క్రేటర్, వాల్కనాస్*

*వెస్ట్ ఇండీస్ దీవులు -చక్కెర, క్రికెట్*

### 2 నైసర్గిక విభాగాలు

ఉత్తర అమెరికా ఖండాన్ని నాలుగు నైసర్గిక విభాగాలుగా విభజించడమైంది. అవి


1. పశ్చిమ పర్వతాలు (రాకి పర్వతాలు.)
2. కేంద్రీయ ప్రధాన మైదానాలు
3. అపలేషియన్ ఉన్నత ప్రదేశాలు
3. తీర (కోస్తా) ప్రాంతం

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




ఉత్తర అమెరికా (నైసర్గిక)

Not to be republished
©KTBS

### 1 పశ్చిమ పర్వత సరళులు

ఇవి భారతదేశ హిమాలయ పర్వతాల లాగా ముడుత పర్వత శ్రేణులు. పశ్చిమంలోని ఈ పర్వత సరళులు ఉత్తరంలోని అలాస్కానుండి దక్షిణంలో పనామా వరకు వ్యాపించాయి. అవి నిరంతమైన పీఠభూములతో కూడి ఉన్నాయి. ఉదా: కొలరాడో, మెక్సికన్, యూకటన్ పీఠభూములు మరియు నిరంతరమైన సమానాంతర ముడుత పర్వతాల సరళిని నిర్మించాయి.




Downloaded from https:// www.studiestoday.com


Downloaded from https:// www.studiestoday.com



రాకి పర్వత సరళి



అలాస్కా పర్వత సరళి



మెకిన్లె పర్వతాలు

© SCERT TS Not to be republished

పశ్చిమ పర్వత సరళులలో రాకి పర్వతాలు చాలా ముఖ్యమైన సరళులు. ఈ సరళుల ఎత్తు అలాస్కా (బ్రూక్స్) వైపుకు తక్కువగా ఉన్నచో మెక్సికో వైపు కావలసినంత పెరుగుతూ వెళ్ళాయి. ఈ ప్రదేశంలో మౌంట్ మెకిన్లె (6194 మీ.) చాలా ఎత్తైన శిఖరాలుండగా, మృత్యులోయ (సముద్ర మట్టం నుండి 86 మీ. అంత తగ్గు) చాలా తగ్గు ప్రదేశం. కాలిఫోర్నియాలోగల వైట్నే పర్వతం మరియు శ్వేత పర్వతాలు తమ్మదే అయిన పెచ్చు తగ్గుల లక్షణాలు, ప్రకృతి సౌందర్యానికి ప్రసిద్ధి చెందాయి. ఈ పీఠభూముల మధ్య అంతర్ పర్వత పీఠభూములు చూడవచ్చు. కొలంబియా, కొలరాడొ, మెక్సికన్ పీఠభూములు వాటిలో ముఖ్యమైనవి. కొలరాడొ నది కూడా కొలరాడొ పీఠభూమిని తన అపారమైన సారవంతం ద్వారా 'మహా కందరం' (గ్ర్యాండ్ కెన్యాన్) నిర్మాణానికి కారణమయ్యాయి.

***ఓల్డ్ ఫెయిథ్‌ఫుల్ గైసర్*** - *ప్రపంచంలోనే పేరుగాంచిన గైసర్ (వేడి నీటి బుగ్గ) ఇవి అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని యెల్లోస్టోన్ జాతీయ ఉద్యానవనంలో ఉంది.*



ఓల్డ్ ఫెయిథ్‌ఫుల్ గైసర్



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## 2 కేంద్రీయ ప్రధాన మైదానాలు

కేంద్రీయ మైదానాలను ప్రైరీస్ ప్రధాన మైదానాలని కూడా అంటారు. అవి తూర్పున అపలేషియన్‌లు, పశ్చిమాన పర్వత సరళుల మధ్య ఉన్నాయి. ఈ మైదానాలు ఎక్కువ విస్తారంగా ఉండి (ఉత్తర అమెరికాలోని మొత్తం భూభాగంలో 3/5 భాగం) సమతలమైన లక్షణాలతో ఏటవాలు లక్షణాలవరకు గల భూభాగంతో కూడి ఉన్నాయి. ఈ మైదానాలు మిసిస్సిపి మరి యు మిస్సోరి నదులు, వాటి ఉపనదులతో నిర్మాణ మయ్యాయి. ఇది ప్రపంచంలోని చాలా సారవంతమైన మైదానాలలో ఒకటిగా ఉండి, ఉత్తమ వ్యవసాయ ప్రదేశం. ఈ ప్రదేశంలోని ఉత్తర భాగం హిమ పాయలతో (హిమనది) భూనగ్నీకరణకు లోనైన కారణంగా అధిక సంఖ్యలో నీటి ప్రవాహ తగ్గులు నిర్మాణ మైనాయి ఈ తగ్గులు సరోవరాలతో కూడి ఉన్నాయి.

*ధూళి పాత్ర (dust Bowl) - అవైజ్ఞానిక సాగుబడి వలన 1930 దశాబ్దంలో ఏర్పడిన ధూళితో కూడిన స్థానిక కాలినగాలి(పొగ)తో ఏర్పడింది. అమెరికా, కెనడాలో ప్రైరీస్‌లో గల వ్యవసాయానికి ప్రమాదాలను కల్గిస్తుంది.*

©KTBS Not to be republished

## 3 తూర్పు ఉన్నత ప్రదేశాలు (అపలేషియన్‌లు)

తూర్పు ఉన్నత ప్రదేశాలను అపలేషన్‌లు అని కూడా అంటారు. ఇవి భూ ఖండంలోని తూర్పు అంచుపొడవునా న్యూ ఫౌండ్ ల్యాండ్ ప్రదేశం నుండి అలహాబాద్ వరకు విస్తరించాయి. అపలేషియన్‌లు ప్రాచీన ముడుత పర్వతాలయివుండి, భూనగ్ని కరణంతో అవి ప్రస్తుత ఎత్తును పొందాయి.



అపలేషన్ (ముడత) పర్వతాలు

అపలేషియన్ సరళుల తూర్పు భాగాలు పాద భాగపు పీఠభూమి మరియు అట్లాంటిక్ తీరప్రాంతాలలో ఉన్నాయి. సెయింట్ లారెన్స్ లోయ లాబ్రడార్ పీఠభూమి అపలేషియన్ శ్రేణుల నుండి వేరు చేస్తున్నది. అవి నేలబొగ్గు, సీసం, జింకు, ఖనిజం, రాగి, జలశక్తి మరియు అడవి వృక్షాలులాంటి వనరులతో ఉన్నత స్థానం పొందాయి. ఈ ప్రదేశం ఆశ్చర్యకరంగా అధిక జనాభా కల్గియుంది. అది ఉత్తర అమెరికా ఆర్థిక ప్రాముఖ్యానికి గమనార్హమైంది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




©KTBS Not to be republished

మిసిసిప్పి మరియు మిస్సోరిలు ఉత్తర అమెరికలోని చాలా పెద్దనదులు. అవి మొత్తానికి 2/3 భూభాగం ద్వారా ప్రవహిస్తాయి. మిసిసిప్పి చాలాపెద్ద నదియైయుండి, మెక్సికో ఖాతంలోనికి ప్రవహిస్తుంది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



మిసిసిప్పి నది

కొలరాడొ నది కూడా కొలరాడొ పీఠభూమి ద్వారా ప్రవహిస్తూ, ప్రధానలోయను నిర్మాణం చేసింది. అది ప్రకృతి సౌందర్యం మరియు పర్యాటక కేంద్రమైంది. ప్రధాన లోయను ప్రపంచ నైసర్గిక అద్భుతం అని అంటారు.

©KTBS Not to be republished



మిస్సౌరి నది

| **మీకిది తెలుసా?**<br>*ప్రధానలోయ - (అరిజోన, యు.ఎస్.ఎ)*<br>*లోతు - సుమారు 1800 మీ,*<br>*వెడల్పు - 3 నుండి 29 కి.మీ* | <br>గ్రాండ్ కెన్యాన్ |
|---|---|



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

సెయింట్ లారెన్స్ అమెరికా సంయుక్త రాష్ట్రాలు మరియు కెనడాల చాలా ముఖ్యమైన నది. ఇది మహా సరోవరాల ద్వారా ప్రవహిస్తుంది. ఒక ఏడాది అవధిలో ఇది మూడు నెలల కాలం మంచు రూపంలో ఉంటుంది.

### సరోవరాలు

ఉత్తర అమెరికా అపారంగా త్రాగునీరు మరియు ఉప్పునీటి సరోవరాలు కల్గియుంది. అవి కెనడియన్ భూప్రదేశంలో దక్షిణ సరిహద్దు ప్రాంతంలో నెలకొన్నాయి. హ్యూరన్, ఓంటారియో, మిచిగన్, ఐరి మరియు సుపీరియర్‌లు ప్రముఖ సరోవరాలు,




సుపీరియర్ సరోవరం

వాటిని ఒకటిగా 'హోమ్స్' అని అంటారు. సుపీరియర్ సరోవరం మహా సరోవరాలలో పెద్దది. ప్రపంచంలోనే చాలా పెద్ద త్రాగునీటి సరోవరం. చికాగో మరియు డెట్రాయిట్ నగరాలు మిచిగన్ సరోవరం ఒడ్డుమీద నెలకొన్నాయి. విన్నింగ్ అనునది కెనడాలోని చాలా ముఖ్యమైన సరోవరం. ఈ సరోవరాలన్ని ప్రముఖ జల మార్గాలను సమకూర్చుతున్నాయి.

### 3 శీతోష్ణస్థితి - సహజ వృక్షజాలము

**శీతోష్ణస్థితి:** ఉత్తర అమెరికా చాలా విస్తారమైన విభిన్న భౌగోళిక లక్షణాలు మొదలగు వాటి నుండి భిన్నమైన శీతోష్ణస్థితి కల్గియుంది. అలాస్కా మరియు గ్రీన్‌ల్యాండ్ గట్టిపడు శీతోష్ణస్థితి పరిస్థితులను (టండ్రా మాదరి) కల్గియుండగా, అమెరికా సంయుక్త రాష్ట్రాల నైఋతిలోగల ఎడారులు కాలే ఉష్ణాన్ని కల్గియుంటాయి. ఫ్లోరిడా ఆగ్నేయభాగం, కెరిబియన్ మరియు కేంద్రీయ అమెరికాలు ఉష్ణవలయ పరిస్థితిని కల్గియున్నాయి. ఉత్తర అమెరికాలోని తూర్పున గల అర్ధభాగం అధిక ప్రమాణంలో ఆర్ద్రత కల్గియుంది. ఈ ఖండంలో కేంద్ర మరియు దక్షిణ ప్రదేశాలు హరికేన్స్ మరియు టర్నేడో లాంటి తీవ్రమైన జోరుగాలియుత ప్రదేశాలు.



హరికేన్స్



టర్నేడో

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



©KTBS Not to be republished

**ఉత్తర అమెరికా - సహజ వృక్ష జాలము**



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com


11.13 సూదీమొన అరణ్యాలు

**సహజ వృక్షజాలము:** సహజ వృక్షజాలము మరియు జంతుజాలాల జీవనం పెరిగి అక్కడి శీతోష్ణస్థితితోష్ణ మట్టి మరియు భూ స్వరూప లక్షణాలను అవలంభించింది. ఉత్తర అమెరికా కల్గియున్న శీతోష్ణస్థితి, భూ స్వరూపంలో, వైవిధ్యతలో, అది అధిక ప్రమాణంలో వైవిధ్యమయ తాత్కాలిక పొడి వృక్షజాలం కల్గియుండి, ఈ వృక్షజాలం పట్టీలు ముఖ్యంగా శీతోష్ణస్థితి ప్రదేశాలను అనుసరిస్తాయి. అవి ఏవనగా టంద్రా మాదరి వృక్షజాలం ఉత్తర మేరు వలయం (ఆర్కిటిక్ వలయం)లో ఉంటాయి. అందుతో కూడా ముఖ్యంగా కెనడా, అలాస్కా మరియు గ్రీన్‌ల్యాండ్‌లలో ఉంటాయి. చలికాలం దీర్ఘ, మంచుగట్టు అలాగే వేసవి కూడా చాలా తక్కువ అవధి లక్షణంతో కూడియుంది. ఇక్కడ కనబడు వృక్షజాలాలు అనగా పాచి, అవాసెలు మాత్రమే. వేసవి ఋతువులో కొన్ని సుగంధ ద్రవ్యాలకు సంబంధించిన పూలుపూసే వృక్షాలు పెరుగుతాయి. ఇలాంటి కష్ట మరియు క్లిష్ట పరిస్థితులలో జీవించగల హిమ జింకలు, కారిబొ మరియు శాఖాహారులైన మంచు ఎలుగు బంటిలు కనబడతాయి.

టంద్రా వలయం దక్షిణంలో చల్లటి సమశీతోష్ణస్థితి రకం శీతోష్ణస్థితి ప్రదేశం ఉండటం వలన శీతల శీతోష్ణస్థితిలో నక్కలు కనబడుతాయి. ఇవి వాస్తవంగా సూదిమొన అరణ్య వలయం (పట్టీ) అయివుంది అది 'టైగా' అని పిలువబడింది. సూదీమొన అరణ్యాలు సదా హరితవర్ణంతో కూడిన వృక్షాలైన పైన్, ఫర్, స్ప్రూప్, లార్చ్ మొదలగునవి ఇక్కడ ఉంటాయి. ఉన్నిలాంటి కేశాలు కల్గిన ప్రాణులను ఈ ప్రదేశంలో చూడవచ్చు. ఉదా : లైనాక్స్, సాబల్, సిల్వర్ ఫాక్స్ మొదలగునవి.

©KTBS Not to be republished


బీవర్


నల్లటి ఎలుగుబంటి



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



ఎలుగుబంటి



సిల్వర్ ఫాక్స్



సైప్రెన్

ఉష్ణం మరియు పార్శ్వ ఎడారి



చెస్ట్‌నట్

ఆకులు రాల్చు రకం అరణ్యాలను సెయింట్ లారెన్స్ మరియు మహా సరోవరాల తూర్పు భాగంలో చూడవచ్చు. ఈ ప్రాంతంలోని ఉత్తర భాగం శీతలాన్ని మరియు దక్షిణ భాగం వెచ్చటి గుణంతో కూడియుంది. చలికాలం శీతలంగా ఉన్నచో, వేసవి కాలం వెచ్చటి మరియు సాధారణంగా వర్షం కురుస్తుంటుంది. ఇక్కడ కనబడు వృక్షాలు నిర్దిష్ట పరచిన అవధిలో తమ ఆకులను రాల్చుతాయి. ఉదా: సైప్రెన్, ఓక్, ఆక్ మరియు చెస్ట్‌నట్‌లు, బీవర్, నల్లటి ఎలుగుబంటి, మంచుఎలుక, పోర్కుపైన్‌లు ఇక్కడ కనబడు వన్యజీవులు.

చల్లటి సమశీతోష్ణ వలయ వృక్షజాలం మరియు శీతోష్ణస్థితిని అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రదేశాలలో చూడవచ్చు. రాకీ పర్వతాలు, మిసిసిప్పి, మిస్సోరి, మహానది ముఖజ (నదీముఖ) భూముల మధ్య విశాలమైన పచ్చిక బయళ్ళ ప్రదేశం ఉండి. దీనిని ప్రైరీస్ అని కూడా అంటారు. ఇది వాస్తవంగా విశాలమైన వృక్షరహిత మైదానం. ఈ మైదాన ప్రదేశం గోధుమ వ్యవసాయం మరియు పాడి పరిశ్రమకు ప్రసిద్ధి కెక్కింది. దీనిని ప్రపంచ గోధుమ కణజం లేదా 'రొట్టెల బుట్టి' అని పిలుస్తారు.

© TBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



ప్రైరీస్ పచ్చిక బయళ్ళు

సూదిమొన మరియు ఆకురాల్చు అడవుల వృక్షాలు సమశీతోష్ణ మిశ్రమ అరణ్యాలలో కనబడుతాయి. కెనడా మరియు ఉత్తర కాలిఫోర్నియాలు అలాంటి అరణ్యాలు కల్గియున్నాయి. ఈ అరణ్య ప్రదేశంలో బర్చ్, బీచ్, మ్యాపల్, ఓక్ మొదలగునవి కనబడు ప్రముఖ వృక్షాలు.



మహా ఎర్రటి వృక్షం



మ్యాపల్

**కెనడా** : *సరోవరాలతో కూడిన దేశం. తక్కువ జనాభా మరియు అపారమైన టైగా మాదరి అడవులతో కూడియుండి ప్రపంచంలోని అత్యధిక వృక్షాల ఎగుమతి ఇక్కడినుండి అవుతుంది.*

మెక్సికోలోని దక్షిణ ప్రదేశం మరియు వెస్ట్ఇండీస్ ప్రదేశం ఉష్ణవలయపు అరణ్యాలకు ప్రసిద్ధి చెందింది. ఇక్కడ గట్టి వృక్షాలైన మహాగని, లాగ్‌వుడ్‌లను కల్గియున్న మిశ్రమ అరణ్యాలు



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

చూడవచ్చు.

క్యాలిఫోర్నియాలోని పశ్చిమ తీరప్రాంతం మెడిటరేనియన్ రకపు శీతోష్ణస్థితి పరిస్థితి కల్గియుంది. ధీర్ఘమైన వేసవి కాలానికి పొందుకొనునటువంటి రకపు కరువుకు ఆలీవ్స్, ఓక్, కార్క్ మొదలైన వృక్షజాలాన్ని ఇక్కడ చూడవచ్చు. ఈ ప్రదేశం పులుపు పండ్లకు (నారింజ) కూడా ప్రసిద్ధి చెందింది. దక్షిణ క్యాలిఫోర్నియా, మెక్సికొ మరియు అరిజోనలలో ఈ ఖండపు పశ్చిమ భాగంలో ఎడారిలాంటి (శుష్క) పరిస్థితిని చూడవచ్చు. వివిధ రకాల నాగజెముడు, ముళ్ళ పొదలు ఇక్కడ సర్వసాధారణం. జోశోవ ఇక్కడి నాగజెముడుకు ఉత్తమ ఉదాహరణ. ఇక్కడి ఎడారి రాత్రులను 'ఎడారి చలికాలం' అని అంటారు.



ఎడారి వృక్షజాలం - వివిధ రకాల నాగజెముళ్ళు

© KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## 4 వ్యవసాయం


వ్యవసాయం ఉత్తర అమెరికాలోని ఒక ప్రముఖ వృత్తి. ఈ ఖండంలో కేంద్రీయ తగ్గు ప్రదేశాలయిన అందులోనూ విశేషంగా కెనడా అమెరికా సంయుక్త రాష్ట్రాలు అత్యధిక వ్యవసాయ ఉత్పన్న దేశాలు. ఉత్తర అమెరికాలోని మొత్తం భూభాగంలో 10 శాతం ప్రదేశం మాత్రమే వ్యవసాయానికి అనుకూలమైనది. అయితే ఆ వ్యవసాయ క్షేత్రాలనుండి వస్తున్న ఉత్పత్తులు చాలా ఎక్కువ. ఎందుకనగా వ్యవసాయ క్షేత్రాలు, సారవంతమైన మట్టి, సరిపడా నీటిపారుదల, యాంత్రిక వ్యవసాయం మరియు ఇతర సౌకర్యాలతోపాటు మానవుని పూర్తి శ్రమ ఉండటం వలన ఉత్తర అమెరికాను ప్రపంచంలోని అతి పెద్ద వ్యవసాయ దేశంగా మార్పు చేయబడింది.

విశిష్ట పంటల ఉత్పాదనలో ప్రత్యేకతను కల్గియున్న ప్రాంతాలను పంటల పట్టిక అని పిలువబడింది. ఉదా: కార్న్ పట్టిక, గోధుమ పట్టిక, పొగాకు పట్టిక మొదలగునవి.

ఉత్తర అమెరికా అందులోను విశేషంగా కెనడా మరియు అమెరికా సంయుక్త రాష్ట్రాలు గోధుమను ఒక ప్రముఖ ఆహార ధాన్యంగా పండిస్తున్నాయి. ప్రైరి ప్రదేశం గోధుమ వ్యవసాయానికి అనుకూలమైన మట్టిని ఒదిగించింది. ఇక్కడ జనాభా తక్కువగా ఉండి, అపారమైన ప్రమాణంలో ఉత్పాదన ఉండటం వలన దానిని ఎగుమతి చేయబడుతోంది. మొక్కజొన్న **'కార్న్'** గా ప్రఖ్యాతి చెందింది. ఇది సంయుక్త రాష్ట్రాలు, మెక్సికోలలో విశాల ప్రదేశాలలో పండించబడుతోంది. ఎక్కువ ప్రమాణంలో మొక్క జొన్నలను పశువులు మరియు పందుల మేతగా (Feeds) ఉపయోగించబడుతోంది. వీటిని మెక్సికోలో మాంసం కొరకు సాకుతారు. ఇదొక ఆహార ధాన్యం. అయితే ప్రస్తుతం మొక్క జొన్న ఇంధన పంటగా పండించబడుతోంది.



గోధుమ



మొక్కజొన్న




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఇక్కడ బార్లి, ఓట్స్ మరియు బంగాళ దుంపలు ఇతర ప్రధాన పంటలు. బార్లిని బీర్(పానీయం) తయారు చేయడానికి ఉపయోగిస్తారు. ఓట్స్‌ను ప్రాణుల మేతగా ఉపయోగించబడుతుంది. ఈ ఖండంలో బంగాళ దుంపలను కూడా పండిస్తున్నారు. ఇది ఆహార పంటగా ప్రాముఖ్యం పొందింది.

ఈ ఖండంలో ప్రత్తి మరియు పొగాకు వాణిజ్య పంటలుగా దక్షిణ ప్రదేశాలలో పండించబడుతున్నాయి. మిసిసిప్పి నది యొక్క లోయ పొడవునా ప్రత్తి ప్రదేశం కనబడుతుంది. అమెరికా పొగాకు పండిస్తున్న ప్రపంచ ప్రముఖ దేశాలలో చైనా తరువాత అమెరికా సంయుక్త రాష్ట్రాలు రెండవ స్థానంలో ఉంది.

చెరకు ఇక్కడ పండిస్తున్న మరొక ప్రముఖ పంట. క్యూబా ప్రపంచంలో చక్కెర ఉత్పాదనలో మూడవ అతి పెద్ద దేశమైనందువలన ఇది ప్రపంచ చక్కెర పాత్ర అని పిలువబడింది.



ఆపిల్ చెట్టు



ద్రాక్ష

కాఫి మరియు కోకో ఉష్ణవలయంలోని తోటల పెంపకం పంట, దీనిని కేంద్రీయ అమెరికా ప్రదేశాలు, వెస్ట్ ఇండీస్‌లలో పండిస్తారు. కాలిఫోర్నియా, ఫ్లోరిడా, న్యూజెర్సి మరియు నగర కేంద్రాల చుట్టు ప్రక్కల ప్రదేశాలలో ద్రాక్ష, వారింజ, నిమ్మ, ఆపిల్, జామ, పీచ్ మొదలగు పండ్లను పండిస్తారు. క్యాలిఫోర్నియా ఉత్తర అమెరికాలోని 90% ద్రాక్షను ఉపయోగించి ద్రాక్షరసం ఉత్పాదిస్తుంది. అందువలన క్యాలిఫోర్నియా "ద్రాక్షరస రాష్ట్రం" అని పిలువబడింది.

ఉత్తర అమెరికా ఖండం యొక్క ఈశాన్య ప్రదేశంలోని అట్లాంటిక్ మహా సముద్ర తీరంలో గ్ర్యాండ్ బ్యాంకులు, న్యూఇంగ్లాండులోని జార్జస్ బ్యాంకులు మరియు న్యూఫౌండ్ ల్యాండ్ తీరప్రాంతాల లోతులేని ఖండావరణ ప్రదేశాలు ప్రసిద్ధి చెందిన మత్స్యపరిశ్రమ ప్రదేశాలయ్యాయి.

Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

## 5 ప్రముఖ ఖనిజాలు మరియు పరిశ్రమలు


ఉత్తర అమెరికా సమృద్ధమైన వనరులతో కూడి ఉంది. దాని సహజ వనరులు అనగా మట్టి, విస్తారమైన పచ్చిక బయళ్ళు, ఖనిజాలు, శక్తి వనరులు మరియు అరణ్య సంపదలు.

ఈ ఉత్తర అమెరికా భూఖండం వివిధ రకాల విలువైన ఖనిజాల అధిక నిక్షేపాలు కల్గియుంది. ఇక్కడి బంగారు నిక్షేపాలు ప్రజలను ఈ ఖండానికి చాలా వెనుకటి కాలంలోనే ఆకర్షించింది. అంతేగాక ఇనుప ఖనిజం, రాగి, నికెల్, వెండి మరియు జింకు ఇతర ప్రముఖ ఖనిజ నిక్షేపాలు. ఈ ఖండం సరిపడా ప్రమాణంలో నేలబొగ్గు, ముడిచమురు మరియు సహజ వాయువులు కల్గియుంది.

ఉత్తర అమెరికాలో బంగారు గని మొట్టమొదటి ఖనిజ గని, కాలిఫోర్నియా మరియు యూకాన్ లోయలు బంగారు గనుల ముఖ్య ప్రదేశాలు. సుపీరియర్ సరోవరం మరియు దాని చుట్టూ ఆవరించిన ప్రదేశాలు అధిక ప్రమాణంలో ఇనుప ఖనిజ నిక్షేపాలకు ప్రసిద్ధి చెందాయి. చాలా ఉన్నత శ్రేణి. ఇనుప ఖనిజాన్ని కెనడియన్ భూప్రదేశాలు మరియు దాని చుట్టూగల ప్రదేశాలలో చూడవచ్చు. మెక్సికో దేశం ప్రపంచంలోనే ప్రముఖ వెండి ఉత్తత్తి చేయు దేశం. అమెరికా సంయుక్త రాష్ట్రాలు ప్రపంచంలో అత్యధిక రాగిని ఉత్పత్తిచేయు దేశం. కెనడాలో కూడా గనులు ఉన్నాయి.



బంగారం



ఇనుము



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




ఉక్కు




నేలబొగ్గు



రాగి



నికల్



వెండి



జింకు

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఉత్తర అమెరికాలోని అపలేషియన్ ప్రదేశంలో ఉన్నత శ్రేణి అధిక నేలబొగ్గు నిక్షేపాలు కల్గియుంది. ఇక్కడి పెన్సిల్వేనియా ఒకటే ప్రపంచంలోని మొత్తం ఉత్పాదనలో 20 శాతం నేలబొగ్గును ఉత్పత్తి చేస్తోంది. అమెరికా సంయుక్త రాష్ట్రాలు ప్రపంచంలో అత్యధిక నేలబొగ్గును ఎగుమతి చేస్తున్న దేశం. పసిఫిక్ మహా సముద్ర అంచులోగల ప్రదేశాలు అధిక సహజ వాయు నిక్షేపాలు కల్గియుంది. అమెరికా సంయుక్త రాష్ట్రాలు కూడా ప్రసిద్ధి చెందాయి. ఇది పెట్రోలియం ఉత్పత్తి చేయు దేశమేగాక ప్రపంచంలో అధిక అణుశక్తిని ఉత్పత్తి చేయు దేశం.

ఉత్తర అమెరికా దేశాలలో అమెరికా సంయుక్త రాష్ట్రాలు, కెనడా దేశాలు బహు పారిశ్రామికీకరణం చెందాయి. ఇక్కడ లభ్యమయ్యే ఇనుప ఖనిజం, నేలబొగ్గు, రాగి, బాక్సైట్ లాంటి ముడి పదార్థాలు భారీ పరిశ్రమలకు సహాయపడుతున్నాయి. శక్తి రవాణా మరియు ఆధునిక సాంకేతికతకు సహాయపడుతున్నాయి. శక్తి, రవాణా మరియు ఆధునిక సాంకేతికతల లభ్యం దీని విస్తృత పారిస్రామికీకరణానికి కారణమైంది.

ఐరి, సుపీరియర్ మరియు మిచిగన్ సరోవరాల ప్రదేశాలలో ఇనుము, ఉక్కు పరిశ్రమలు ఉత్తమంగా అభివృద్ధి చెంది యుండటం చూడవచ్చు 'దీనికి ఇక్కడి ముడిపదార్థాలు. జల రవాణాలు అద్భుతమైన సహాయం చేశాయి. ఇక్కడి పిట్స్‌బర్గ్ నగరం ఉక్కు నగరం' అని పిలువబడింది. ఇనుము మరియు ఉక్కు పరిశ్రమలు మూల పరిశ్రమలు అయినందువలన ఇవి ఇతర పరిశ్రమలైన ఆటోమొబైల్, పడవల నిర్మాణం, లోకోమోటివ్‌లు, భారీ ఇంజనీరింగ్, విమాన నిర్మాణం మొదలగు పరిశ్రమల అభివృద్ధికి సహాయపడుతున్నాయి.



పిట్స్ బర్గ్ - ఉక్కు నగరం



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

చెట్ల గుజ్జు కాగితం మరియు న్యూస్ ప్రింట్‌లను అమెరికా సంయుక్త రాష్ట్రాలు, కెనడా దేశాలు ఉత్పత్తి చేస్తాయి. మృధువైన చెట్లను కాగిత గుజ్జు, కార్డుబోర్డు మరియు న్యూస్ ప్రింట్‌లు తయారు చేయడంలో ఉపయోగించబడుతుంది. గుజ్జును కృత్రిమదారాలు తయారు చేయడంలో ఉపయోగిస్తారు. కాగితం, గుజ్జు మరియు న్యూస్ ప్రింట్‌ల ఎగుమతులలో కెనడా చాలా ముఖ్యమైన దేశం. చెట్లు నరకడం ఉత్తర అమెరికాలో ఉత్తమ నిర్వహణా వృత్తి. కెనడాలో చెట్లు నరుకు వృత్తిని అవలంబించిన ప్రజలను **'లంబర్ జాక్స్'** అని అంటారు. రసాయన పరిశ్రమలు కృత్రిమ రబ్బర్, ప్లాస్టిక్, ఎరువులు మరియు ఔషదాలులాంటి విభిన్న వస్తువులను ఉత్పత్తి చేస్తుంది. ప్రస్తుతం ప్లాస్టిక్‌కు బదులుగా చెట్లను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని అన్ని ప్రదేశాలలో ప్లాస్టిక్ తయారు చేయబడుతుంది. చికాగో నగరం ప్లాస్టిక్ పరిశ్రమకు ప్రసిద్ధి చెందింది.

ఇక్కడ మాంసాన్ని డబ్బాలలో నింపడం ప్రముఖ పరిశ్రమలలో ఒకటి. అసంఖ్యాక కేంద్రాలలో ముఖ్యంగా చికాగో, కాన్సాస్ నగరం, సెయింట్ లూయిస్‌లలో విస్తృతంగా వ్యాపించింది. విద్యుత్తు మరియు విద్యున్మాన వస్తువులు కూడా అధిక ప్రమాణంలో ఉత్పత్తి అవుతున్నాయి. చాలా పరిశ్రమల ఉత్పత్తులు యంత్రాలు అమెరికా సంయుక్త రాష్ట్రాలు మరియు కెనడా దేశాలనుండి ఎగుమతి అవుతాయి.




చికాగో పారిశ్రామిక నగరం

© KTBS Not to be republished




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

**6 జనాభా**

చాలా మంది ఉత్తర అమెరికన్లు యూరప్‌లోని అమెరికన్ ఇండియన్‌లు మరియు ఆఫ్రికన్లు వారిలో చాలా మంది స్పానిష్, ఇంగ్లీష్, ఫ్రెంచ్ లేదా అమెరికన్ ఇండియన్ భాషలు మాట్లాడుతారు.




**ఉత్తర అమెరికా - జనసాంద్రత**



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

ఉత్తర అమెరికాలోని తూర్పు ప్రదేశాలలో చాలా ఎక్కువ జనసాంద్రత చూడవచ్చు. ఇక్కడ ఎక్కువగా నగరీకరణం ఉంది. ఉదా: న్యూయార్క్, వాషింగ్టన్, చికాగో మొదలగునవి. అయితే ఖండంలోని చాలా మటుకు ఉత్తరభాగం సాధారణంగా ఎక్కువ హిమావృతంతో కూడి యుండుట వలన ఖాళీ లక్షణంతో కూడియుంది.

అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని నగర కేంద్రాలు మరియు పారిశ్రామిక ప్రదేశాలు అధిక జన సాంద్రతగల ప్రదేశాలు. ఉత్తర అమెరికాలో 98 శాతం జనాభా నగర రాలలో ఉంది.

**కొత్త పదాలు :**

ప్రైరీస్, అమెరిగో, కెరిబియన్, పర్వత సరళులు, అపలేషియన్, కెనడియన్, ముడుత పర్వతాలు, భూప్రదేశం, ప్రధాన లోయ, హార్న్స్, హరికేన్స్, టర్నోడో, టండ్రా, హిమజింక, కారిబో, టైగా, పంటల పట్టిక, కార్న్, జాట్స్, డస్ట్‌బౌల్, కోకింగ్, లోకోమోటివ్‌లు, లంబర్ జాక్స్.

## అభ్యాసాలు

**I కింది ప్రశ్నలకు రెండు లేదా మూడు వాక్యాలలో సమాధానాలివ్వండి.**

1 ఉత్తర అమెరికా ఖండాన్ని 'ప్రైరీస్‌ల ప్రదేశం' అని ఎందుకు పిలుస్తారు?

2 ఉత్తర అమెరికా ఖండం ఉనికి, వైశాల్యం తెల్పండి.

3 ఉత్తర అమెరికా ఖండంలోని ప్రముఖ దేశాలను పట్టీ చేయండి.

4 ఉత్తర అమెరికాలోని గ్ర్యాండ్ కెన్యాన్ ఎలా నిర్మాణమైంది.

5 ఉత్తర అమెరికాలోని ప్రముఖ వృక్షాలు, జంతువులను పేర్కొనండి.

6 ఉత్తర అమెరికాలోని ప్రముఖ నదులను పట్టీ చేయండి.

7 ఉత్తర అమెరికాలో 'లంబర్ జాక్స్' అని ఎవరిని పిలుస్తారు?

8 ఉత్తర అమెరికాలో కనబడు ప్రముఖ ప్రజలు, వారి భాషలు తెల్పండి.

**కార్యాచరణాలు:**

*1 ఉత్తర అమెరికా ఖండ బాహ్యరేఖా భూపటం గీచి, అందులో అట్లాస్ పుస్తక సహాయంతో ఖండంలోని ముఖ్య పర్వతాలు, నదులు, మహా సరోవరాలు, మైదానాలను గుర్తించండి.*

*2 ఉత్తర అమెరికా ఖండంలో కనబడు ప్రముఖ వృక్షాలు, జంతువులను పట్టీ చేసి, వాటి చిత్రాలను సేకరించండి.*

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

| పాఠం 13 | దక్షిణ అమెరికా - ఆండీస్‌ల ప్రదేశం |
|---|---|

## పాఠం పరిచయం

ఈ పాఠంలో దక్షిణ అమెరికా ఖండం ఉనికి, విస్తీర్ణం, భౌగోళిక అంశాలు, నదులు-సరోవరాలు శీతోష్ణస్థితి, సహజవృక్ష జాలము, వన్యజీవులు, వ్యవసాయం-పశుపోషణ, జనసంఖ్య సంయోజనం. తెగలు, మరియు జనసాంద్రతల గురించి ఈ పాఠంలో పరిచయం చేయడమైనది.

## సామర్థ్యాలు

1. దక్షిణ అమెరికా ఉనికి, వైశాల్యం మరియు భౌగోళిక సన్నివేశాల గురించి తెలుసుకోగలరు.
2. దక్షిణ అమెరికాలోని నదులు మరియు సరోవరాల గురించి అర్థం చేసుకోగలరు.
3. దక్షిణ అమెరికాలోని శీతోష్ణస్థితిలో గల వైవిద్యం, విభిన్న ప్రాణివర్గం మరియు సస్యవర్గాలను తెలుసుకోగలరు.
4. దక్షిణ అమెరికాలో వ్యవసాయం మరియు పశుపోషణలో గల విశిష్టతను తెలుసుకోగలరు.
5. దక్షిణ అమెరికాలోని జనాభా, తెగల మిశ్రమం, విస్తరణ జనసాంద్రతలను గురించి తెలుసుకోగలరు.

©KTBS Not to be republished

దక్షిణ అమెరికా ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద భూ ఖండం. ఇది ల్యాటిన్ అమెరికా యొక్క ఒక భాగంగా ఉంది. క్రీ.శ 1498లో క్రిస్టోపర్ కొలంబస్ ఈ భూభాగానికి చేరి, దీనిని భారతదేశమని భావించి ఇక్కడ ఉన్న ఎర్రని స్థానికులను రెడ్ ఇండియన్స్ అని పిలిచాడు. తరువాత యూరోపియన్లు (స్పానిష్ మరియు పోర్చుగీస్ వారు) ఈ ఖండానికి వచ్చారు.

దక్షిణ అమెరికా ఆండీస్ పర్వతాలు మరియు అమేజాన్ నదిచే కూడి విశేషమైన భూభాగం. ఈ ఖండం ప్రపంచంలో అత్యధిక కాఫీని ఉత్పత్తి చేస్తున్నది. దీనిని సాధారణంగా 'పక్షికబయళ్ళ ప్రదేశం' అని పిలుస్తారు.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



©KTBS Not to be republished

**దక్షిణ అమెరికా (రాజకీయ పటం)**

## 1. ఉనికి-విస్తరణ మరియు భౌతిక అంశాలు

ఈ ఖండం ముఖ్యంగా దక్షిణార్ధ గోళంలో ఉంది. దీని అతి చిన్న భాగం ఉత్తరార్ధ గోళంలో ఉంది. భూమధ్య రేఖ మరియు మకర రేఖలు ఈ ఖండం గుండా



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

వెళ్ళుతున్నాయి. ఇది పై నుండి కిందివరకు త్రిభుజాకారంలో ఉండి, ఉత్తర భాగంలో వెడల్పుగా మరియు దక్షిణ వైపుకు మొనదేలి ఉంటుంది. ఇది $12^0$ ఉత్తర అక్షాంశాల నుండి $56^0$ దక్షిణ అక్షాంశాల వరకు మరియు $35^0$ పశ్చిమ రేఖాంశాల నుండి $81^0$ ల పశ్చిమ రేఖాంశాల వరకు విస్తరించినది. దక్షిణ అమెరికా ఖండం పశ్చిమార్ధ గోళంలో ఉంది.

దక్షిణ అమెరికా ఖండం ఉత్తరభాగం మినహాయించి మిగిలిన అన్ని దిక్కులలో జలభాగం ఆవరించి ఉంది. ఉత్తర భాగాన ఉన్న పనామా కాలువ ఉత్తర అమెరికాను దక్షిణ అమెరికాను వేరు చేస్తున్నది. ఉత్తర భాగాన కెరేబియన్ సముద్ర సరిహద్దు, తూర్పు మరియు ఈశాన్య భాగంలో అట్లాంటిక్ మహాసముద్రం నుండి పశ్చిమాన పసిఫిక్ మహాసముద్రం మరియు దక్షిణ భాగాన అంటార్కిటిక్ మహాసముద్రం యొక్క మంచు నీటిచే ఆవరించి చబడినది.

దక్షిణ అమెరికా యొక్క మొత్తం భూభాగం 177.1 లక్షల చ.కిమీ. ఇది భారతదేశ భూభాగానికి $3\frac{1}{2}$ రెట్లు పెద్దగా ఉంది. ఈ ఖండంలో మొత్తం పదమూడు దేశాలు ఉన్నాయి. బ్రెజిల్ అతి పెద్దది మరియు ఫ్రెంచ్ గయానా అతి చిన్న దేశం. బొలీవియా, పరాగ్వేలను మినహాయించి దక్షిణ అమెరికాలోని దేశాలన్నింటికి సముద్ర తీరప్రాంతం కలిగి ఉన్నాయి. చిలి దేశం అతి పొడవైన దేశం.

- *పనామా కాలువ (1912) ఉత్తర అమెరికా మరియు దక్షిణ అమెరికాల మధ్యగల అతి ముఖ్యమైన సముద్రమార్గం.*
- *అర్జంటైనా, బ్రెజిల్ దేశాలు ఫుట్‌బాల్ ఆటకు ప్రఖ్యాతిగాంచినవి.*
- *క్రీ.శ 2016 బ్రెజిల్‌లో ఒలింపిక్ సమావేశం జరిగింది.*
- *వెనిజులా దేశం మోడలింగ్ మరియు విన్యాసాలకు పేరుగాంచినది.*
- *సావో పాలో సిటి ఆఫ్ స్కైస్క్రేపర్ (గగనతుది కట్టడాపట్టణం) గా ప్రసిద్ధి చెందింది.*

**2 భౌగోళిక లక్షణాలు**

దక్షిణ అమెరికా విశిష్టమైన భౌగోళిక లక్షణాలను పొందినది. అది హిమావృతమైన శిఖరాలను మరియు దట్టమైన (ఉష్ణవలయం) భూమధ్యరేఖారణ్యాలను కల్గి ఉంది. ఈ భూభాగం అతి సమతలమైన మైదాన ప్రదేశాలనూ, అంతే ప్రమాణంలో ఎడారి భూమిని కల్గిఉన్నది. ఈ ఖండం యొక్క ప్రముఖ ప్రకృతి ప్రదేశాలేవనగా :

1. ఆండీస్ పర్వతాలు.
2. తూర్పు ఉన్నత ప్రదేశాలు.
3. మధ్య తగ్గు ప్రదేశాలు.
4. పశ్చిమ తీర మైదానాలు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




**దక్షిణ అమెరికా (భౌగోళికం)**

©KTBS Not to be republished




Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

### 1. ఆండీస్ పర్వతాలు

పసిఫిక్ మహా సముద్రం తీరంవెంబడి సుమారు 6440 కి.మీ. దూరం పొడవున గల ప్రపంచంలోని అతి పొడవైన పర్వత శ్రేణి ఇది. పసిఫిక్ మహాసముద్ర తీరంలో అగ్ని ప్రదేశాలు ఉండటం వలన ఈ ప్రాంతంలో అనేక భూకంపాలను మరియు జ్వాలాముఖిలను గుర్తించవచ్చు. మౌంట్‌అకాంకుగ(6960మీ )అర్జంటైనా-చిలిసరిహద్దులో వున్నఅతి ఎత్తైనశిఖరం. ఈక్వెడార్‌లో గల మౌంట్ కోటోఫాక్సి (5896 మీ), మౌంట్; చింబరాజో (6272 మీ) మొదలైనవి ఇతర ప్రముఖ శిఖరాలు. ఆండీస్ పర్వత శ్రేణి ప్రదేశంలో తామ్రం (రాగి ) మరియు తగరం (టిన్)లాంటి విలువైన ఖనిజాలను కల్గిఉంది.




ఆండీస్ పర్వతాలు

© KBS Not to be republished

### 2. తూర్పు ఉన్నత ప్రదేశాలు

ఈ ప్రదేశం రెండు భిన్నమైన ఉన్నత ప్రదేశాలను కల్గిఉంది. i) ఉత్తరంలో గయానా ఉన్నత ప్రదేశాలు (భూమైదానం). ii) దక్షిణాన బ్రెజిల్ ఉన్నత ప్రదేశాలు. ఇవి భారత దేశంలో గల దఖ్ఖన్ పీఠభూమి మాదిరిగా పురాతన శిలలచేత నిర్మించబడ్డాయి. ఓరినోకో నది యొక్క ఉపనదియైన చూరన్ నుండి ప్రపంచంలో అతి ఎత్తైన ఏంజెల్ జలపాతం (974మీ) గయానా భూప్రదేశంలో నిర్మాణమైంది.



ఏంజెల్ జలపాతం



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

### 3. మధ్య తగ్గు ప్రదేశాలు

ఆండీస్ పర్వతాలు మరియు తూర్పు ఉన్నత భూభాగాల మధ్య మధ్యతగ్గు ప్రదేశాలు ఉన్నాయి. ఇవి విశాలమైన నది జలాశయ ప్రదేశాలతో కూడినది. అవి ఏవనగా అమెజాన్, ఓరినాకో మరియు లాప్లాటా నది ముఖ ప్రదేశాలు. వాటిలో అమెజాన్ నదీ ముఖ భాగాలున్నాయి. వాటిలో అమెజాన్ నదీ జలాశయ ప్రదేశం చాలా పెద్దదిగా ఉండి, ప్రసిద్ధ చెందింది. ఓరినోకో నది ఉత్తర భాగంలో మైదాన ప్రదేశం నిర్మాణ చెంది, అది అమెజాన్ జలమార్గ ప్రదేశంనుండి గినియా ఎత్తుగల భాగాన్ని వేరుచేస్తున్నాయి. ఆండీస్ పర్వతాల తూర్పున గల ఒండ్రు మట్టి ప్రదేశమైన గ్రాన్ చాకి (సందర్శనా ప్రాంతం) విశాలమైన తగ్గు ప్రదేశమైయింది. ప్రాణుల పెంపకాలకు ప్రసిద్ధ చెందింది.

### 4 పశ్చిమ తీరమైదానాలు


ఇవి పసిఫిక్ మహా సముద్రం మరియు ఆండీస్ పర్వత శ్రేణుల మధ్య చిన్న మైదానాలు. పశ్చిమ తీరంలో అక్కడక్కడా ఎత్తు పల్లాలను మినహాయిస్తే చాలా భాగం కోతకోయబడి ఉంటుంది. ఎందుకంటే తీరంనుండి ఆండీస్ పర్వతం వరకు ఎత్తుగా ఉంటుంది. మధ్య చిలిప్రాంతం మరియు కొలంబియాల వెంబడి పశ్చిమ తీరమైదానాలు కన్పిస్తాయి. ఈ తీరం కూడా కోతకోయబడి ఉంటుంది. అనేక పెద్ద పెద్ద నగరాలు తీర మైదానాలలో నెలకొల్పబడ్డాయి. తీరమైదానం దక్షిణ భాగాలలో మరియు ఇతర ప్రదేశాలలో అనేక ద్వీపాలు ఉన్నాయి. అవి ఏవనగా ఫాక్‌ల్యాండ్, గాలపగోస్ మరియు హార్న్స్ ద్వీపాలు మొదలైనవి.

## 3. నదులు మరియు సరోవరాలు

అమెజాన్, పారన, పరాగ్వే, ఉరుగ్వే మరియు ఓరినోకో మొదలైనవి దక్షిణ అమెరికాలో గల ప్రముఖమైన నదులు. అమెజాన్ (6450 మీ) నది ఆండిస్ పర్వతాలలో పుట్టి దక్షిణా అమెరికా నదులలో అతి పొడవైనదే కాక ప్రపంచంలోనే అతి పెద్ద నది. ఓరినోకో మరొక ప్రముఖమైన నది. పరాన, పరాగ్వే మరియు ఉరుగ్వే నదుల సమూహాన్ని కలపి లాప్లాటా అని అంటారు.

టిటికాక సరోవరం (బొలీవియా) ప్రపంచంలోనే అతి ఎత్తులో ఉండే సరోవరం మరియు దక్షిణ అమెరికా లోని నౌకాయానానికి సహాయపడే సరోవరంగా ఉపయోగపడుతుంది. జునిన్ సరోవరం, పెరులోగల సారాకోచ్,

బొలీవియా లోని పో-పో సరోవరాలు దక్షిణ అమెరికాలో గల ఇతర ప్రముఖ సరోవరాలు.




**టిటికాక సరోవరం**

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




©KTBS Not to be republished

**దక్షిణ అమెరికా నదులు**



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

> ➢ *అమెజాన్ నది వైశాల్యాలు – మరాజో నదీద్వీపం*
> - *అనకొండ మరియు పిరాన.జీవుల నివాసం*
> - *అతిపెద్ద నది, 1,000 కంటే ఎక్కువ ఉపనదులు.*
> - *ప్రపంచ భూభాగంలో 11.5% భూ భాగం.*
> - *హంగ – భూమిలోపలి నది.*

### 3 శీతోష్ణస్థితి

దక్షిణ అమెరికా వైవిధ్యమైన శీతోష్ణస్థితులను కల్గి ఉంది. ఈ ఖండంలో శీతోష్ణస్థితిలో గల వ్యత్యాసానికి అక్షాంశాలు, ఎత్తు, పసిఫిక్ మరియు అట్లాంటిక్ మహా సముద్రాల సామీప్యాలు కారణాలు.

ఈ ఖండం ఉత్తర భాగంలో భూమధ్యరేఖ సాగిపోగా, దక్షిణ భాగంలో మకరరేఖ వెళ్ళుతుంది. ఈ రెండు అక్షాంశాల మధ్యగల భూభాగం ఉష్ణవలయంలో కన్పిస్తుంది. ఉత్తరంలో గల భాగం ఉష్ణవలయ శీతోష్ణస్థితికి లోనయింది. అందువలన ఇక్కడి శీతోష్ణస్థితి వేడి మరియు తేమతో కూడి ఉంటుంది. భూమధ్యరేఖ ఉండటం వలన అమెజాన్ నది మైదాన ప్రదేశం ఉష్ణం మరియు తేమతో కూడిన భూమధ్యరేఖ శీతోష్ణస్థితిని కలిగి ఉంటుంది. ఈ ప్రదేశం ఎల్లప్పుడూ తేమగా ప్రతిరోజూ వర్షాలతో కూడిన అనుభవాన్ని కల్గిఉంటుంది. అమెజాన్ ముఖప్రాంత దట్టమైన అరణ్యాలను కలిగి, సస్యవర్గం, ప్రాణులకు నిలయాన్ని కల్పిస్తున్నది. సరీసృపాలు, పక్షులు, మరియు కోతులు ఈ ప్రదేశంలో కన్పించే జంతువులు.

> *ఒక భూభాగం యొక్క జలరాశి ఉదయాన్నే సూర్యరశ్మిచే ఆవిరై పైకెళ్ళి మేఘావృతమై అదే ప్రదేశంలో వర్షం కురవడాన్ని 'పరిసర వర్షం' అంటారు. భూమధ్యరేఖా ప్రాంతంలో కురిసే వర్ష ఈ విధంగానే పిలువబడుతుంది.*
>
> *– మధ్యాహ్న వర్షం, టీ విరామ వర్షం, 4 గంటల వర్షం*

ఈ ఖండం పశ్చిమ తీరం పొడవున ఆండీస్ పర్వతాలు వ్యాపించాయి. తీర ప్రాంతంలో వీచే పవనాలు వాయుముఖ ప్రాంతంవైపు వర్షాన్ని తీసుకువస్తాయి. అయితే, ఆండీస్ పర్వతాల తూర్పు ప్రాంతాలు తక్కువ వర్షాన్ని పొందుతాయి. ఇదే వర్షం వర్షచ్ఛాయ ప్రదేశమై దక్షిణ అమెరికా సమశీతోష్ణ వలయ ఎడారిప్రాంతాలు ఉన్నాయి.

* అటకామా ఎడారి - (చిలి) ఇది భూ ఉపరితలంపై గల అతి పొడి ప్రాంతల గడిచిన 200 సంవత్సరాలలో ఇక్కడ వర్షమే కురవలేదు.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



ఆటకామా ఎడారి

## 4 సహజ వృక్షజాలము



నిత్య హరిద్వర్ణ అడవులు



సెల్వాస్


©KTBS Not to be republished

అమెజాన్ మైదానం భూమధ్యరేఖా ప్రదేశం ఉష్ణవలయ వర్షపు అరణ్యాలతో కూడిఉంది. అది ప్రపంచంలోని అతి పెద్ద వర్షారణ్యమై, స్థానికంగా 'సెల్వాస్' అని పిలువబడింది. ఇక్కడ గట్టి వృక్షాల నిత్య హరిద్వర్ణ అడవులు పొడవాటి సమతలాకార వృక్షాలతో కూడి యుండటం చూడవచ్చు. మహాగని మరియు ఎబొని వృక్షాలు సామాన్యంగా ఇక్కడ ఎక్కువగా పెరిగే వృక్షాలు. ఇక్కడ వుండే రబ్బరు వృక్షాలను **'ల్యాటిక్స్'** (రబ్బరు పాలు) తీయుటకు ఉపయోగిస్తారు. భూమధ్యరేఖకు రెండు వైపులా పశ్చిక బయళ్ళు కన్పిస్తాయి. వీటిని ఓరినాకో నది ప్రదేశంలో **'లానోస్'** అని పిలిస్తే, బ్రెజిల్ ఉన్నత ప్రాంతంలో **'కంపాస్'** అని పిలువబడుతుంది. బ్రెజిల్ ఆగ్నేయ తీరంలో ఉష్ణవలయాలో ఆకురాల్చు అడవులు ఉన్నాయి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



©KTBS Not to be republished

దక్షిణ అమెరికా సహజ వృక్షజాలము



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

***దక్షిణ అమెరికా 'పశ్చిక బయళ్ళ ప్రదేశం'***

- *వెనిజులా లానోస్ ( Lianos)*
- *బ్రెజిల్ కాంపాస్ (Compos)*
- *అర్జంటైనా పంపాస్ (Pampos)*

గ్రాన్ చాకో ప్రదేశం లోని దక్షిణ భాగం (అర్జంటైనా మరియు ఉరుగ్వే) అతి విస్తారమైన సమశీతోష్ణవలయ పచ్చికబయళ్ళను కలిగి 'పంపాస్' అని పిలువబడింది. ఆండీస్ పర్వతాల తూర్పు వైపున పెటగోనియా పీఠభూమి చిన్నని సస్యవర్గాలతో కూడిన శీతోష్ణవలయ ఎడారిని కల్గి ఉంది. మధ్యప్రదేశం మిశ్రమ అడవులను కల్గి ఉంది.



**సమశీతోష్ణవలయపు పచ్చిక బయళ్ళు**

©KTBS Not to be republished

### 5 వన్యజీవులు

దక్షిణ అమెరికా వైవిధ్యమైన వన్యప్రాణులు, పక్షులు, మరియు సరీసృపాలను కల్గివుంది. దక్షిణ అమెరికా ఖండాన్ని 'పక్షుల ఖండం' అని అంటారు. కాండర్ ప్రపంచంలో అతి పెద్ద పక్షి. ఆఫ్రికాలో గల ఆస్ట్రిచ్ మాదిరిగానే రియావు ఎగురలేని ఒక పెద్ద పక్షి, ఎగిరే కోతి, ఉడుత, అమెజాన్ అరణ్యాలలో గల అడవులలో నివసిస్తాయి. అనకొండ ఇక్కడ అరణ్యాలలో నివసిస్తున్న అతి పెద్ద సరీసృపం. ప్యూమా మరియు జాగార్‌లు పెద్ద ప్రాణులు కోతి మరియు ఇతర చిన్న ప్రాణులను ఆహారంగా ఉపయోగిస్తాయి. లామా మరియు అల్‌పాక లాంటి ప్రాణులు పొడవైన మెడను కలిగిఉంటాయి. వీటిని అక్కడ నివసించే మానవులు తమ నిత్యజీవన పనుల కొరకు ఉపయోగిస్తారు. గాల్ఫగోస్ ద్వీపాలు బృహదాకార తాబేళ్ళకు ప్రసిద్ధ చెందాయి. అక్కడవున్న ఈగలు మరియు కీటకాలు నిద్ర హీనతకు కారణమవుతాయి. అమెజాన్ నది ప్రాంతం విభిన్న రకాలైన చేపలకు ప్రసిద్ధి. అవి ఏవనగా స్టింగ్ రే, ఎలెక్ట్రిక్ ఫిష్ మరియు పిరాన (విశ్వంలోనే అతి ప్రమాదకర చేప) నదులలో మొసళ్ళను కూడా ఉంటాయి.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



లామా




జాగార్




కాండర్



అనకొండ



అల్పాక



పూమ




తాబేలు

KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



పిరాన చేప



రియా

## 6. వ్యవసాయం మరియు పశుపోషణ

దక్షిణ అమెరికాలో వ్యవసాయ భూమి తక్కువ ఉంది. కేవలం 10% భూమిలో వ్యవసాయ పంటలను పండిస్తున్నారు. అర్జంటైనాలోని పంపాస్ మరియు ఉరుగ్వే, బ్రెజిల్ ఉన్నత ప్రదేశాలు, మధ్యచిలి తూర్పు ప్రాంతాలు ప్రముఖ వ్యవసాయ ప్రదేశాలు. దక్షిణ అమెరికాలో మొక్కజొన్న, గోధుమ, వరి, కాఫి, పత్తి, చెరకు మొదలైనవి ప్రముఖమైన పంటలు

మొక్కజొన్న దక్షిణ అమెరికా జాతీయ పంట. ఇది వెచ్చని ఉష్ణవలయ ప్రదేశాలలో అతి ముఖ్యమైన ఆహార పంట. గోధుమ అర్జంటైనా మరియు చిలి దేశాల శీతల సమశీతోష్ణవలయ ప్రదేశాలలో పండుతుంది. గోధుమను అర్జంటైనా కూడా ఎగుమతి చేస్తుంది. బంగాళ దుంపలు ఆండీస్ ప్రదేశాలలోని విశాల భూభాగంలో పండిస్తారు. వరిని బ్రెజిల్ తీర ప్రాంతం చుట్టూ పండిస్తారు.

బ్రెజిల్‌ను 'ప్రపంచ కాఫి పాత్ర' అని అంటారు. ఆఫ్రికాలోని ఇథియోఫియా దేశంలోని 'కాఫి' ప్రదేశం కాఫి పంటకు మూలమై ఉండి. 'కాఫా' లేక కాఫి అని అంటారు. బ్రెజిల్‌లో వేలాది కాఫి తోటలున్నాయి.రియో డి జనైరోను 'ప్రపంచ కాఫి ఓడరేవు' అని అంటారు.

©KTBS
Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



కాఫి

ఆహారేతర (వాణిజ్య) పంటలైన కాఫి మరియు కోక్‌లను ఉత్పత్తి చేయడంలో దక్షిణ అమెరికా ఒక ముఖ్య దేశమయింది. బ్రెజిల్ ప్రపంచంలో అతి ఎక్కువగా కాఫీని ఉత్పత్తి చేస్తుంది. కొలంబియా మరియు ఈక్వెడార్‌లు కూడా ప్రముఖంగా కాఫిని ఉత్పత్తి చేస్తాయి. బ్రెజిల్ తీరప్రాంతంలో అపారమైన మోతాదులో కోక్‌ను ఉత్పత్తి చేస్తుంది. కొలంబియా మరియ ఈక్వెడార్‌లు కోక్‌ను ఉత్పత్తి చేసే ఇతర దేశాలు.



చెరకు



Downloaded from https:// www.studiestoday.com


Downloaded from https:// www.studiestoday.com

పత్తిని ఆండీస్ ప్రదేశం దిగువునగల పొడి వాలు ప్రదేశాలలో పండించి, ఇతర దేశాలకు ఎగుమతి చేస్తారు. దక్షిణ అమెరికా చెరకు ఉత్పాదకు ఒక ముఖ్యమైన దేశం. ఉష్ణవలయ తగ్గుప్రదేశాలలో దీని వ్యవసాయం ఉంది. బ్రెజిల్ చెరుకును ఉత్పత్తి చేయు ముఖ్య దేశమే కాక ప్రపంచంలో చెరుకును ఉత్పత్తి చేయు రెండవ దేశం. అర్జంటైనా, పెరు గయానా మరియు కొలంబియా దేశాలు చెరకును ఉత్పత్తి చేయు ఇతర దేశాలు.

పంపాస్ పశ్చికబయళ్ళు పశుపోషణకు అనుకూలమైన ప్రాంతం పశుపోషణలో గుర్రాలు, పందులు, గొర్రెలు మరియు పశువులు ముఖ్యమైనవి. ఒక సమయంలో అర్జంటైనా ప్రపంచంలోనే పశుమాంసాన్ని అధికంగా ఎగుమతి చేసే దేశంగా ఉండేది. మాంసం కొరకు పశువులను పంపాస్ పశ్చిక బయళ్ళలలో పెంచుతారు. నాణ్యమైన దట్టమైన గడ్డి భూములలో డైరి ఉత్పాదన కొరకు ప్రాణులను పెంచితే, తక్కువ గడ్డి ఉండే పెటగోనియా మైదానాలు మరియు పర్వతాలు గొర్రెల పెంపకానికి కేటాయించడమైనది. గోపాలులు (గౌశోస్) పశువులను పెంచుతారు.



గొర్రెల పెంపకం



పశుపోషణ

పసిఫిక్ మహాసముద్ర తీరపు అంచులలో అత్యుత్తమమైన చేపల ప్రదేశాలు నెలకొల్పబడ్డాయి. పెరు మరియు చిలి దేశాల సముద్ర తీరాలు అతిముఖ్యమైన మత్యకేంద్రాలను కల్గిఉన్నాయి. పెరు దేశం అధికంగా చేపలను ఉత్పత్తి చేసే దేశమైననూ ప్రస్తుతం తగ్గు ముఖంగా ఉన్నది. ఎందుకంటే చేపలను రసాయన ఎరువుల తయారీలో ఉపయోగించుట ద్వారా వాటిని ఎక్కువ ప్రమాణంలో పట్టుకోవల్సి ఉంది. చిలి కూడా సుమారుగా కెనడా అంతప్రమాణంలో చేపలను పట్టుకొంటుంది. అయితే ఎక్కువ తేమగల చేపలను ఆహారం కోసం కాకుండా పరిశ్రమల కొరకు ఉపయోగించబడుతుంది. టిటికాక సరోవరం మరియు అమెజాన్ నదులు త్రాగునీటి చేపలకు ప్రాముఖ్యత పొందాయి.

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com



మత్స్య పరిశ్రమ

©KTBS Not to be republished

## 7. జనాభా


దక్షిణ అమెరికాలో మిశ్రమ గుంపులకు చెందిన ప్రజలు నివసిస్తున్నారు. యూరోపియన్లు బంగారం అన్వేషణకు వచ్చి ఇక్కడే స్థిరపడి, తోటలలో పని చేయుటకు ఆఫ్రికా వారిని బానిసలను తీసుకువచ్చారు. ఈ గుంపుల మధ్య వివాహాలు ఏర్పడినందున మిశ్రమ గుంపు ఏర్పడినది. దక్షిణ అమెరికాలో మూడు రకాలైన జాతులున్నారు.

ప్రపంచ సరాసరి నగరీకరణ (47%) కంటే దక్షిణ అమెరికా ఎక్కువ నగరీకరణ (80%) ను కల్గిఉంది. అత్యధిక నగర జన సాంద్రత (93%) ఉరుగ్వేలో మరియు గయానాలో కనిష్ట నగర సాంద్రత (36%) ఉంది.



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com




©KTBS Not to be republished

**దక్షిణ అమెరికా జనసాంద్రత**



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

దట్టమైన అమెజాన్ మరియు ఆ్యండీస్ పర్వతాలు, అటకామ ఎడారి ప్రదేశాలు మరియు పెటగోనియా లాంటి పొడవాటి అటవీ ప్రదేశాలలో చాలా తక్కువ జనాభాను కల్గి ఉంది. చాలా ఎక్కువ జనసాంద్రత బృహత్ నగరాలు మరియు ఓడరేవులైన బ్యూనస్ ఇరిస్, రియో డి జనైరో, సావో పౌలో మొదలగు నగరాలలో ఉంది.

> ***దక్షిణ అమెరికా ఖండలోని** : అధిక జనాభా ముఖ్యంగా తీర ప్రాంతాలలో నివసిస్తున్నారు. ఖంఢంలోని మధ్యభాగం తక్కువ జనాభా కల్గియుంది. అందువలన ఈ ఖండాన్ని డొళ్ళు భూమి అని అంటారు.*

దక్షిణ అమెరికా ప్రపంచ సరాసరి జనన ప్రమాణం [21/1000] అంతే ప్రమాణంలో ఉన్నది. అయితే మరణ ప్రమాణం ప్రపంచ సరాసరి ప్రమాణం [9/1000] కంటే తక్కువగా [6/1000] ఉన్నది. అందువలన దక్షిణ అమెరికా జనాభా పెరుగుదల ప్రపంచ జనాభా పెరుగుదల కంటే ఎక్కువగా ఉన్నది. D

**కొత్తపదాలు :**

లాటిన్ అమెరికా, రెడ్ ఇండియన్స్, ఆండీస్, అగ్నిపర్వతం, గయానా, ఓరినోకో, అమెజాన్, లాప్లాటా, గ్రాన్ చాకో, గాలప్‌గోస్, హోర్నోస్ పారాన, పరాగ్వే, ఉరుగ్వే, టిటికాక, ఉష్ణోదకం, శీతోదకం, మెడిటేరియన్ సెల్వాస్, ల్యాటిక్స్, పిహానా, గౌచోస్, మెస్టిజోస్, మూలట్టోస్, ఝాంబోస్, పెటగోనియా, అటకామ.

## అభ్యాసాలు

**I కింది ప్రశ్నలకు రెండు లేదా మూడు వాక్యాలలో సమాధానాలివ్వండి.**

1 దక్షిణ అమెరికా ఖండాన్ని ‘‘డొళ్ళుభూమి’’ అని ఎందుకు అంటారు?

2 దక్షిణ అమెరికా ఉనికి మరియు వైశాల్యం తెల్పండి.

3 దక్షిణ అమెరికాలోని అతి పెద్ద మరియు అతి చిన్న దేశాలేవి?

4 దక్షిణ అమెరికాలో కన్పించే ప్రపంచంలో అతి ఎత్తైన జలపాతం ఏది? అది ఏ నదిపై నిర్మాణమైంది.

5 దక్షిణ అమెరికాలోని ప్రముఖ పశ్చిక బయళ్ళను తెల్పండి?

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com

Downloaded from https:// www.studiestoday.com

6 దక్షిణ అమెరికాలో గల సస్యాలు మరియు వన్యజీవులను పేర్కొనండి.

7 దక్షిణ అమెరికాలో చాలా ఎక్కువ జనసాంద్రత కలిగిన నగరాలను పేర్కొనండి.

**కార్యాచరణాలు:**

*1 దక్షిణ అమెరికా ఖండం బాహ్య రేఖాపటం పటాన్ని గీయండి. అట్లాస్ పుస్తకం సహాయంతో దేశాలను, వాటి రాజధానులను గుర్తించండి. ప్రముఖ పర్వతాలు, నదులు, సరోవరాలు, పచ్చిక బయళ్ళను పట్టీ చేసి, పటంలో గుర్తించండి.*

*2 దక్షిణ అమెరికాలో కనిపించే ప్రముఖ వృక్ష, ప్రాణి మరియు పక్షులను పట్టీ చేసి వాటి చిత్రాలను సేకరించండి.*

©KTBS Not to be republished



Downloaded from https:// www.studiestoday.com